ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

గుంటూరు : fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR,VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

23-12-2022 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 323, పేజీలు : 12 వెల : 6.50


వారాల ఆనంద్, మధురాంతకం నరేంద్రకు **కేంద్ర సాహిత్య అకాడెమీ అవార్డులు** 3లో

**ప్రపంచ దేశాల్లో పెరుగుతున్న కరోనా** 9లో

## రుషికొండ తవ్వకాలపై ఐదుగురు కేంద్ర అధికారులతో కమిటీ

### ఆదేశించిన హైకోర్టు

**విజయవాడ,డిసెంబరు 22,ప్రభాతవార్త ప్రతినిధి:** విశాఖలోని రుషికొండపై అనుమతులకు మించి తవ్వకాలు జరుగుతున్నాయనే అభియోగం దాఖలైన పిటిషన్‌లపై గురువారం వరుసగా రెండవ రోజు హైకోర్టు విచారణ జరిపింది. ఈ వ్యవహారంపై నిన్నటి విచారణ సందర్భంలో తామే కమిటీ వేస్తామనివెల్లడించిన హైకోర్టు నేడు ఆదిశలో కార్యాచరణ చేపట్టింది. కొండపై తవ్వకాలు,నిర్మాణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు కేంద్ర ప్రభుత్వ అధికారులతో కమిటీ వేయాలని కేంద్ర పర్యావరణ, అటవీశాఖను హైకోర్టు ఆదేశించింది. జనవరి 31 లోపు తవ్వకాలు, నిర్మాణాలపై పూర్తి స్థాయిలో పరిశీలించి నివేదికను తమకు సమర్పించాలని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఆదేశించింది. అయిదుగురు కమిటీ సభ్యులు కేంద్ర ప్రభుత్వ సంస్థలకు చెందిన వారినే నియమించా ≫2

## వైఎస్సార్సీది అవినీతి పాలన: చంద్రబాబు

**విజయనగరం (రాజాం) (ప్రభాత వార్త) :** వైఎస్సార్సీ పాలన అవినీతి పాలన అని, రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతోందని టిడిపి అధినేత చంద్రబాబు ధ్వజమెత్తారు. ఉత్తారాంధ్రపై జగన్‌ది సవతి తల్లి ప్రేమని ఆరోపించారు. విజయనగరం జిల్లా రాజాంలో నిర్వహించిన 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రాన్ని జగన్ సర్వనాశనం చేశారని, రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన అవసరంఉందన్నారు. అధికారం శాశ్వతం కాదని గుర్తుంచుకోవాలని, ముందస్తు ఎన్నికలు వచ్చినా, ఎప్పుడు ఎన్నికలు వచ్చినా వైఎస్సార్సీ ఇంటికేనని చంద్రబాబు స్పష్టం చేశారు. ఇంటికొకరు తెలుగుదేశం పార్టీ జెండా పట్టుకోవాలని చంద్రబాబు పిలుపుని ≫2

# పనిలో అలసత్వం వద్దు..



## 'స్పందన' కార్యక్రమంలో వచ్చే అర్జీలు కీలకం

### సచివాలయ ఉద్యోగులు బాధ్యతగా వ్యవహరించాలి: సిఎం జగన్

**విజయవాడ,డిసెంబరు 22,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామ సచివాలయ ఉద్యోగులు అలసత్వానికి ఆస్కారం లేకుండా పనిచేయాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పాలనను ప్రజలకు దగ్గరకు చేర్చే వ్యవస్థ పనితీరు పూర్తి పారదర్శకతతో ఉండాలన్నారు. మొత్తం 10విభాగాలకు సంబంధించిన అధికారులు ఈ వ్యవస్థలో ఉన్నందున ఆయా రంగాల సమస్యలపై పూర్తి దృష్టిని పెట్టాలన్నారు.స్పందన కార్యక్రమంలో ప్రతి రోజు వచ్చే అర్జీలన్నింటిని కీలకమైనవిగా భావించాలన్నారు. సంబంధిత అంశాన్ని పరిష్కరించే దిశలో చర్యలుండాలన్నారు.ఒకే సమస్యపై పదే,పదే అర్జీలు వస్తున్న సందర్భంలో అందుకు కారణాలను అన్వేషించాలన్నారు. సమస్య తీవ్రతను తగ్గించాలన్నారు.మళ్లీ,మళ్లీ ఆ విషయంలో ఫిర్యాదులు రాకూడదన్నారు. గ్రామ, వార్డు సచివాలయాలు మరింత మెరుగ్గా, సమర్థవంతంగా పనిచేసేలా చూడండి.

సచివాలయాల సిబ్బంది పనితీరుపై కచ్చితమైన మానిటరింగ్ ఉండాలని సిఎం జగన్ అధికారులకు మార్గదర్శకాలు జారీ చేసారు. ప్రభుత్వం అమలులోకి తీసుకుని వచ్చిన ప్రతి సంక్షేమ పథకాన్ని సచివాలయ వ్యవస్థద్వారానే అమలు చేస్తున్నామన్నారు. ఆయా పథకాలను గురించి ప్రజలకు వివరించడం, లబ్దిదారులనుంచి దరఖాస్తులను ఆహ్వానించడం దగ్గరనుంచి అనేక కీలక బాధ్యతలు సచివాలయాల సిబ్బందిపై ఉంచామన్నారు. ఈ గురుతరబాధ్యతను వారు సక్రమంగా నిర్వహించాల్సివుందన్నారు. ఈ బాధ్యతను ఏ మాత్రం విస్మరించినా వ్యవస్థ అమలులో ఇబ్బంది ఉంటుందన్నారు. అయితే గ్రామ సచివాలయ ≫2

## విజయవాడలో నేడు, రేపు ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు

### దేశ విదేశాలనుంచి 1500 మంది ప్రతినిధులు రాక

2లో

### సభల వివరాలు వెల్లడించిన మండలి



ప్రపంచ తెలుగు మహాసభల వివరాలు తెలుపుతున్న అధికార భాషా సంఘం పూర్వ అధ్యక్షుడు డాక్టర్ మండలి బుద్ధప్రసాద్




## బిఎఫ్-7 పంజా

## అన్ని రాష్ట్రాలను అప్రమత్తం చేసిన ప్రధాని

### మాస్క్, ఇతర కొవిడ్ నిబంధనలు పూర్తిగా పాటించాలని సూచన

### దేశంలో పది కొవిడ్ వేరియంట్లు

**న్యూఢిల్లీ, డిసెంబరు 22:** ప్రపంచంలోని కొన్నిదేశాల్లో పెరుగుతున్న వైరస్ ప్రభావం భారత్‌పైనా చూపిస్తుండటం, కొత్తకొత్త ఉపవేరియంట్లను గుర్తించడంతో వైద్యఆరోగ్యశాఖ కార్యాచరణపై ప్రధాని నరేంద్రమోడీ ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఒమిక్రాన్ ఉప వేరియంట్ బిఎఫ్7ను భారత్‌లో నాలుగు కేసులు గుర్తించడం, చైనాలో భారీ ఎత్తున కొవిడ్‌కేసులు పెరగడంతో భారత్‌లో మరింత అప్రమత్తం కావాలని ప్రధాని ఆదేశాలు జారీచేసారు. కొత్త ఉపవేరియంట్ వెలుగులోకి వచ్చిన రాష్ట్రాలతోపాటు పొరుగు రాష్ట్రాల్లోకూడా కట్టడి కార్యాచరణ అమలుచేయాలని సూచించారు. గురువారం ప్రధాని వైద్యఆరోగ్యశాఖ అదికారులతో వర్చువల్ సమీక్షనిర్వహించారు. ప్రతి ఒక్కరూ మాస్క్‌లు ధరించాలని, భౌతిక దూరం పాటించాలని, జనసమూహాలు తగ్గించాలని, క్రిస్మస్, కొత్త సంవత్సరం వేడుకల సందర్భంగా ఊరేగింపులు, ప్రదర్శనలకు అనుమతించకూడదని కొవిడ్‌ప్రమాణాలు పాటించేటట్లు రాష్ట్రాలకు ఆదేశాలు జారీచేయాలని ప్రధానికోరినట్లు సమాచారం. ప్రభుత్వం ఇప్పటికే విదేశాలనుంచి వస్తున్నవారికి పరీక్షలునిర్వహిస్తున్నట్లు వైద్యఆరోగ్యశాఖమంత్రి మన్సుక్ మాండవీయ చెప్పారు. సమావేశంలో హోం మంత్రి అమిత్‌షా, ఆరోగ్యమంత్రి మాండవీయతోపాటు రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌లు కూడా పాల్గొన్నారు. వచ్చే వారంరోజులపాటు క్వారంటైన్ విధానం, పరీక్షల ముమ్మరం చేయడం అనేవి కొనసాగించాలనిసూచించారు. గుజరాత్, ≫2

*Terms and conditions apply. Black Glass Shade on the vehicle is due to the lighting effect. Creative Visualization. Images used are for illustration purposes only. Car colors may vary due to printing on paper.

**Vijayawada:** Varun Motors: 9885701729 | Mithra Auto Agency: 8886063544 **Enikepadu:** Varun Motors: 9885104222 **Kanuru:** Santosh Auto: 7799787944, 7799787956 | 7799787967 **Eluru:** Novelty Reddy & Reddy Motors: 9533290285 **Bhimavaram:** Novelty Reddy & Reddy Motors: 9948828555 **Guntur:** Jayalakshmi Automotives: 9500164999 **Nellore:** Bhargavi Automobiles: 9248788999 | Vishnu Cars: 7995088876 **Ongole:** Jayalakshmi Automotives: 9949033433 **Andhra Prabha Colony:** Mithra Auto Agency: 7337540033.



గురువారం హర్యానాలో జోడో యాత్రలో పాల్గొన్న రాహుల్ గాంధీ తదితరులు

# ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకు పదోన్నతులు

**విజయవాడ,డిసెంబరు22,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో పలువురు ఐఏఎస్,ఐపీఎస్ అధికారులకు పదోన్నతులు కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పలువురు ఐఏఎస్ అధికారులు ముఖ్యకార్యదర్శి,కార్యదర్శి తదితర హోదాల్లోకి పదోన్నతిని కల్పించింది.ఈ క్రమంలో ఐఏఎస్ అధికారులు నాగులపల్లి శ్రీకాంత్, ఎంటీ మీనా, బి.శ్రీధర్‌లకు ముఖ్యకార్యదర్శులుగా పదోన్నతులను కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.రేవు ముత్యాల రాజు, బసంత్‌కుమార్‌లకు కార్యదర్శులుగా, సమీత్ కుమార్, వెట్రిసెల్వి, నిషాంత్‌కుమార్,మాధవీలత, క్రిస్టీ కిశోర్‌కుమార్, గౌతమి, ప్రశాంతి, విజయ, సునీత, అరుణ్‌బాబు శ్రీనివాసులకుసంయుక్త కార్యదర్శులుగా, నారాయణ్ భరత్ గుప్తా, జె.నివాస్, గంధం చంద్రుడు, నాగరాణిలకు అదనపు కార్యదర్శులుగా సూర్యసాయి ప్రవీణ్ చంద్, భావన, అభిషేక్,అపరాజిత సింగ్, విష్ణుచరణ్, నిధి మీనన్, సింహాచలం,వికాస్ మర్మత్‌లకు సంయుక్త కలెక్టర్లుగా హోదా కల్పించింది. విజయరావు, రాహుల్ దేవ్ శర్మ,విశాల్ గున్నిలకు సీనియర్ ఎస్పీలు హోదా కల్పించింది. ఏళ్లుగా పదోన్నతులకోసం ఎదురు చూస్తున్న ఐఏఎస్, ఐపీఎస్‌లకు కోరిక నెరవేరింది.

# కమిటీ

≫ లని స్పష్టం చేసింది. రాష్ట్రానికి చెందిన అధికారులను కమిటీ నుంచి తొలగించాలని సూచించింది.తదుపరి విచారణను వాయిదా వేసింది. రుషికొండపై తవ్వకాలు,నిర్మాణ భవనాలపై ఫీల్డ్ లెవెల్‌లో పరిశీలనకు కేంద్ర పర్యావరణ, అటవీశాఖ, సర్వే ఆఫ్ ఇండియా అధికారులతో కమిటీ వేయాలని హైకోర్టు గతంలో ఆదేశాలు జారీ చేసింది.ఆ కమిటీ క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించి నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. కమిటీలో ముగ్గురు రాష్ట్ర ప్రభుత్వ అధికారులను సభ్యులుగా చేర్చడంపై పిటిషనర్లు అభ్యంతరం వ్యక్తం చేశారు.దీంతో రాష్ట్ర ప్రభుత్వ అధికారులను కమిటీలో సభ్యులుగా ఎలా నియమిస్తారని కేంద్రాన్ని హైకోర్టు ప్రశ్నించింది.విచారణ కమిటీ పరిధిలో నుంచి వారిని తొలగించాలని,ఆయిదు సభ్యులతో కమిటీని కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులతో ఏర్పాటు చేయాలని స్పష్టం చేసింది.

# అవినీతి పాలన

≫ చ్చారు. కేసులకు భయపడేదేలేదన్నారు. అచ్చెన్నాయుడిపై కేసులు పెట్టారు... ఏం చేశారని ప్రశ్నించారు. నేనుముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మేం తలుచుకుని ఉంటే నువ్వు బయటికి వచ్చేవాడివా అని వ్యాఖ్యానించారు. ఉత్తరాంధ్ర మీద జగన్‌ది సవతి తల్లి ప్రేమ అనిమిర్శించారు. మూడున్నరేళ్లలో ఒక్క అభివృద్ధి పని చేశాడా? ఉత్తరాంధ్ర ప్రజలపై ఏమైనా అభిమానం చూపించాడా? అని ప్రశ్నించారు. ఒక ఇరిగేషన్ ప్రాజెక్టు పూర్తిచేశాడా? ఒక ఇండస్ట్రీ తెచ్చాడా? ఒక కాలేజీ తెచ్చాడా? అని నిలదీశారు. విధ్వంస పాలన తప్ప సిఎం జగన్ రెడ్డికి ఏమీ తెలియదని ధ్వజమెత్తారు.

## విజయవాడలో నేడు, రేపు

# ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు

**విజయవాడ,డిసెంబరు22,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలో 5వ ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు ఈ నెల 21నుంచి ప్రారంభమవుతున్నాయి.ఈ సభకు వచ్చే రాష్ట్రీయ,పొరుగురాష్ట్రాల.విదేశీ ప్రతినిధుల కోసం విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్నారు. సభలు సిద్ధార్థ ఆర్ట్స్ కళాశాల ఆడిటోరియం (రాజరాజ నరేంద్ర సభా ప్రాంగణం)లో ప్రారంభమవుతాయని ప్రపంచ తెలుగు రచయితల సంఘం గౌరవ అధ్యక్షుడు, అధికార భాషా సంఘం పూర్వపు అధ్యక్షుడు డాక్టర్‌మండలి బుద్ధ ప్రసాద్ తెలిపారు.సభల వివరాలను ఆయన కృష్ణాజిల్లా రచయితల సంఘం అధ్యక్ష,కార్యదర్శులు గుత్తికొండ సుబ్బారావు,డాక్టర్ జీవీ పూర్ణచంద్‌లతో, తెలుగు నుడి సామాల రమేష్ బాబు.విజయవాడ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు నిమ్మరాజు చలపతి రావులతోకలిసి మీడియాకు తెలిపారు.మాతృభాష,సంస్కృతులకు ప్రమాదం పొంచి ఉందన్నారు.ఇటువంటి పరిస్థితుల్లో తెలుగుభాషను కాపాడి కోవాల్సిన అవసరం ఉందన్నారు.భాషను రక్షించుకోవడం ఎలా అనే అంశంపై ప్రతి ఒక్కరు దృష్టి పెట్టాలని తెలిపారు.ఇతర భాషలను నేర్చుకోవడం తప్పుకాదని,అయితే తెలుగు అక్షరాలను నేర్చుకోవడం తప్పనే వాదన సరికాదన్నారు.స్వభాషను రక్షించుకుందాం,స్వాభిమానం పెంచుకుందా అనే నినాదంతో 5వ ప్రపంచ తెలుగు మహాసభలను నిర్వహిస్తున్నామని తెలిపారు.మహాసభలను మూడు వేదికలపై నిర్వహిస్తారు.ఈవేదికల్లో పీవీ నరసింహారావు వేదికపై కవిసమ్మేళనాలను రెండు రోజుల పాటు నిర్విరామ సమయల్లో నిర్వహిస్తారు.సభల నిర్వహణా ప్రాంగణానికి రాజరాజ నరేంద్రుని పేరును పెట్టారు, ప్రపంచ తెలుగు మహాసభల ప్రారంభసభకు మాజీ రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు ముఖ్య అతిథిగా హాజరవుతారు. కృష్ణా జిల్లా తెలుగు రచయితల సంఘం, తానా, సిలికానంధ్ర సిద్ధార్థ అకాడమీల సంయుక్త సహకారంతో ప్రపంచ తెలుగు రచయితల సంఘం ఆధ్వర్యంలో ఈ సభలు ఈ నెల 23న ప్రారంభమవుతాయి.24వ తేదీ ముగుస్తాయి. ఈ సందర్భంగా ఆదికవి నన్నయ్య వేదికపై జరిగే సభకు పూర్వపు అధికార భాషా సంఘం అధ్యక్షుడు డాక్టర్ మండలి బుద్ధప్రసాద్ అధ్యక్షత వహిస్తారు.తెలంగాణ ప్రభుత్వ గౌరవ సలహాదారు డాక్టర్ కెవి రమణాచారి సభలో ప్రసంగిస్తారు.స్వాగత ప్రసంగం గుత్తికొండ సుబ్బారావు,లక్ష్య ప్రసంగం డాక్టర్ జీవి పూర్ణచంద్ చేస్తారు.అనుసరణా అంతర్జాలంలో తెలుగు శీర్షికగా సదస్సు జరుగుతుంది.వాగ్గేయకారం వైభవంపై మోదుమూడి సుధాకర్ ప్రసంగం చేస్తారు.ముఖ్య అతిథిగా బుర్రా సాయి మాధవ్ పాల్గొంటారు.వెంటనే కుదురుల- కొత్త వెలుగు అద్భుతావధానం జరుగుతుంది, మండలి బుద్ధ ప్రసాద్ అధ్యక్షతన తెలుగువెలుగుల సభలో జస్టిస్ నూతలపాటి వెంకటరమణ ముఖ్య అతిథిగా పాల్గొంటారు, గరికపాటి నరసింహారావు కీలక ప్రసంగం చేస్తారు.అరుగుంటలకు మహాసభలకు సహకరించిన వారిని అవార్డులతో సత్కరిస్తారు, తదుపరి గజల్స్‌గానం,భరత నాట్య ప్రదర్శనలు జరుగుతాయి.24వ తేదిన ఉదయం 9గంటలకు మారుతున్న సామాజిక పరిస్థితుల్లో రచయితల పాత్ర సదస్సు జరుగుతుంది.అనంతరం విదేశీ ప్రతినిధుల సదస్సు జరుగుతుంది. అనువాదాలు మహిళా ప్రతినిధుల సదస్సు, వెనువెంటనే రాష్ట్రేతర ప్రతినిధుల సదస్సు,భాషోద్యమ ప్రతినిధుల సదస్సు జరుగుతుంది.వెంటనే కెవిసి సత్యనారాయణ బృందం వారిచే ఆముక్త మాల్యద నృత్యరూపకం ప్రదర్శన జరుగుతుంది. 6.30గంటలకు జరిగే సమాపన సభలో జస్టిస్ ఆకుల వెంకటసాయి,నటుడు సాయికుమార్, కవి జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు,చంద్రబోస్, అందెశ్రీ,తరువాత తారకరామారావు వేదికపై సాంస్కృతిక రంగ ప్రతినిధుల సదస్సులో సినీ దర్శకులు సి.ఉమామహేశ్వరరావు, చరిత్రరంగ ప్రతినిధుల సదస్సు మోదుగుల అమ్మిరెడ్డి అధ్యక్షతన జరుగుతుంది.వైజ్ఞానిక రంగ ప్రతినిధుల సదస్సులో కొండా మోహన్ పాల్గొంటారు.అనంతరం విమర్శనారంగ ప్రతినిధుల సదస్సు జరుగుతుంది. శనివారం సాయంత్రం పత్రికా ప్రతినిధులు సదస్సు జరుగుతుంది. ఉపాధ్యాయులు- భాషాపరిరక్షణ సదస్సు,తెలుగుబోధన సదస్సు జరుగుతాయి.రెండు రోజుల పాటు నిర్విరామ సమయంలో కవి సమ్మేళనాలు జరుగుతాయి. ఈ సభలకు వచ్చే వారికి ప్రాంగణంలో ఉచిత భోజన వసతి ఉంటుంది. కర్తవ్య,కార్యదర్శులు లక్ష్యంగా జరుగుతున్న ఈ సభలకు ప్రపంచంలో ఎల్లెడలా విస్తరించి ప్రతిభా పాటవాలతో రాణిస్తున్న సాహితీ మూర్తులెందరో భాషాభిమానంతో పాల్గొంటున్నారని తెలిపారు, ఈ కార్యచరణ రూపకల్పన కోసం చర్చగోష్టిలను ఏర్పాటుచేసి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటామని మండలి వివరించారు.తెలుగు భాష కోసమే మన రాష్ట్రం ఏర్పడిందన్నారు.ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లోని కార్పోరేట్ సంస్థలు ఆంగ్లమే ప్రధానమనే దిశలో వ్యవహరిస్తూ అటుగా విద్యార్థుల తల్లిదండ్రులను ఆకర్షిస్తున్నాయన్నారు.ఈ ప్రభావం పాలక వర్గాల మీద పడిందన్నారు. ఇంగ్లీషును ఇవి ప్రోత్సహిస్తున్నాయన్నారు.



రాజమహేంద్రవరంలో జరిగిన తెన్నేటి విశ్వనాథం విగ్రహావిష్కరణలో పాల్గొన్న మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు

## రాజకీయాల్లో విలువలు

# అత్యంత ప్రధానమైనవి

## మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు

**రాజమహేంద్రవరం, డిసెంబరు 22, (ప్రభాతవార్త బ్యూరో):** రాజకీయాల్లో విలువలు అత్యంత ప్రధానమైనవని భారత మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు అన్నారు. ఆంధ్ర కేసరి సెంటినరీ జూనియర్ కళాశాల ఆవరణలో గురువారం జరిగిన కళాశాల అర్థ శతాబ్ది ఉత్సవ వేడుకల్లో వెంకయ్యనాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొని ఆంధ్ర రాష్ట్ర తొలి రెవెన్యూ మంత్రి తెన్నేటి విశ్వనాథం విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో వెంకయ్యనాయుడు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశంపంతులు ప్రియ శిష్యులుగా పేరుగాంచి,నైతిక విలువలు, సిద్ధాంతాలకు కట్టుబడిన మహనీయుడు తెన్నేటి విశ్వనాథమన్నారు. ఆయనమార్గం అందరికీ ఆదర్శం కావాలన్నారు. న్యాయశాస్త్రం, ఆంగ్ల భాషలోనూ పట్టు భద్రులై హైకోర్టులో న్యాయవాద వృత్తి చేపట్టిన తెన్నేటి విశ్వనాథం మహాత్మాగాంధీ పిలుపుతో 1922లో న్యాయవాద వృత్తిని వదిలి స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారన్నారు. మాతృభాష అత్యంత ప్రధానమైనదని, ప్రముఖులెందరో ప్రాథమిక స్థాయిలో మాతృభాష లోనే విద్యాభ్యాసం చేశారని,ఆంగ్లం కూడా నేర్చుకోవాలన్నారు.ప్రభుత్వ ఉత్తర్వుల గెజిట్లు,కోర్టు తీర్పులు కూడా తెలుగులో ఉంటే మంచిదన్నారు.చాలాకాలం తర్వాత రాజమహేంద్రవరం రావడం ఆనందంగా ఉందని,ప్రకాశం పంతులు, తెన్నేటి విశ్వనాథం వంటి ఎంతోమంది ప్రముఖులు రాజమహేంద్రవరం గడ్డపై నడయాడారని గుర్తు చేశారు. అనంతరం కళాశాల నిర్వాహకులు మెమెంటోను అందించి వెంకయ్యనాయుడుని ఘనంగా సత్కరించారు. జట్టి ప్రసాదరావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో ఎమ్మెల్సీలు ఆదిరెడ్డి భవాని,గోరంట్ల బుచ్చయ్యచౌదరి, నిర్వాహకులు జిమ్మి రామారావు, ప్రముఖ పారిశ్రామికవేత్త కంటిపూడి సర్వారాయుడు, పారిశ్రామికవేత్త బొప్ప వీరాస్వామినాధం, మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు, రాజ మహేంద్రవరం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు లక్ష్మీనారాయణ జవ్వార్, వ్యాఖ్యాత భారత నాగిరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

23-12-2022 శుక్రవారం

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, మార్గశిర మాసం, కృష్ణ పక్షం, శర్ది మూల

అమావాస్య సా.04-10; మూల రా.02-48

వర్జ్యం రా.01-17 ల 02-48

రా.కా.ఉ.10-30-12.00

యమగండం మ.3-00 ల 4-30 వ

దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ

మ.12-24 ల 1-12 వ

# పనిలో అలసత్వం వద్దు..

≫ సిబ్బంది ఈ బాధ్యతను కచ్చితంగా నిర్వహిస్తున్నారన్నారు.అక్కడక్కడ సిబ్బందిలో అలసత్వం చోటుచేసుకుంటున్నట్లు సమాచారాన్ని,కొందరు సిబ్బందిపై వస్తున్న ఫిర్యాదులను తీవ్రంగా పరిగణించాలని అధికారులను సిఎం జగన్ ఆదేశించారు. పలు ప్రాంతాల్లో గ్రామ వార్డు సచివాలయ వాలంటీరుల పనితీరుపై వస్తున్న ఆరోపణల విషయంలోను అధికారులు స్పందించాలన్నారు. ప్రతి సంక్షేమ పథకానికి సంబంధించి క్షేత్రస్థాయిలో సామాజిక ఆడిట్ విషయంలోను శ్రద్ధ ఉండాలన్నారు.పథకాల ప్రయోజనం పారదర్శకంగా అందరికి అందాలన్నారు.లబ్దిదారుల్లో అర్హులకు ఏ కారణం చేతనైనా ఆ పథకాల ప్రయోజనం వర్తించకుంటే తిరిగి వారికి ఆ ప్రయోజనం కల్పించాలన్నారు.ప్రతి గ్రామ, వార్డు సచివాలయాల వద్ద 1902 నంబరును కచ్చితంగా డిస్‌ప్లే చేయాలన్నారు.అలా చేయడం వలన ప్రజలు నేరుగా ఆయా పథకాల లబ్ధి,ఇతర అంశాల్లో తమకు ఏలా ప్రయోజనం కలుగుతున్నది తెలుసుకునే వీలుకలుగుతుందన్నారు,ఆయా అంశాల్లో ప్రజల ఫిర్యాదులను స్వీకరించి పరిష్కరించడానికి వీలు కలుగుతుందన్నారు.అందుకే ఈ టోల్‌ఫ్రీ నెంబరుపై వచ్చే ప్రతికాల్‌కు స్పందించాలన్నారు. ప్రజలు దృష్టికి తీసుకుని వచ్చి అంశాలపై వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు.ప్రతి అంశంలోను జవాబుదారితనం అత్యంత కీలకమన్నారు. విలేజ్, వార్డు సెక్రటేరియట్‌లలో ప్రజల సమస్యలు, గ్రీవెన్స్ కోసం కూడా ఈ ఏర్పాటు. ఇది సచివాలయాల సిబ్బంది పనితీరుపై ఫీడ్‌బ్యాక్‌కు ఉపయోగపడుతుందన్నారు. గ్రామ సచివాలయంలోనే సబ్ రిజిస్ట్రార్ విధులు కూడా నిర్వహించాల్సి ఉన్నందున అందుకు తగిన విధంగా సన్నాహాలు చేయాలన్నారు. దీనివల్ల ఆ గ్రామపరిధిలో ప్రజలకు మెరుగైన సేవలందుతాయన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో పనిచేస్తున్న ఇంజనీరింగ్ అసిస్టెంటులకు శిక్షణ ఇవ్వాలన్నారు.శిక్షణ పూర్తయిన తర్వాత శాఖాపరమైన పరీక్ష నిర్వహించాలన్నారు. ఇందులో క్వాలిఫై అయితేనే వారికి ప్రొబేషనరీ పిరియడ్ పూర్తవుతుంది. ఇందుకోసం ప్రతి 3 నెలలకొకమారు పరీక్ష నిర్వహించేలా చూడాలి విలేజ్ లెవెల్ అగ్రికల్చర్ కమిటీలు కూడా బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ఇప్పటికే మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో అగ్రికల్చర్ కమిటీలు ఉన్నందున వాటితో సమన్వయం చేసుకునే వెసులు బాటు వుంటుంది. సిఎం వైఎస్ జగన్ స్పష్టీకరించారు. గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది పనితీరు వారి బాధ్యతలపై అధికారులు సిఎంకు వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా 15,004 గ్రామ, వార్డు సచివాలయాల్లో ప్రస్తుతం 3.95 లక్షల మంది సిబ్బంది పనిచేస్తున్నారని తెలిపారు. గ్రామ, వార్డు సచివాలయాల వ్యవస్థ దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటోందన్న అధికారులు, కేంద్ర ప్రభుత్వంతో పాటు పలు రాష్ట్రాలు కూడా గ్రామ వార్డు సచివాలయాల వ్యవస్థపై ఆరా తీశారని సిఎం జగన్ తెలిపారు. కీలకంగా జగనన్న కాలనీల్లో అన్ని మౌలిక వసతులుండాలన్నారు.కాలనీల్లో అంతర్గత వ్యవస్థ, డిజిటల్ లైబ్రరీలతో పాటుగా అందరికి అందుబాటులో మంచినీటి సదుపాయం,విలేజ్‌క్లినిక్‌లు ఉండాలన్నారు.కీలకంగా బస్‌బేలు ఉండాలన్నారు. దీనితో పాటుగా ప్రతి కాలనీలో మురుగునీటి వ్యవస్థ, వీధిలైట్లు ఉండాలన్నారు.ఇందుకు సంబంధించిన కార్యచరణ రూపకల్పనలో గ్రామ సచివాలయాలు, వార్డుసచివాలయాల సిబ్బంది వ్యవహరించాల న్నారు. సంక్షేమ పథకాలు అమలులో ఈ వ్యవస్థ కీలకంగా వ్యహరించాల్సిన బాధ్యతను విస్మరిస్తే లక్ష్యాల సాధనకు ఇబ్బందికరంగా పరిణమిస్తోందన్నారు,అటువంటి పరిస్థితుల్లో బాధ్యులపై ఉన్నతాధికారులు తీవ్రంగా స్పందించాలన్నారు.ప్రతి సంక్షేమపథకం గురించి ప్రతి ఒక్కరికి తెలియాల్సి వుందన్నారు. మనం ప్రతి సంక్షేమ కార్యక్రమాన్ని అందరికి అందాలనే లక్ష్యంతో నిర్వహిస్తోన్నందున ఆ దిశలో సచివాలయ సిబ్బంది పనిచేయాలన్నారు..సంక్షేమ పథకాల అమలు విషయంలో ప్రభుత్వం రాజీపడదన్నారు.అర్హత ఉంటే చాలు వారికి సంక్షేమ పథకం వర్తిస్తోందన్నారు.ఈ కార్యక్రమాలను నిరంతర ప్రక్రియగా ముందుకు తీసుకుని వెళ్ళాల్సిన అవసరం ఉందన్నారు.నివేశన స్థలాల కేటాయింపు,ఇళ్ళ నిర్మాణానికి అర్జీల స్వీకరణ స్పందన కార్యక్రమాల్లో జరగాలన్నారు. అర్జీలు అందించిన వారిలో అర్హుల జాబితాను సచివాలయాల్లో డిస్‌ప్లే చేయాలన్నారు.ఇది కీలక బాధ్యత కావాల్సి వుందన్నారు.అర్హుల ఎంపికకు సంబంధించి సామాజిక తనిఖీ కీలక ం కావాలన్నారు. లబ్దిదారులకు వారి,వారి ప్లాటుల్లోనే నివేశనస్థలాల పట్టాలు ఇవ్వాలన్నారు.అదే రోజు ప్రారంభమయ్యే ఇళ్ళనిర్మాణ కార్యక్రమం విషయంలో సిబ్బంది పూరి_గా బాధ్యతగా వ్యవహరించాలన్నారు.లబ్దిదారుల జాబితాలను గ్రామ,వార్డు సచివాలయాలతో పాటు,కీలక ప్రభుత్వ కార్యాలయాల వద్ద అర్హుల జాబితాలుండాలన్నారు.వాటి ఎవ్వరికైనా ప్రయోజనం కల్పించలేదని గుర్తిస్తే,వారికి వెంటనే లబ్ది లభించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పరిపాలనా వ్యవస్థను ప్రజల ముంగిటకు తీసుకుని వెళ్లాలన్న లక్ష్యంతోనే గ్రామ,వార్డు సచివాలయ వ్యవస్థను ప్రభుత్వం అమలు చేస్తోందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.ఈ లక్ష్యానికి అనుగుణంగా కార్యనిర్వాహణ ఉండాలన్నారు,వ్యవస్థ లక్ష్యాలను ఇబ్బంది కలిగించే రీతిలో వ్యవహరించే సిబ్బంది పట్ల ఉపేక్ష ఉండదన్నారు.

# అప్రమత్తం చేసిన ప్రధాని

≫ఒడిశాల్లో నాలుగుకేసులు వెలుగులోకి వచ్చినసంగతి తెలిసిందే. గుజరాత్‌లోని ఇద్దరు రోగులను హోం ఐసొలేషన్‌తోనే చికిత్సలునిర్వహించారు. వారుపూర్తిగా కోలుకున్నట్లు ప్రధానికి వివరించారు. మొత్తం పది కొవిడ్ వేరియంట్లు ప్రస్తుతం దేశంలో ఉన్నాయి. తాజాగా బిఎఫ్7 వాటిలోచేరింది.జన్యువిశ్లేషణలతోపాటు విమానాశ్రయాల్లో పరీక్షలు కూడాప్రారంభించాలని ఆదేశాలు వెళ్లాయి. తాజాగా భారత్‌లో 185 కేసులు నమోదయ్యాయి. ఒక్కరోజులోనే 190 మంది కోలుకున్నట్లు ఆరోగ్యశాఖ వెల్లడించింది. గడచిన 24 గంటల్లో ఒక్కరుమాత్రమే మరణించినట్లు స్పష్టంచేసింది. చైనాలోకేసులు పెరుగుతున్నందున ఆదేశం నుంచి వచ్చే విమానసర్వీసులు నిలిపివేయాలని కూడా డిమాండ్ వచ్చింది. అయితే ఆప్రతిపాదన ఏదీ ప్రభుత్వపరిశీలనలో లేదని తర్వాత అధికారులు తెలిపారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలు కేంద్రపాలితప్రాంతాల్లో కొవిడ్‌పరిస్థితిపై ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు ప్రధానమంత్రికి నివేదిక ఇచ్చారు.

## వార్తాఫలం

**మేషం:** పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**వృషభం:** ఎదురు చూస్తున్న శుభ సమాచారం అందుకుంటారు. గృహ యోగం.

**మిథునం:** సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది. చిరు వ్యాపారులకు సామాన్యం.

**కర్కాటకం:** విదేశీ వస్తువులపై మక్కువ ఏర్పడుతుంది. ఆకస్మిక ధన లాభం.

**సింహం:** కుటుంబంలో కలతలకు ఆస్కారం. బ్యాంకులు రుణాలు తీరుస్తారు.

**కన్య:** వివాదాలకు దూరంగా వుంటే మంచిది. వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు.

**తుల:** ప్రముఖులతో పరిచయం ఏర్పడుతుంది. ప్రయాణాల్లో జాగ్రత్త.

**వృశ్చికం:** కుటుంబ ఖర్చులు పెరుగుతాయి. కళాకారులకు సన్మాన యోగం.

**ధనుస్సు:** ముఖ్యమైన నిర్ణయాలు అమలు. ఆకస్మిక ప్రయాణ సూచన.

**మకరం:** చిరు వ్యాపారులకు లాభం. ఆరోగ్య సలహాలు, సూచనలు పాటించండి.

**కుంభం:** విద్యార్థులకు శుభ యోగం. అకారణంగా ఆందోళన చెందుతారు.

**మీనం:** బ్యాంకు రుణాలు మంజూరు. కుటుంబ గౌరవం పెంపొందుతుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 65.98 కోట్లు

మరణాలు-66.78 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 185

మరణాలు - 1

**తెలంగాణలో**

తాజా కేసులు- 8

మృతులు -0

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:22/12/22

DAY - SINGAM SERIES Dr No:166
1st Prize Rs.100000/- 552564
2nd Prize Rs.7000/- 78328
3rd Prize Rs.3500/-
17400 19548 22391 28367 33131
41966 42925 69559 83997 86902
4th Prize Rs.200/-
0053 0336 2465 2803 3689 3963 4011
4426 9646 9771
5th Prize Rs.100/-
0353 0662 2665 3579 4763 5451 6940
8831 8931 9971
6th Prize Rs.50/-
0087 2033 3383 4121 5410 6870 8854
0311 2046 3387 4149 5450 6888 9132
0394 2162 3499 4152 5460 7189 9395
0468 2252 3503 4312 5544 7244 9399
0572 2311 3530 4464 5648 7517 9422
0913 2422 3566 4505 5707 7591 9436
1123 2428 3637 4607 5717 7729 9527
1206 2437 3656 4615 5951 7831 9635
1208 2535 3672 4959 5970 7918 9717
1223 2820 3714 5028 6048 8092 9735
1336 2839 3753 5064 6068 8514
1546 2913 3758 5081 6214 8654
1677 2963 3883 5150 6388 8694
1716 3113 3891 5255 6640 8725
1920 3355 4103 5348 6813 8777

DAY - KUIL SERIES Dr No:166
1st Prize Rs.100000/- 687492
2nd Prize Rs.7000/- 65882
3rd Prize Rs.3500/-
02574 11642 13599 23564 35642
59190 81103 90812 97312 98731
4th Prize Rs.200/-
0448 0695 1838 2752 3105 4674 7125
7991 8018 8606
5th Prize Rs.100/-
0052 3467 3590 5746 7109 7217 7267
8045 8250 8496
6th Prize Rs.50/-
0036 1655 3560 5070 6423 8055 9425
0053 1771 3616 5159 6564 8168 9432
0253 1936 3662 5326 6658 8322 9591
0355 2154 3845 5460 6804 8498 9610
0456 2232 3884 5496 6884 8577 9679
0464 2271 4251 5532 6892 8747 9694
0493 2278 4567 5626 7082 8819 9775
0528 2532 4598 5698 7159 8846 9854
0678 2594 4686 5791 7455 8911 9892
0830 2614 4691 5799 7571 9000 9893
1337 2755 4750 5957 7811 9046
1466 3003 4864 6050 7824 9076
1541 3024 4873 6330 7846 9113
1611 3165 4914 6336 8013 9218
1630 3343 4963 6379 8053 9356

ROSA DEER PLATINUM THURSDAY
DrawDate on:22/12/22

DAY - ROSA SERIES Dr No:166
1st Prize Rs.100000/- 216536
2nd Prize Rs.7000/- 63075
3rd Prize Rs.3500/-
35353 37982 46695 57086 61655
62671 72359 77092 79793 94628
4th Prize Rs.200/-
0258 1709 2798 5653 5813 6076 6419
7305 8003 8215
5th Prize Rs.100/-
0036 1405 2704 2752 3808 4453 7225
8028 9660 9696
6th Prize Rs.50/-
0043 1882 3307 5071 6457 7519 8558
0129 2024 3324 5090 6496 7714 8927
0173 2287 3429 5200 6599 7753 8954
0204 2302 3594 5235 6625 7804 9046
0477 2357 3677 5274 6645 7915 9313
0484 2537 3907 5290 6688 7948 9430
0526 2698 4003 5455 6763 8014 9445
0548 2769 4014 5469 6844 8086 9540
0631 2801 4239 5745 6867 8239 9581
0680 2874 4330 5868 6994 8323 9638
0978 2902 4360 5955 7005 8336
1084 2948 4425 6108 7010 8364
1348 3155 4485 6186 7025 8392
1424 3175 5017 6216 7126 8497
1649 3229 5031 6241 7349 8527

DAY - DEER SERIES Dr No:166
1st Prize Rs.100000/- 856145
2nd Prize Rs.7000/- 64560
3rd Prize Rs.3500/-
30746 50005 54764 60181 61362
80257 82999 92473 96543 99815
4th Prize Rs.200/-
1575 5148 5187 5837 6116 6961 7852
8034 8835 8848
5th Prize Rs.100/-
1029 1476 3733 4305 4534 4686 5719
6043 6620 6959
6th Prize Rs.50/-
0133 1437 3120 3950 5095 6911 7761
0170 1599 3163 4056 5136 7017 7839
0350 1838 3172 4153 5154 7053 7865
0385 1942 3240 4154 5206 7110 7932
0452 1975 3420 4277 5489 7276 8440
0480 2066 3464 4278 5887 7291 8509
0533 2080 3475 4285 6036 7296 8598
0550 2193 3485 4410 6170 7395 9733
0655 2357 3588 4443 6238 7407 9907
0791 2455 3638 4497 6309 7430 9928
1153 2562 3754 4521 6356 7453
1260 2657 3836 4562 6384 7454
1320 2730 3863 4805 6666 7472
1353 2891 3871 4868 6696 7518
1431 3005 3937 5044 6749 7743

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:22/12/22

DAY - THANGAM SERIES Dr No:166
1st Prize Rs.100000/- 297629
2nd Prize Rs.7000/- 81615
3rd Prize Rs.3500/-
12022 12355 17435 33085 47645
53891 57231 63016 78595 93421
4th Prize Rs.200/-
0437 0631 1311 2850 2942 4360 6049
6806 6878 9313
5th Prize Rs.100/-
1452 1505 1506 1751 4778 5219 5623
8627 8859 9419
6th Prize Rs.50/-
0038 0979 2856 4040 5767 7188 8793
0076 1001 2966 4406 5793 7196 8849
0097 1107 3005 4425 5964 7243 8887
0292 1402 3049 4588 6136 7345 9030
0528 1516 3229 4711 6181 7535 9064
0591 1637 3361 4720 6367 7942 9092
0608 1683 3436 4751 6464 8026 9366
0626 1690 3490 5066 6490 8104 9449
0701 2093 3583 5071 6525 8128 9800
0715 2278 3595 5116 6646 8189 9973
0736 2393 3611 5171 6773 8324
0817 2658 3855 5236 6857 8393
0861 2696 3885 5264 6911 8508
0904 2727 3892 5521 6944 8591
0934 2854 3935 5689 7041 8755

DAY - VAIRAM SERIES Dr No:25
1st Prize Rs.50000/- 164386
2nd Prize Rs.7000/- 14453
3rd Prize Rs.3500/-
04344 21829 26122 29260 42425
43431 50544 70538 83948 84305
4th Prize Rs.200/-
0327 0734 2209 3390 4107 7592 8086
8386 8590 9500
5th Prize Rs.100/-
0458 0920 1471 6105 7537 7845 8368
8888 9296 9924
6th Prize Rs.50/-
0046 1305 2784 4445 6486 8110 9218
0075 1464 3295 5011 6500 8196 9305
0083 1650 3319 5029 6620 8311 9374
0380 1765 3423 5355 6686 8349 9447
0719 1835 3601 5357 6789 8417 9477
0826 1904 3810 5395 6854 8538 9521
0876 1935 3883 5465 6910 8556 9681
0877 1961 3893 5722 7031 8578 9810
1012 2258 3989 5793 7151 8664 9814
1038 2380 4100 5859 7195 8716 9900
1118 2385 4119 5864 7217 8883
1173 2518 4174 5945 7237 8983
1186 2571 4350 6345 7307 9048
1258 2641 4381 6396 7478 9083
1261 2741 4429 6433 7666 9151

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:22/12/22

DAY - NALLANERAM SERIES Dr No:166
1st Prize Rs.50000/- 388125
2nd Prize Rs.7000/- 99611
3rd Prize Rs.3500/-
03375 09355 13428 26325 46876
53999 58213 67926 77379 78094
4th Prize Rs.200/-
0113 1029 1888 2294 2353 3900 6394
7262 8350 8555
5th Prize Rs.100/-
0667 0869 2499 3081 5507 6097 8267
9117 9369 9571
6th Prize Rs.50/-
0091 1432 2511 4196 5796 7621 8941
0209 1507 2670 4218 5823 7668 9120
0224 1509 2736 4280 5891 7687 9153
0274 1543 2747 4417 6165 7928 9237
0319 1560 2773 4626 6346 8047 9442
0376 1783 2796 4724 6423 8088 9700
0386 1834 2808 4828 6537 8146 9706
0516 1873 3300 4860 6936 8163 9760
0575 1878 3534 4899 7020 8233 9967
0639 1994 3618 4906 7070 8300 9984
0808 2035 3642 4915 7288 8306
0828 2049 3735 5139 7316 8319
0994 2092 3747 5435 7322 8324
1234 2141 4177 5567 7462 8461
1384 2274 4191 5583 7469 8802

DAY - MANI SERIES Dr No:25
1st Prize Rs.50000/- 839926
2nd Prize Rs.7000/- 84926
3rd Prize Rs.3500/-
11011 18539 25220 26525 31410
65183 71473 84137 95621 97172
4th Prize Rs.200/-
0281 0400 0438 0516 0845 1985 3236
3518 5835 8278
5th Prize Rs.100/-
0074 0878 1939 3042 4093 5087 5756
5883 7593 9862
6th Prize Rs.50/-
0004 2294 4152 5174 6583 7955 9069
0223 2645 4172 5564 6715 8027 9103
0385 2732 4193 5609 6768 8095 9340
0598 2843 4232 5709 6779 8166 9384
0699 2889 4289 5712 6946 8227 9470
0844 2898 4381 5855 7053 8246 9499
0936 2993 4466 5866 7291 8344 9776
1000 3035 4496 5902 7312 8356 9784
1327 3167 4566 6137 7359 8364 9830
1412 3184 4633 6218 7470 8387 9868
1452 3227 4678 6223 7540 8450
1657 3332 4770 6268 7550 8505
1886 3428 4872 6275 7675 8783
2091 3631 4975 6373 7716 8843
2292 3782 5093 6420 7719 8957

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:22/12/22

DAY - KUMARAN SERIES Dr No:166
1st Prize Rs.50000/- 453221
2nd Prize Rs.7000/- 26435
3rd Prize Rs.3500/-
03381 06701 08279 27290 28784
58569 76609 84447 84584 99062
4th Prize Rs.200/-
0631 1055 3337 4684 5719 5798 7238
7307 7785 9074
5th Prize Rs.100/-
0061 1309 2689 4019 6198 7250 7268
8638 8957 9849
6th Prize Rs.50/-
0002 1773 3797 4927 6200 7808 9357
0110 2224 3829 4946 6407 7837 9386
0112 2395 3843 5134 6556 7856 9505
0289 2399 3893 5147 6612 7863 9574
0315 2436 3999 5172 6696 7941 9667
0661 2454 4067 5264 6751 7947 9747
0728 2992 4313 5447 6861 7977 9792
0813 3028 4427 5534 7165 8204 9834
0816 3042 4494 5620 7179 8261 9907
1364 3088 4497 5682 7253 8642 9931
1369 3200 4630 5710 7339 8657
1398 3260 4729 5863 7420 8840
1644 3513 4766 5902 7516 9089
1699 3546 4782 6026 7599 9147
1746 3700 4836 6147 7684 9252

DAY - VISHNU SERIES Dr No:166
1st Prize Rs.50000/- 736305
2nd Prize Rs.7000/- 62846
3rd Prize Rs.3500/-
01284 07382 13698 15401 17375
21367 25129 58729 59521 62402
4th Prize Rs.200/-
0095 1072 1098 2150 2201 2410 5942
7436 7602 8902
5th Prize Rs.100/-
2380 3159 3938 5229 5259 5851 6599
7233 8997 9169
6th Prize Rs.50/-
0101 1177 2534 4530 6168 7359 8848
0235 1259 2544 4577 6230 7422 9091
0331 1339 2705 4612 6280 7495 9130
0377 1530 2848 4721 6567 7634 9150
0475 1557 2923 4871 6672 7682 9249
0478 1849 2985 4986 6754 7730 9440
0481 1862 3085 5042 6777 7746 9525
0547 1867 3206 5380 6794 7990 9855
0662 2025 3221 5635 6820 8035 9875
0926 2042 3340 5747 6844 8049 9895
0946 2061 3777 5894 6908 8120
0965 2157 4038 5935 6940 8160
0994 2200 4168 6040 6962 8309
1037 2239 4334 6084 7158 8407
1173 2292 4508 6089 7261 8434

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:22/12/22

SWARNALAXMI SERIES Dr No:166
1st Prize Rs.50000/- 187722
2nd Prize Rs.7000/- 76804
3rd Prize Rs.3500/-
19630 21929 32503 43443 54530
65732 76221 87519 98100 98801
4th Prize Rs.200/-
1873 2747 5144 6063 6205 6229 6400
7381 7711 9964
5th Prize Rs.100/-
1940 2815 3274 3990 4099 4190 5079
7239 8987 9961
6th Prize Rs.50/-
0042 1390 3280 4404 5899 7721 9209
0084 1625 3428 4480 6340 7858 9292
0154 1815 3554 4955 6379 7863 9421
0191 1889 3564 4957 6425 7961 9432
0237 1896 3582 5034 6495 7982 9554
0346 1975 3720 5103 6688 8457 9667
0535 2294 3781 5242 6731 8466 9748
0580 2345 3857 5320 6778 8533 9833
0930 2464 3867 5335 6862 8588 9846
0960 2504 3918 5341 6970 8703 9894
1068 2699 4164 5399 7097 8875
1077 2700 4242 5458 7124 8878
1155 2821 4279 5697 7153 9066
1253 3123 4335 5780 7486 9101
1378 3170 4391 5839 7687 9114

DAY - LION SERIES Dr No:25
1st Prize Rs.50000/- 218395
2nd Prize Rs.7000/- 53969
3rd Prize Rs.3500/-
18113 29683 31366 42980 53592
64597 75380 75844 86930 97977
4th Prize Rs.200/-
1497 1851 3471 5744 6412 6530 7442
7861 8447 9692
5th Prize Rs.100/-
0921 1923 2375 2514 3220 4074 5042
6697 6994 7265
6th Prize Rs.50/-
0030 1514 3336 4606 5454 7571 8912
0112 1585 3526 4622 5477 7712 9055
0196 1998 3554 4636 5584 7771 9134
0292 2199 3635 4672 5827 7839 9213
0306 2200 3758 4681 6073 7884 9352
0673 2270 3979 4685 6289 8048 9393
0712 2376 3990 4848 6569 8347 9483
0811 2763 4197 4886 6618 8404 9522
0918 2867 4270 5052 6648 8483 9579
0966 2937 4344 5069 6910 8487 9967
1014 3017 4415 5115 6928 8531
1057 3129 4428 5262 6962 8579
1163 3164 4530 5305 7337 8581
1233 3243 4535 5350 7431 8622
1291 3257 4548 5386 7535 8788



## వైకుంఠద్వార దర్శనం, రూ.300 టిక్కెట్లు ఆన్‌లైన్‌లో రేపు విడుదల

**తిరుమల, డిసెంబరు22 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో అత్యంత పవిత్రమైన వైకుంఠద్వార దర్శనానికి సంబంధించి సామాన్యభక్తులకు 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లను శనివారం ఉదయం టిటిడి ఆన్‌లైన్‌లో విడుదల చేస్తోంది. ఈ టిక్కెట్లు పొందిన భక్తులకు తిరుమల ఆలయంలోనికి అనుమతించి మహాలఘులోనే దర్శనం కల్పిస్తారు. జనవరి 2వతేదీ నుంచి 11 వరకు పదిరోజుల పాటు రోజుకు 25వేలు టిక్కెట్లు 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాలు జారీచేస్తారు. ఆన్‌లైన్‌లో 300 రూపాయలు కోటా లోనే వైకుంఠద్వార దర్శన పదిరోజులు టిక్కెట్లు జారీచేయనున్నారు.

## 27న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

**తిరుమల, డిసెంబర్ 22 ప్రభాతవార్తప్రతినిధి:** ధనుర్మాసంలో 2023 జనవరి 2,3తేదీల్లో వైకుంఠ ఏకాదశి, ద్వాదశి పర్వదినం పురస్కరించుకుని ఈనెల 27వతేదీ మంగళవారం తిరుమల ఆలయంలో కోయిల్‌ఆళ్వార్ తిరుమంజనం జరగనుంది. ఆ రోజు ఉదయం 6గంటల నుంచి 10 గంటల వరకు ఆలయ శుద్ధిని మహాయజ్ఞంలా నిర్వహిస్తారు.



వారాల ఆనంద్



ఎం. నరేంద్ర

## వారాల ఆనంద్, మధురాంతకం నరేంద్రలకు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డులు

**న్యూఢిల్లీ, డిసెంబరు 22:** ఇద్దరు తెలుగు కవులను కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డులు వరించాయి. 2022 ఏడాదికి 23 భాషల్లో రచయితలు, కవులకు కేంద్ర ప్రభుత్వం అవార్డులు ప్రకటించింది. సుప్రసిద్ధ ఉర్దూకవి గుల్జార్‌రాసిన గ్రీన్ పోయెమ్స్‌ని 'ఆకుపచ్చ కవితలు' పేరుతో తెలుగులోకి అనువాదం చేసినందుకు వారాల ఆనంద్‌కు సాహిత్య అకాడమీ అవార్డును ప్రకటించారు. ఇందులోని 58 కవితలు ప్రకృతికి సంబంధించినవే. మనిషి, ప్రకృతి మధ్య అనుబంధాన్ని ఈ కవితల్లో ఎంతో సూటిగా వ్యక్తం చేశారు. అలాగే మధురాంతకం నరేంద్ర రాసిన మనోధర్మపరాగం నవలకు ఈ అవార్డు లభించింది. 2023, మార్చి 11న ఈ అవార్డును కేంద్రం అందజేస్తుంది. ఈ అవార్డు కింద తామ్ర ఫలకం, రూ.50 వేల నగదును అందజేస్తారు.

## సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షునిగా మళ్లీ వెంకట్రామిరెడ్డి



**విజయవాడ, డిసెంబరు22, ప్రభాతవార్త ప్రతినిధి:** సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షునిగా కాకర్ల వెంకట్రామిరెడ్డి మరో పర్యాయం ఎన్నికయ్యారు. ఆయన తన సమీప ప్రత్యర్ధి రామకృష్ణపై 288 ఓట్లు మేజార్టీతో గెలిచారు.ప్రధాన కార్యదర్శిగా ఏఎస్ కృష్ణ గెలిచారు. రెండవ పర్యాయం సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షునిగా గెలుపొందిన వెంకట్రామిరెడ్డి గురువారం సిఎం జగన్‌ను ఆయన కార్యాలయంలో కలుసుకున్నారు. ఉద్యోగుల సంఘం అధ్యక్షునిగా ఎన్నికైన వెంకట్రామిరెడ్డిని సిఎం జగన్ అభినందించారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో నిర్మించిన రైతుభరోసా కేంద్రాలను విద్యాశాఖకు అప్పగించండి

**విజయవాడ,డిసెంబరు22,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ పాఠశాలల్లో నిర్మించిన రైతుభరోసా కేంద్రాలను,పంచాయతీ భవనాలను విద్యాశాఖకు అప్పగించాలని హైకోర్టు ఆదేశాలను జారీ చేసింది. ప్రభుత్వ పాఠశాలల్లో రైతుభరోసా కేంద్రాలను, పంచాయతీ భవనాలను నిర్మించడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై హైకోర్టు విచారణ నిర్వహించింది.ఈ విచారణకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి,పంచాయతీరాజ్ విద్యాశాఖ ముఖ్య కార్యదర్శులు హాజరయ్యారు.ఈ సందర్భంలో ప్రభుత్వ వ్యవహార సరళిపై హైకోర్టు అసహనం వ్యక్తం చేసింది. విద్యాలయాల ప్రాంగణాల్లో సచివాలయాలు,ఇతర ప్రభుత్వ పరమైన భవనాలు నిర్మించవద్దని ఆదేశించినప్పటికి ఎందుకు ఈ ఉత్తర్వులు పట్టించుకోరని ప్రశ్నించింది.పాఠశాలల స్థలాలుతప్ప మరేస్థలాలు లేవా అని మండిపడింది. విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల ఆవరణలో ప్రభుత్వ భవనాలు ఉంటే ఇబ్బంది ఉంటుందని వ్యాఖ్యానించింది.పాఠశాలలకు కేటాయించిన స్థలాలను విద్యాపరంగా మౌలిక వసతుల కల్పనకు వినియోగించాలి కదా అని ప్రశ్నించింది.ఇప్పటికే పాఠశాలల ఆవరణలో కట్టిన భవనాలను వెంటనే విద్యాశాఖకు అప్పగించాలని హైకోర్టు ఆదేశించింది. ఈ కేసులో జనవరి 20లోపున కౌంటరు దాఖలు చేయాలని హైకోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది.

# విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు పంపిణి



విద్యార్థులకు ల్యాప్ ట్యాబ్‌లను అందిస్తున్న ఎంఎల్ఎ

**శ్రీకాళహస్తి, డిసెంబరు 22 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం పంపిన ల్యాబ్ ట్యాబ్‌లను గురువారం శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అందజేసారు.పట్టణంలోని ఆర్‌పిబియస్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పండగ వాతావరణం కల్పించారు. ఆకాశమే హద్దుగా నిరుపేద విద్యార్థుల ప్రగతి సాధించాలన్నదే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పని చేస్తున్నారని వివరించారు.8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణి సందర్భంగా 'ధ్యాంక్యూ జగన్ మామయ్య' అంటూ విద్యార్థులు బిగ్గరగా అరిచారు.

**నిరుపేద విద్యార్థుల గురించి ఆలోచించే ఒకే ఒక ముఖ్యమంత్రి:**
ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభకు శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు అధ్యక్షత వహించారు.శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి విద్యార్థులను నవ్విస్తూ మాట్లాడుతూ భారత దేశంలో నిరుపేద విద్యార్థుల గురించి వారికి బంగారు భవిష్యత్తు కల్పించుటకు ఆలోచిస్తూ కృషి చేస్తున్న ఒకే ఒక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్నారు. ఆకాశమే హద్దుగా విద్యార్థుల ప్రగతి సాధించాలన్నది జగనన్న ధ్యేయంగా వివరించారు. పాఠశాల విద్యలో మరో విప్లవం 8వ తరగతి విద్యార్థులకు లాబ్‌ట్యాప్‌లు అందించటం అని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలో ఈ నిర్ణయంతో కొత్త శకం ప్రారంభం అయ్యిందన్నారు.ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రపంచ పౌరులుగా తీర్చి దిద్దటానికి విద్యాశాఖ ముందడుగు వేసిందని వివరించారు.అత్యున్నత ప్రమాణాలతో కూడిన డిజిటల్ పాఠ్యాంశాలను అందించటానికి వీలుగా ట్యాబ్‌లను అందించటం బైజూస్‌ద్వారా పాఠ్యాంశాలతో కూడిన లాబ్‌ట్యాప్‌లను ప్రభుత్వం ఎయిడెడ్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అందించటం గమనిస్తే పేద విద్యార్థులకు బంగారు భవిష్యత్తును కల్పించుటకు ముఖ్యమంత్రి తాపత్రయాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు గుర్తించుకొని జగనన్నకు అండగా నిలవాలని శాసనసభ్యుడు బియ్యపుమధుసూధనరెడ్డి పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమాల్లో దేవస్థానం చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పట్టణ అధ్యక్షుడు పగడాల రాజు, లోకేష్‌యాదవ్, తిరుకాల మల్లికార్జున్ గౌడ్, ఫజల్,సునీత సింగ్,సుమతి, వక్ఫ్‌బోర్డు జిల్లా చైర్మెన్ సిరాజ్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

# కొండపై రాజకీయాలు మాట్లాడను

## తెలంగాణా మంత్రి జగదీశ్



**తిరుమల,డిసెంబరు 22ప్రభాతవార్తప్రతినిధి:** రెండు తెలుగురాష్ట్రాలు అభివృద్ధిలో పోటీ పడాలని, ప్రజలకు మెరుగైన సంక్షేమపథకాలు అమలుచేసి సేవలందించాలని తెలంగాణా మంత్రి జగదీష్‌రెడ్డి అన్నారు. అంతేతప్ప రాజకీయంగా ప్రజలకు ఇబ్బంది పెట్టబోమన్నారు. తిరుమలలో భక్తులకు గదుల డిపాజిట్‌లకు సంబంధించి చాలావరకు భక్తులు గదులు ఖాళీచేసినా డిపాజిట్ రావడం లేదని ఫిర్యాదులు ఉన్నాయని, ఈ సమస్యను టిటిడి పరిష్కరించాలన్నారు. కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల వెంకన్న దర్శనార్థం కుటుంబంతో కలసి వచ్చామని, స్వామివారి దర్శనం ఆనందంగా జరిగిందని, స్వామివారి ఆశీస్సులందుకున్నామన్నారు. ఇక్కడ రాజకీయాలు గురించి మాట్లాడటం మంచిదికాదని, మాట్లాడబోమని తెలంగాణా మంత్రి జగదీష్‌రెడ్డి, ఎమ్మెల్యేలు మైనంపల్లి హన్మంతరావు, ప్రకాశ్‌గౌడ్, వివేకానందరెడ్డి, సుభాష్‌రెడ్డి తెలిపారు. గురువారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ఏడుకొండల వెంకన్నను దర్శించుకున్నారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# జనవరి 2వరకు ధర్మారెడ్డి సెలవు!

- ఇన్‌ఛార్జి ఇఒగా ఎకెసింఘాల్‌కు బాధ్యతలు
- ఇన్‌ఛార్జి అదనపు ఇఒగా వీరబ్రహ్మం

**తిరుమల,డిసెంబరు 22 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతిదేవస్థానం ఇఒ ఏవి ధర్మారెడ్డి కుమారుడు ఏవి చంద్రమౌళిరెడ్డి దివంగతులు కావడంతో 12రోజులపాటు అధికారిక విధులకు ధర్మారెడ్డి సెలవు పెట్టారు. బుధవారం ఉదయం తమిళనాడు చెన్నై ఆస్పత్రిలో తుదిశ్వాస విడిచిన చంద్రమౌళి భౌతిక కాయానికి గురువారం ఉదయం నంద్యాల జిల్లా నందికొట్కూరు పారుమంచాల గ్రామంలో సాంప్రదాయంగా అంత్యక్రియలు నిర్వహించారు. దీంతో కుమారుడి మృతితో తీవ్రమనోవేదనకు గురైన ధర్మారెడ్డి జనవరి 02వతేదీ వరకు 12రోజులపాటు సెలవు తీసుకున్నారు. 2023 జనవరి 3వతేదీ తిరిగి ధర్మారెడ్డి విధులకు హాజరుకానున్నారు. ప్రభుత్వం ఆ మేరకు సెలవు మంజూరుచేసింది. టిటిడి ఇఒ స్థానంలో ప్రస్తుతం దేవదాయశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శిగా ఉన్న అనిల్‌కుమార్‌సింఘాల్‌కు అదనపు బాధ్యతలు అప్పగించింది.
అదనపు ఇఒ బాధ్యతలను తిరుపతి జెఇఒ వీరబ్రహ్మంకు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి ఉత్తర్వులు జారీచేశారు. టిటిడి ధార్మికసంస్థ కావడం, అందునా 2023 ఆంగ్ల నూతన సంవత్సరం, జనవరి 2వతేదీ నుంచి 11వరకు వైకుంఠద్వార దర్శనాలు ఉండటంతో ఇన్‌ఛార్జి ఇఒ నియామకం తప్పనిసరైంది. గతంలో టిటిడి ఇఒగా అనిల్‌కుమార్‌సింఘాల్ మూడుసంవత్సరాలపైగా సమర్థవంతంగా విధులు నిర్వహించారు.

## రాయలసీమ అభివృద్ధిపై త్వరలో చైతన్య సదస్సులు

### అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి సర్వసభ్య సమావేశంలో తీర్మానం

**అనంతపురం, డిసెంబరు 22 ప్రభాతవార్త బ్యూరో :** అనాధిగా వెనుకబాటు తనాన్ని అనుభవిస్తున్న రాయలసీమ అభివృద్ధి-పాలకుల పాత్ర- ప్రజల భాగస్వామ్యం అంశంపై త్వరలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో ప్రజా, విద్యార్థి చైతన్య సదస్సులు నిర్వహించేందుకు అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి (ఏవిఎస్ఎస్-జేఏసి) నిర్ణయించింది. గురువారం సాయంత్రం అనంతపురంలోని రోడ్లు భవనాలు అతిథి గృహంలో సమితి సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలు తీర్మానాలు చేశారు. ముఖ్యంగా తరతరాలుగా రాయలసీమకు జరుగుతున్న అన్యాయాన్ని, అభివృద్ధి వికేంద్రీకరణద్వారా కలిగే ప్రయోజనాలను చైతన్య సదస్సుల ద్వారా ప్రజలలోకి తీసుకుపోవాలని తీర్మానించారు. తొలి విడత అనంతపురం జిల్లాలో అన్ని విద్యాలయాలు, అన్ని నియోజకవర్గాల్లో అభివృద్ధి వికేంద్రీకరణ చైతన్య సదస్సులు నిర్వహించాలని ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఇందుకు అన్ని వర్గాల ప్రజలు కలిసిరా వాలని నాయకులు కోరారు.

## బంగాళాఖాతంలో అల్పపీడనం

### వచ్చే మూడు రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా వర్షాలు

**అల్లిపురం (విశాఖపట్నం), డిసెంబరు 22, ప్రభాతవార్త:** బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడిందని, దీని ప్రభావంతో రాబోయే మూడు రోజుల్లో తమిళనాడులో విస్తారంగా వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ అధికారులు వెల్లడించారు. అల్పపీడన ప్రభావంతో ఆంధ్రప్రదేశ లో పలుచోట్ల ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని చెప్పారు. నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరిత ద్రోణి వాయవ్య దిశగా పయనిస్తూ గురువారం నాటికి వాయిగుండంగా మారిందని తెలిపారు. ఈ వాయుగుండం పశ్చిమ నైరుతి దిశగా కదులుతూ శ్రీలంక మీదుగా కొమిరిన్ ప్రాంతం వైపు పయనించే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది. రాబోయే మూడు రోజుల్లో తమళనాడులోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది.
ఆంధ్రప్రదేశ్ ఈ ద్రోణి ప్రభావం నామమాత్రంగా ఉంటుందని వెల్లడించింది. ఈనెల 24 నుంచి దక్షిణ కోస్తాంధ్ర రాయలసీమలలో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ అధికారులు చెప్పారు. ఈశాన్య గాలుల కారణంగా ఆంధ్రప్రదేశ్‌లో చలి ప్రభావం పెరుగుతుందని రాష్ట్ర మంతటా దట్టమైన పొగమంచు అలుముకుంటుందని వివరించారు.

# అవినీతి కేసులో సూళ్లూరుపేట ఆర్డీవో అరెస్టు

**నెల్లూరు కార్పొరేషన్, డిసెంబరు 22, ప్రభాతవార్త:** శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని సివిల్ సప్లయిస్ కార్పొరేషన్‌లో జరిగిన భారీ అవినీతి కేసులో ప్రమేయం ఉన్నట్లు విచారణలో తేలడంతో సూళ్లూరుపేట ఆర్డీవోగా పని చేస్తున్న రోజ్‌మాండ్‌ను ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. కోట్ల రూపాయల సివిల్ సప్లయిస్ కుంభకోణం కేసులో రోజ్‌మాండ్ కోట్ల రూపాయలు వెనకేసున్నట్లు అధికారులు గుర్తించారు. ప్రధాన నిందితుడు శివకుమార్ ప్రియురాలికి రెండు కేజీల బంగారం ఇచ్చినట్లు, రోజ్‌మాండ్ కుటుంబానికి సంబంధించి ఆమె కుటుంబంలో జరిగిన ఒక వివాహానికి రెండు కోట్ల రూపాయల వరకు ఇచ్చినట్లు కూడా ఏసీబీ అధికారులు గుర్తించినట్లు సమాచారం. ఉమ్మడి నెల్లూరు జిల్లా సివిల్ సప్లయిస్ కార్పొరేషన్‌లో గతంలో ఎండీగా పని చేసి ప్రస్తుతం సూళ్లూరుపేట ఆర్డీవోగా పని చేస్తున్న రోజ్‌మాండ్ కూడా అవినీతికి పాల్పడినట్లు పూర్తి ఆధారాలు దొరకడంతో ఆర్డీవోగా పని చేస్తున్న ఆమె అరెస్టుకు రాష్ట్ర సీఎస్ పర్మిషన్ కోరి, అనుమతులు రాగానే అదుపులోకి తీసుకుని కోర్టుకు హాజరుపరచడంతో రోజ్‌మాండ్‌కు జనవరి 4వ తేదీ వరకు రిమాండ్ విధించినట్లు సమాచారం.
ఇప్పటికే ఈ కేసుతో సంబంధం ఉన్న అనేక మందిని అదుపులోకి తీసుకుని విచారించిన ఏసీబీ అధికారులు పలు చోట్ల వారికి సంబంధించిన ఆస్తులను గుర్తించి వాటిని సీజ్ చేస్తున్న క్రమంలో గురువారం ఆర్డీవో రోజ్‌మాండ్ అరెస్టుతో కేసు కీలక దశకు చేరుకుంది. ఆమెకు సంబం ధించిన ఆస్తులు కూడా త్వరలోనే గుర్తించి ప్రభుత్వం స్వాధీనం చేసుకునే దిశగా చర్యలు చేపడుతున్నట్లు సమాచారం. నెల్లూరు జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖ లలో రోజ్‌మాండ్ పని చేశారు. ఈమెపై అనేక ఆరోపణలు ఉన్నా తాను పనిచేసే దగ్గర సుప్రీంలాగా వ్యవహరిస్తుంటారని అభిప్రాయపడుతుంటారు. రోజ్‌మాండ్ అరెస్టు ఒక సంచలనం అయింది.

# నేటి నుంచి రెండు రోజులు కడపలో సిఎం పర్యటన

**కడప, డిసెంబరు 22 ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి నేటి నుంచి 25 వరకు కడపలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా పోలీసుల భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. సుమారు మూడు వేల మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ అన్బురాజన్ తెలిపారు. పోలీసులందరికీ గురువారం విధులను కేటాయించారు. మూడు రోజుల పాటు సిఎం జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చేసుకోకుండా ప్రత్యేక నిఘా పెట్టడం జరిగింది. బాంబు స్క్వాడ్, పోలీసు జాగిలాలు, మెటల్ డిటెక్టర్ తదితర వాటితో ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాల్లో తనిఖీ చేస్తున్నామని ఎస్పీ తెలిపారు. నేడు ఉదయం 10 గంటలకు సి.ఎం. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తాడేపల్లెలోని తన నివాసం నుంచి బయలుదేరి 10.30 గంటలకు గన్నవరం ఏయిర్‌పోర్టుకు చేరుకుంటారు.
అక్కడి నుంచి ప్రత్యేక విమానంలో కడప ఏయిర్‌పోర్టుకు 11 గంటలకు చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డు మార్గాన కడపలోని అమీన్ పీర్ (పెద్దదర్గా) చేరుకుంటారు. దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు అనంతరం రాష్ట్ర పరిశ్రమల సలహాదారు రాజోలి వీరారెడ్డి ఇంటికి చేరుకుంటారు. అక్కడి నుంచి రాష్ట్ర

### 3వేల మందితో భారీ పోలీసు బందోబస్తు

ఎపిఎస్‌ఆర్టీసి చైర్మన్ అబ్బిరెడ్డి మల్లికార్జున రెడ్డి నివాసాం చేరుకొని నూతన వధూవరులను ఆశ్వీరదిస్తారు. అనంతం వైఎస్సార్సీ సీనియర్ నాయకులు అబ్జల్ ఖాన్ కుమారుని వివాహానికి హాజరవుతారు. తిరిగి అక్కడి నుంచి కడప ఏయిర్‌పోర్టుకు బయలుదేరి ప్రత్యేక హెలికాప్టర్‌లో కమలాపురంలో జరిగే బహిరంగ సభలో పాల్గొని ప్రసంగిస్తారు. అనంతరం ఇడుపులకు చేరుకొని రాత్రికి అక్కడే బసచేస్తారు. 24న వైఎస్సార్ గెస్ట్‌హౌస్ నుంచి బయలు దేరి వైఎస్‌ఆర్ ఘాట్‌కు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారు. తిరిగి ఇడుపుల పాయలోనే చర్చిలో ప్రార్థనల్లో పాల్గొంటారు. అనంతరం పులివెందులకు చేరుకొని పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారు. తిరిగి ఇడుపలకు చేరుకొని బస చేస్తారు. 25న 8 గంటలకు ఇడుపుల పాయ నుంచి బయలుదేరి పులివెందులలోని సీఎస్ఐ చర్చిలో జరిగే క్రిస్మస్ వేడుకల్లో పాల్గొంటారు. అనంతరం ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి కడప ఎయిర్‌పోర్టుకు చేరుకొని విజయవాడకు బయలుదేరి 12.20 గంటలకు తాడేపల్లిలోని ముఖ్యమంత్రి నివాసానికి చేరుకుంటారు.



చంద్రమౌళిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న సిఎం జగన్

# చంద్రమౌళిరెడ్డికి సిఎం ఘన నివాళి

**జూపాడుబంగ్లా, డిసెంబరు 22. ప్రభాతవార్త:** తిరుమల తిరుపతి దేవస్థానం ఈవో ధర్మారెడ్డి కుమారుడు చంద్రమౌళిరెడ్డి(28)కి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఘన నివాళులర్పించారు. గురువారం ఆయన విజయవాడ నుండి ప్రత్యేక విమానంలో ఓర్వకల్లు ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. అక్కడి నుండి హెలికాప్టర్‌లో సిఎంతోపాటు మంత్రి గుమ్మనూరు జయరాం, ఎమ్మెల్యే కాటసాని రాంబూపాల్ రెడ్డిలు పారుమంచాలకు 3.15 నిమిషాలకు చేరుకున్నారు. హెలిప్యాడ్ వద్ద తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మెన్ వైవి సుబ్బారెడ్డి, నంద్యాల ఎంపి పోచా బ్రహ్మానందరెడ్డి, శాప్ చైర్మెన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి, ఎమ్మెల్యేలు కాటసాని రామిరెడ్డి, తొగూరు ఆర్థర్, జిల్లా పరిషత్ చైర్మెన్ పాపిరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ భాష, ఏపిడిసిఎల్ మెంబర్ శశికళరెడ్డి, కర్రి గిరిజారెడ్డిలు ముఖ్యమంత్రికి బోకేలు అందజేసి ఘనస్వాగతం పలికారు. అదే విధంగా జిల్లా నంద్యాల జిల్లా కలెక్టర్ మనిజీర్ జిలాని, జాయింట్ కలెక్టర్ నిశాంతి, ఎస్పీ రఘువీరారెడ్డిలు కూడా స్వాగతం పలికారు. జిల్లా పరిషత్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ నుండి సిఎం రోడ్డు మార్గంలో ధర్మారెడ్డి ఇంటికి చేరుకున్నారు. గుండెపోటుతో మృతి చెందిన చంద్రమౌళి రెడ్డి భారీ చిత్రపటానికి ఆయన పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అదే విధంగా పుత్రశోకంలో వున్న ధర్మారెడ్డిని ఓదార్చుతూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ పరామర్శించారు. అనంతరం సిఎం 3.42 నిమిషాలకు ధర్మారెడ్డి ఇంటి నుండి బయలుదేరి హెలిప్యాడ్ వద్దకు చేరుకుని ఓర్వకల్లు విమానాశ్రయానికి వెళ్లిపోయారు. ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను ఆర్‌డిఓ దాసు,తహాశీల్దార్ పుల్లయ్యయాదవ్, ఎంపిడిఓ మంజులావాణి, ఈఓపిఆర్‌డి,మణిమంజరి తదితరులు పాల్గొన్నారు.

## బిట్రగుంటలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ తనిఖీలు



**బిట్రగుంట(నెల్లూరు), డిసెంబరు 22 ప్రభాతవార్త:** విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని బిట్రగుంట రైల్వే స్టేషన్‌లో గురువారం సాలుసరి తనిఖీలలో భాగంగా దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అజయ్‌కుమార్ జైన్ పర్యటించారు. విజయవాడ నుండి గూడూరు వరకు జరిపిన ఈ తనిఖీలలో శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని బిట్రగుంట రైల్వే స్టేషన్‌లో సుమారు గంటకు పైగా ఆయన పర్యటన కొనసాగింది. రైల్వే రన్నింగ్ రూమ్, క్రూకంటోల్ కార్యాలయం, రైల్వే స్టేషన్ వంటివి పరిశీలించారు. పలు కార్యాలయాలలో సిబ్బంది పనితీరుపై ఆరా తీయడంతో పాటు 3వ రైల్వే లైన్ పూర్తయిన సందర్భంగా నూతనంగానిర్మించిన రైల్వే భవనాలను ఆయన పరిశీలించారు. విజయవాడ నుంచి ప్రత్యేక రైలులో వచ్చిన ఆయనకు పలువురు అధికారులు ఘనస్వాగతం పలికారు. గత రెండు నెలలుగా జియం పర్యటనలో పలు శాఖల అధికారులు నిమగ్నమై రేయింబవళ్లు కార్యాలయాలను సుందరంగా తీర్చిదిద్దడంతో పాటు ఆయా కార్యాలయాలలో సిబ్బంది అప్రమత్తంగా వుండి జియం పర్యటన పూర్తి కావడంతో వారంతా ఊపిరిపీల్చుకున్నారు. జియంవెంట దక్షిణ మధ్య రైల్వే ఉన్నతాధికారులు, డివిజనల్ రైల్వే మేనేజర్ సువేంద్ర మోహన్, ఎడిఆర్‌యం శ్రీనివాసరావు వున్నారు.

## ఎమ్మెల్యే చెవిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన సిఎం జగన్

**తిరుపతిరూరల్, డిసెంబర్ 22 ప్రభాతవార్త:** చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కుటుంబాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్.జగన్మోహన్‌రెడ్డి పరామర్శించారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తండ్రి చెవిరెడ్డి సుబ్రమణ్యంరెడ్డి (మణిరెడ్డి) ఈనెల 19 రాత్రి మృతి చెందిన విషయం తెల్సిందే. గురువారం సాయంత్రం తుమ్మలగుంటకు చేరుకున్న ముఖ్యమంత్రి ఎమ్మెల్యే చెవిరెడ్డి తండ్రి సుబ్రమణ్యంరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులుఅర్పించారు. అనంతరం చెవిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి, తల్లి నాగరత్నమ్మను ఓదార్చారు.

## దేశంలో గవర్నర్ల వ్యవస్థ దుర్వినియోగమవుతోంది: సిపిఐ రామకృష్ణ



**విజయవాడ,డిసెంబరు22,ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో ఫెడరల్ వ్యవస్థను భారతీయ జనతాపార్టీ నాశనం చేస్తోందని,గవర్నర్ వ్యవస్థ దుర్వినియోగమవుతోందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎంఎల్ఏ కె.రామకృష్ణఆరోపించారు.రాష్ట్ర ప్రభుత్వానికి ఎంత అప్పుఉందో శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు.గురువారం ఆయన ఇక్కడి మీడియాతో మాట్లాడుతూ గవర్నర్ వ్యవస్థ రద్దు కోసం ఈ నెల 29న దేశ వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఇందులో భాగంగా విజయవాడలోని రాజ్‌భవన్ దగ్గర పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపడతామన్నారు.సిబిఐ, ఇడి బ్లాక్ మెయిలింగ్ సంస్థలుగా మారాయన్నారు. ఎన్ని తప్పులు చేసినా భారతీయ జనతాపార్టీలో ఉంటే ఎటువంటి ఈడీ దాడులు ఉండవన్నారు.రాష్ట్రంలో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఆర్బీకు సెంటర్లలో రైతులకు సంచులు ఇచ్చే గతి లేదని ఏద్దేవా చేసారు. సిఎం జగన్ వచ్చే ఎన్నికల్లో 175 సీట్ల కోసమే ఆలోచన చేస్తున్నారన్నారు.సీఎం జగన్ గడప,గడపకు కాదు పొలాలకు వెళ్లాలని రామకృష్ణ సూచించారు.27,28 తేదిల్లో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సమావేశాల్లో రాష్ట్ర రైతుల కోసం పలు తీర్మానాలు చేస్తామన్నారు.రైతు ఆత్మహత్యలపై ప్రభుత్వం ఏ మాత్రం స్పందించలేదన్నారు సీఎం జగన్ తాడేపల్లిలోని తన గృహం నుంచి బయటకు రావాలనా న్నరు. ఆక్వా రైతులు క్రాప్ హాలిడే ప్రకటించే స్దితికి వచ్చారన్నారు.కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు జీతాలు ఇవ్వలేక పోతున్నాయని కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ వ్యాఖ్యానించారన్నారు.ఈ మాటలు ఏపీ ప్రభుత్వాన్ని ఉద్దేశించేనని అర్థం చేసుకోవాలన్నారు.ఏపీ ప్రభుత్వం ఇష్టం వచ్చినట్లు అప్పులు చేస్తోందన్నారు.ఎందుకు ఈ అప్పులు చేస్తోంది వివరించాల్సి ఉందన్నారు.

## రాష్ట్రం మీదుగా నర్సాపూర్-యశ్వంతపూర్-నర్సాపూర్‌ల మధ్య ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, డిసెంబరు 22 ప్రభాతవార్త:** క్రిస్టమస్ పండుగను పురస్కరించుకుని ప్రయాణికుల సౌకర్యార్థం దక్షిణ మధ్య రైల్వేప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. నరన్సాపూర్ 3:10 గంటలకు నర్సాపూర్ నుంచి బయల్దేరి, పాలకొల్లు 3:40/42, భీమవరం టౌన్ సాయంత్రం 4:00/02, ఆకివీడు 4:25/27, కైకలూరు 4:45/47, గుడివాడ 05:38/40, విజయవాడ 6:55/7:05, గుంటూరు 07:50/55, నరసరావు పేట రాత్రి 8:40/41, దొనకొండ 9:37/38, గిద్దలూరు 10:59/11:00 , నంద్యాల 1:15/20, ద్రోణాచలం (డోన్) తెల్లవారు జామున 4:45/50, అనంతపురం 6:33/35, ధర్మవరం 7:18/20, పెనుకొండ 8:10/11, హిందూపురం 8:40/42, యలహంక 10:04/06, యశ్వంతపూర్‌కు సోమవారం ఉదయం 10:50 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో యశ్వంతపూర్ నుంచి నర్సాపూర్ వెళ్లే నెంబర్ 07688 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 26న సోమవారం మధ్యాహ్నం 3:50 గంటలకు యశ్వంతపూర్ నుంచి బయల్దేరి, యలహంక 4:06/08, హిందూపురం 05:20/22, పెనుకొండ 05:40/41, ధర్మవరం 06:33/35, అనంతపురం 7:00/02, ద్రోణాచలం (డోన్) రాత్రి 8:55/9:00, నంద్యాల 10:25/30, గిద్దలూరు 11:29/30, మార్కాపురం అర్ధరాత్రి 12:20/21, దొనకొండ 12:45/46, నరసరావుపేట 1:39/40, గుంటూరు 3:35/40, విజయవాడ తెల్లవారు జామున 4:50/5:00, గుడివాడ 05:48/50, కైకలూరు 6:20/22, ఆకివీడు 06:43/45, భీమవరం టౌన్ 07:05/07, పాలకొల్లు 07:37/39, నర్సాపూర్‌కు మంగళవారం ఉదయం 8:30 గంటలకు చేరుకుంటుంది.

వార్త

నిజమైన స్నేహితుడు చక్కటి ఆరోగ్యం వంటివాడు. ఆరోగ్యాన్ని కోల్పోతే కాని, దాని విలువ మనకు తెలిసిరాదు.

–చార్లెస్ కాలెబ్ కాల్టన్

# పంపిణీ వ్యవస్థను కాపాడండి!

రోజామొక్కకు ముళ్లు, మొగ్గలు రెండూ ఉంటాయి. ముల్లు గుచ్చుకున్నప్పుడు నొప్పి కలుగుతుంది. మొగ్గలు లభ్యమైనప్పుడు ముఖం వికసిస్తుంది.ఈ వికార వికాసాలు ఆయా వ్యక్తుల మనోభావాలపై ఆధారపడి ఉంటాయి. అలాగే ప్రతి పనికి ఎన్నో కోణాలు ఉంటాయి. ప్రతిమాటకు ఎన్నో అర్థాలుఉంటాయి. పాలకులు చేసే చట్టాలకు, పెట్టే నిబంధనలవల్ల లాభపడేవారు ఎందరో ఉంటారు. నష్టపోయేవారు ఉంటారు. విశాల హృదయంతో చూడగలిగితే కొంతవరకైనా వాస్తవాలకు దగ్గరగా పోగలుగుతాం.ప్రజాసంక్షేమం కోసం ఎన్నోచట్టాలు చేసినా,మరెన్నో కార్యక్రమాలు చేపట్టినా ఇంకెన్ని ప్రాజెక్టుల నిర్మాణానికి శ్రీకారంచుట్టినా అందులో మంచి,చెడు రెండూఉంటాయి. తెలుగు రాష్ట్రాల్లో పెద్దఎత్తున నిర్మించిన, నిర్మితమవుతున్న నీటి ప్రాజెక్టుల విషయం పరిశీలించినా ఈ వాస్తవాలు వెలుగుచూస్తాయి. లక్షలాది ఎకరాల బీడుభూములకు నీరు అందించి సస్యశ్యామలం చేసే బృహత్తర పథకాలు ఇవి. అందులో మరోవాదనకు తావు లేదు. ఇదే సమయంలో వేలాది కుటుంబాలు ముంపునకు గురై ఉన్నఊరిని వదిలిపోవాల్సి రావచ్చు. మరొకపక్క వందలాది కోట్ల రూపాయల ప్రజాధనం దళారుల జేబుల్లోకి పోవచ్చు. ఎక్కడ అభివృద్ధి ఉంటుందో అక్కడ ఏదో ఒక రూపంలో అవినీతి కూడా చేరుకుంటుంది. అయితే అభివృద్ధి ముందుకు గుంజుతుంటే అవినీతి వెనక్కి లాగుతుంటుంది. ప్రతి పథకంలోనూ ఇవన్నీ చోటు చేసుకుంటూనే ఉంటాయి. సంక్షేమ పథకాల్లో అత్యంత ప్రధానమైంది, కీలకమైంది బియ్యంపథకాన్ని పేర్కొనవచ్చు. ఈ పథకం లో యేటాకోట్లాది రూపాయల ప్రజాధనం దుర్వినియోగం అవుతున్నమాట వాస్తవమే. కొన్ని ప్రాంతాల్లో దళారులకు మరికొందరి రైస్‌మిల్లర్లకు డీలర్లకు కల్పతరువుగా మారిన సంగతి కూడా నిజమే. కానీ అదే సమయంలో అర్ధాకలితో అల్లాడుతున్న కోట్లాది మంది నిరుపేదల ఆకలి తీర్చుతున్న విషయం కూడా కాదనలేని వాస్తవం.అందుకే ఏ ప్రాజెక్టు నిర్మాణమైనా, ఏ సంక్షేమ పథకాలు అయినా ఏమేరకు ఉపయోగపడతాయి? ఎందరు లాభపడతారు? మరెందరు నష్టపోతారు? తదితర అంశాలను బేరీజు వేసుకొని పాలకులు అడుగులు వేయాలి. అంతేకాని పథకంలో లొసుగులు ఉన్నాయని, వాటిని సరిదిద్దే శక్తి తమకు లేదని, తమ చేతకాని తనాన్ని చాటిచెప్పుతూ నిర్ణయాలు తీసుకుంటే ప్రజాసంక్షేమానికే ముప్పు వస్తుంది. ప్రజాపంపిణీ వ్యవస్థకు సుదీర్ఘ చరిత్రఉంది. దారిద్ర్యరేఖకు దిగువ ఉండి ఆకలితో అలమటిస్తున్న పేదలకు కొంతలో కొంత సహకారం అందించి ఆదుకునే పవిత్ర ఆశయంతో ఈ వ్యవస్థను ప్రవేశపెట్టారు. కానీ మితిమీరిన రాజకీయ జోక్యం, అవినీతి, ఆశ్రితపక్షపాతం, దళారుల ఆధిపత్యంతో పేదలతోపాటు ఎంతో మంది పెద్దలకు ఈ వ్యవస్థ కల్పతరువుగా మారిందనే ఆరోపణల్లో వాస్తవాలు లేవని చెప్పలేం. ఈ వ్యవస్థను రాజకీయ ప్రయోజనాలకు ముఖ్యంగా ఓటర్లను ఆకర్షించేందుకు అడుగులు వేయడం ఆరంభమైనప్పటి నుంచి ఈ పరిస్థితులు దాపురించాయి. యేడాదియేడాదికి పెరుగుతున్న కార్డుల సంఖ్య చూస్తే దేశం పేదరికంలో కూరుకుపోతుందనే అనుమానాలు కలగకతప్పవు.కానీ మరొకపక్క గ్రామీణాభివృద్ధి సంస్థతో పాటు మరికొన్ని ప్రభుత్వరంగ సంస్థలు వెచ్చిస్తున్న నిధులు, చేపడుతున్న కార్యక్రమాలు దేశం నుంచి దారిద్ర్యాన్ని పారద్రోలుతున్నట్లు స్పష్టం అవుతున్నది. ఈ మేరకు ఆయా శాఖలు కూడా అధికారికంగానే ప్రకటిస్తున్నాయి. కానీ ప్రజాపంపిణీ వ్యవస్థలో పెరుగుతున్న నిరుపేదల తెల్లరేషన్ కార్డుల సంఖ్య చూస్తే విస్తుపోవాల్సి వస్తుంది. రెండూ ప్రభుత్వరంగ సంస్థలే. ఇందులో ఏదినిజమనేది అందరికి తెలిసిందే. సామాన్య ప్రజలకు నిత్యం అవసరం అయ్యే సరుకుల కొరత ఏర్పడినప్పుడు ఒక పద్ధతి ప్రకారం కొంతమేరకైనా సరుకులు అందించేందుకు ప్రభుత్వం ఒక వ్యవస్థను ఏర్పాటు చేసింది. కాలక్రమేణా అదే ప్రజాపంపిణీ వ్యవస్థగా రేషనింగ్ పద్ధతిగా మారింది.స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత నిత్యావసర వస్తువుల కొరత ఏర్పడినప్పుడు రేషనింగ్ విధానం అమలు పరుస్తూనే ఉన్నారు. దేశంలో టీ,కాఫీ, స్వీట్లు వాడకం పెరగడంతో చక్కెరకు డిమాండ్ రావడంతో దాన్ని కూడా రేషనింగ్‌లో చేర్చారు. అలాగే ధరలను అదుపులోఉంచేందుకు మరొకపక్క ఉత్పత్తి దారునికి గిట్టుబాటు ధర ఉండేలా చూసేందుకు 1965లో భారత ఆహార సంస్థ (ఎఫ్‌సిఐ)ను స్థాపించారు.అటు ఉత్పత్తిదారుడు నష్టపోకుండా, ఇటు వినియోగదారుడిపై భారం పడకుండా కీలకబాధ్యతను ఎఫ్‌సిఐపై ఉంచారు. కానీ ఆ వ్యవస్థలు కూడా రానురాను నిర్వీర్యమైపోతున్నాయి. పేదలకు అందాల్సిన బియ్యం పక్కదారి పడుతున్నాయి. తెలుగు రాష్ట్రాల నుంచి పొరుగునున్న మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, కర్ణాటక, తదితర రాష్ట్రాలకు సబ్సిడీ బియ్యం తరలిపోతున్నది. అప్పుడప్పుడు పట్టుబడుతున్నా, కేసులు నమోదును చేస్తున్నా ఈ తరలింపు ఏమాత్రం ఆగడంలేదు. అసలు సన్నబియ్యం అనేది నిరుపేదలకు అందని ద్రాక్ష పండుగా తయారైంది. సన్నబియ్యం సరఫరా చేయాలనే ప్రభుత్వ ఆదేశాలు అమలు కావడం లేదు. దీంతో ప్రజాపంపిణీ వ్యవస్థద్వారా సరఫరా అవుతున్న దొడ్డుబియ్యం ఐదు, పదిరూపాయలకు కిలో లెక్కన తిరిగి అమ్ముకుంటున్నారు. అవే బియ్యం మళ్లీ రీసైక్లింగ్ అవుతున్నాయనే ఆరోపణలను కూడా కొట్టివేయలేం. ఇప్పటికైనా పాలకులు ఈ ప్రజాపంపిణీ వ్యవస్థపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ముఖ్యంగా సన్నబియ్యం పేదలకు అందించగలిగితే ఈ పథకానికి అర్థంపరమార్థం ఉంటుంది.

పాశ్చాత్య మేధావులు అన్నీ కాగలిగారు, మానవులు మాత్రం కాలేకపోయారు.




దాశరథి రంగాచార్య

ఇది లేదని బాధలేనివాడు యోగి, ఎంతున్నా తృప్తి పడనివాడు భోగి.



అమ్మ

## ప్రజావాక్కు



### మాతృభాషకు పట్టాభిషేకం

మన పక్క రాష్ట్రాలు తమ మాతృభాషకు విలువనిస్తూ అమ్మభాషను రక్షించుకుంటుంటే, మన తెలుగు రాష్ట్రాలు మాత్రం ఆంగ్లభాషవైపు పరుగులుతీస్తూ తెలుగుభాషను నిర్లక్ష్యం చేస్తున్నాయి.ఆంగ్ల భాష అవసరమే కాని, మాతృభాషను వెనక్కి నెట్టేయడంఅన్యాయం.ఆంగ్లభాషను నేర్చుకోవడంఅంటే మాతృభాషనునిర్లక్ష్యం చేయడంకాదు. ఆంగ్లభాష అవసరం అన్నంత మాత్రాన మాతృభాషను విస్మరించడం కాదు. మాతృభాషకు దూరమైతే మన మూలాలను మర్చిపోయినవాళ్లమవుతాం. మాతృభాషను వదిలేయడం అంటే వేలసంవత్సరాల విజ్ఞానాన్ని వదిలేసినట్లే.అందుకే మన తెలుగుభాషను చెక్కు చెదరకుండాసుభిక్షంగా ఉండేటట్లు చూసుకోవాల్సిన బాధ్యతమనదే. ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రభుత్వసంస్థలలోనూ మాతృ భాషలోచదువుకున్న విద్యార్థులకు ఉపాధిఅవకాశాలుకల్పిస్తే, విద్యార్థులకు మాతృభాష పట్ల మక్కువ ఏర్పడుతుంది. ఇలా జరగాలంటే రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు రావాలి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### ఎంప్లాయి ఫ్రెండ్లీ

రెండువేల పంతొమ్మిదిలో అధికారం చేపట్టాక ముఖ్యమంత్రితొలిసారి సచివాలయ సందర్శన సందర్భాన తమది'ఎంప్లాయి ఫ్రెండ్లీ' ప్రభుత్వమని ప్రకటించారు. అయితే పోనుపోను ఉద్యోగుల ఎడల సర్కారు ధోరణి 'స్నేహపూర్వకం'నుంచిదూరం జరిగిందనడానికి మూడున్నరేళ్లలో ఎన్నో ఉదంతాలు కనిపిస్తున్నాయి. నెలలో మూడవ వారంలో కూడా అందరికీ జీతాలు, పింఛన్లు పడే పరిస్థితి లేదు. కాంట్రాక్టు, ఔట్‌సోర్స్ సిబ్బందికి చాలా విభాగాల్లో నెలల తరబడి వేతనాలు పెండింగ్ ఉంటున్నాయి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### కాలదోషం పట్టిన దిశ చట్టం?

రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, అఘాయిత్యాలు సమర్థవంతంగా అరికట్టడానికి 2019లో దిశ చట్టాన్ని రాష్ట్ర అసెంబ్లీలో ఆమోదించి కేంద్రానికి పంపించారు. ఆ చట్టంలో అనేక లోపాలు కేంద్ర న్యాయశాఖ గుర్తించి లోపాలు సరిచేసి బిల్లును మరోసారి పంపించమన్నారు. ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం రెండున్నర సంవత్సరాలు గడిచినా ఆ బిల్లు చట్టంగా తీసుకురావడానికి ఎటువంటి ప్రయత్నం చేయలేదన్నట్లు అవగతం అవుతుంది. పాలకుల మాటలు, ప్రగల్భాలు తప్పితే ఆచరణలో, మహిళలకు రక్షణ కల్పించడంలో పూర్తిగా వైఫల్యం చెందారు అని చెప్పడానికి దిశ చట్టం ఓ ఉదాహరణ.

-జి.భారతీదేవి, ఏలూరు

### కౌలు రైతుకు రైతుబంధు ఇవ్వాలి

అన్నదాతలకు రైతుబంధు,బీమా అందిస్తూ తెలంగాణ సర్కారు దేశంలోఆదర్శంగా నిలుస్తోంది.బంధుబీమాతో రైతాంగ సంక్షేమానికి,వ్యవసాయ ప్రగతికి సిఎంకెసిఆర్ బాటలు వేస్తున్నారు. ఈరైతుబంధును కౌలురైతులకు వర్తింపచేయకపోవడం మాత్రం బాధాకరం.వీళ్లందరికి బంధు, బీమా సైతం అందించేలా ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలి. అసలు రైతుల మాదిరిగానే వీరూ పెట్టుబడి పెట్టి, కౌలు చెల్లిస్తూ సాగు చేస్తున్నారు. దిగుబడిలో లాభనష్టాలు భరిస్తున్నారు. రెండు విధాల వ్యయం వెచ్చిస్తున్నాపెట్టుబడి సాయానికి నోచుకోవడంలేదు. సామాన్య, పెద్ద రైతులు మాత్రం కేవలం పెట్టుబడితో మాత్రమే వ్యవసాయం చేస్తూ వేలల్లో బంధుసొమ్ము పొందుతున్నారు. ఎనిమిది ఎకరాలకుపైగా భూమి ఉన్న వారిని రైతుబంధు నుంచి పూర్తిగా తొలగించాలి. వాళ్లస్థానంలో కౌలు రైతులను నూతనంగా చేర్చి పథకం వర్తింపచేయాలి.

-తలారి గణేష్, వెల్లంకి, యాదాద్రిజిల్లా

### పాల ధరలు తగ్గేదెలా?

అమూల్ రాకతో రాష్ట్రానికి మేలు జరిగినట్లు మంత్రి విశ్లేషణ హాస్యాస్పదంగా ఉంది. రాష్ట్రాల్లో సహకార డైరీలకు ప్రభుత్వం తోడ్పాటు అందించవల్సిందిపోయి పరాయి రాష్ట్రానికి చెందిన అమూల్‌కు రాష్ట్రసహకార డైరీలఆస్తులు అప్పచెప్పడం దుర్మార్గం.పాడి రైతులకు చేసిన వాగ్దానం విస్మరించి అమూల్ రాకతో రైతులకు లాభం చేకూరినట్లు తప్పుడు వాదన చేయడం సిగ్గుచేటు.అటు వినియోగదారులకు కూడా ఒనగూరిన ప్రయోజనం శూన్యం. గత మూడు సంవత్సరాల్లో రాష్ట్రంలో పాల ధరలు ముప్పైశాతంపెరిగాయి.ప్రభుత్వ యాంత్రాంగంఅంతా అమూల్ సేవలో తరించడం, పాలకులు సమర్థించుకోవడం సిగ్గుచేటు. ఇంతవరకు రాష్ట్రంలో అమూల్ పెట్టుబడి చిల్లిగవ్వలేదు. అయిదు వందల కోట్లు పెట్టుబడి పెట్టడానికి ముందుకు వచ్చిందని మంత్రి అబద్దాలు చెప్పడం తగదు.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### వీరిలో మార్పు రాదా!

కాంగ్రెస్‌పార్టీలో సీనియర్లుగా చెలామణి అవుతున్న నాయకులు చాలా మంది ఉన్నారు. వీరి నాయకత్వంలోనే 2014,2018 ఎన్నికలను ఎదుర్కొంది కాంగ్రెస్‌పార్టీ. రెండు సార్లూ పార్టీతో పాటుపోటీ చేసిన సీనియర్లూ ఓటమి పాలయ్యారు. ఆ తర్వాత జరిగిన కొన్ని ఎన్నికల్లోను పార్టీఓడిపోయింది. ఏ ఎన్నికల్లోనూ పార్టీని గెలిపించలేకపోయిన సీనియర్ నాయకులు 2023 ఎన్నికల్లోనూ పార్టీ ఓడిపోయే పరిస్థితులను సృష్టిస్తున్నారు.

-మిథునం, హైదరాబాద్

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# రైతన్నలకు గిట్టుబాటు ధర లభించేనా?

**ఇతర రంగాలు పుంజుకున్నంతగా వ్యవసాయ రంగం పుంజుకోకపోవడం ఆందోళన కలిగించే అంశం. అధిక మొత్తంలో పండిన పంటను రైతులు నిలువ చేయడానికి అనుకూలంగా గిడ్డంగులు లేనందున, ఒకవేళ ఉన్నా వాటి రోజువారీ నిర్వహణ ఖర్చులు వ్యయ ప్రయాసలతో కూడుకున్నవి కాబట్టి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలే ధాన్యం కొనుగోలు చేయాలి. రైతులు పండించిన తమ పంటలను అమ్ముడానికి ముందు కనీస మద్దతు ధర హామీ లభించినట్లయితే నష్టానికి అమ్ముకోవలసిన అవసరం ఉండదు. వ్యవసాయం అనేది రైతు కష్టంగా భావించకుండా ఇష్టంతో చేసే పరిస్థితులు ప్రభుత్వాలు కల్పించినప్పుడు మాత్రమే ప్రకృతి వైపరీత్యాలు ఎదురైనా కూడా అప్పు చేసైనా సరే వ్యవసాయం కొనసాగిస్తూ, ఆర్థికంగా లాభ సాటిగా లేకున్నా ప్రజలందరికీ ఆహారాన్నందిస్తూ తాను కూడా తిండికి లోటు లేకుండా జీవించగలుగుతాడు.**

నరేందర్ రాచమల్ల

వ్యవసాయం చరిత్ర మానవ చరిత్రలోనే అతిపెద్ద అంశం. ప్రపంచవ్యాప్తంగా సామాజిక, ఆర్థిక ప్రగతిలో వ్యవసాయ అభివృద్ధి ఒక కీలకమైన అంశం కూడా. మన భారతదేశం వ్యవసాయాధారిత దేశం. భారత ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయ రంగం కీలక పాత్ర పోషిస్తోంది. ఒక విధంగా చెప్పాలంటే వ్యవసాయం లేకపోతే మానవ మనుగడ లేనేలేదు. అయితే గత చరిత్రను ఆధారంగా చేసుకొని, మన పూర్వీకుల అనుభవాలను నెమరవేసుకుంటూ ఆనందంగా జీవితం గడపడానికి ఉత్సవాలను చేసుకోవడం పరంపరగా కొనసాగుతూవస్తోంది. మన సంప్రదాయాలను, సంస్కృతిని కాపాడుకునేందుకే ఈ పండగలు జరుపుకుంటాం. సాధారణంగా ఏదైన ఒక దినోత్సవాన్ని జరుపుకునేటప్పుడు ప్రత్యేకంగా వాళ్ల కోసం ఆలోచించి మన బాధ్యతను గుర్తు చేసుకోవడం పరిపాటి. నేల తల్లిని నమ్ముకొని పలు రకాల ప్రతికూల పరిస్థితులను తట్టుకుంటూ ఆరుగాలం శ్రమించి పంటలు పడించి దేశ ఆర్థిక వ్యవస్థలో కీలకపాత్ర పోషించే రైతులందరికి ప్రతి ఒక్కరు రుణపడి ఉండాల్సిన సందర్భం. ఎందుకంటే రైతులే దేశ సంపదకు వెన్నెముక కాబట్టి. మనదేశ జనాభాలో 50 శాతం పైగా వ్యవసాయ రంగం మీద ఆధారపడి జీవిస్తున్నారు. ఒకానొక సమయంలో ఇంతటి కీలకమైన వ్యవసాయరంగం సంక్షోభంలో ఉండి వ్యవసాయం రైతన్నకు గిట్టుబాటు కాకపోవడం, రుతుపవన ఆధారిత దేశమైన మన భారతదేశంలో తొలిదశలో నిర్మించిన ప్రాజెక్టులు రైతులకు మేలు చేసినా నదులపై పెరిగిన ఆనకట్టలు, తగ్గిన నదీజలాల ప్రభావంతో రైతాంగం నీటి చుక్కలకోసం ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొనడం, ఒకటి,రెండు సంవత్సరాలు వరుసగా ప్రతికూల పరిస్థితులు ఎదురైతే రైతు కోలుకోని సందర్భం. ఆరుగాలం శ్రమించి పండించిన పంట సరిగా చేతికందక, అందిన పంటకు గిట్టుబాటు ధర లభించక, విద్యార్హతలు అంతగా లేని అమాయకత్వంతో నిండిన రైతులకు తమ డిమాండ్లను తెలియచెప్పే మార్గం కూడా తెలియని రైతన్నలను సంఘటిత పరిచి వారి తరపున నిలబడి జీవితకాలమంతా రైతు సమస్యలు, వ్యవసాయరంగ ఇబ్బందుల గురించి ఆలోచించి, రైతుల కోసం ప్రత్యేక ఉద్యమాలు నిర్మించి రైతుల మద్దతుతో సొంతంగా రాజకీయ పార్టీని ప్రారంభించి ఉత్తరప్రదేశ్‌లో శక్తివంతమైన నాయకుడిగా ఎదిగిన వ్యక్తి చౌదరి చరణ్‌సింగ్. 1977లో జనతాపార్టీ విజయంలో చరణ్‌సింగ్ పాత్ర చాలాకీలకం. దేశానికి ఉప ప్రధానిగా, ఆ తరువాత ఆరు నెలలపాటు ప్రధానిగా పనిచేసిన వీరు వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తూ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన ఒకే ఒక బడ్జెట్. కాగా అది రైతుల కలల బడ్జెట్‌గా నిలిచిపోయింది. వ్యవసాయరంగానికి పెద్దపీట వేసిన బడ్జెట్ అది. మన దేశంలో రైతులకు కూడా ఒక ప్రత్యేక దినోత్సవం కావాలనుకున్నప్పుడు చౌదరి చరణ్‌సింగ్ అందుకు తగిన వ్యక్తి అని అప్పుడున్న కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో ప్రతి సంవత్సరం డిసెంబరు 23 కిసాన్ దివస్‌గా జరుపుకుంటున్నాం. చరణ్‌సింగ్ 1987 మే 29న మరణించగా ఆయన సమాధికి 'కిసాన్ ఘాట్' అని నామకరణం గావించారు.దేశ సామాజిక, ఆర్థిక, అభివృద్ధిలో రైతులు పోషిస్తున్న పాత్ర గురించి ప్రజలందరికి తెలియచేయడమే రైతు దినోత్సవ ముఖ్య ఉద్దేశ్యం. రైతులకు వ్యవసాయంపై అవగాహన పెంచడం వ్యవసాయరంగంలో వస్తున్న నూతన విధానాలను



జాతీయ రైతు దినోత్సవం

తెలియచేయడం, తక్కువ పెట్టుబడులతో అధిక ఉత్పత్తిని సాధించేందుకు రూపొందించిన వైజ్ఞానిక వ్యవసాయం గురించి ప్రచారం చేయడం ముఖ్యమైన లక్ష్యంగా రైతులకు విస్తృత సేవలను అందించాల్సిన అవసరం మన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై ఉంది. రైతులకు అందించే రుణాలు, వ్యవసాయ ఉత్పత్తులు నిల్వ చేసే విధానం, వాటిని మార్కెటింగ్ చేసుకునే మెరుగైన మార్గాల మీద రైతులకు అవగాహన పెంపొందించడంతోపాటుగా సహకార వ్యవసాయ రంగం అవశ్యకతను కూడా తెలియచేయాల్సిన అవసరం ఉంది. హరిత విప్లవం వలన వ్యవసాయ ఉత్పత్తి పెరిగినప్పటికీ ఉత్పత్తుల్లో నాణ్యత తగ్గిపోయి వ్యవసాయానికి పెట్టుబడులు భారమైపోవడం, రుతుపవనాలు గతి తప్పడం,ప్రకృతిలో తరుచుగా సంభవిస్తుండే తుఫానులు, వర్షాభావ పరిస్థితులు, సాంప్రదాయ వ్యవసాయ విధానం, సహజ ఎరువులను వదిలి రసాయన ఎరువుల వినియోగానికి ప్రాముఖ్యతను ఇవ్వడంతో వ్యవసాయం గాడి తప్పినట్లయింది. మళ్లీ గాడిలో పడాలంటే వ్యవసాయరంగంలో ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పులను గమనించి వాటిని మన రైతులకు అవసరమయ్యే విధంగా అమలు చేసే పథకాలకు రూపకల్పన చేయాల్సి ఉంది. ఇటువంటి అవసరాలను ప్రభుత్వానికి, ప్రభుత్వరంగ సంస్థలు, అధికార యంత్రాంగానికి గుర్తు చేసేందుకు రైతన్నల సేవలకు పునరంకితం అయ్యేందుకు ఈ రైతుల దినోత్సవం ఉపయోగపడుతుంది. రైతులకు అందించే రుణాలు, వ్యవసాయ ఉత్పత్తులు, నిలువ చేసే విధానం, పంటను మార్కెటింగ్ చేసే విధానంపై రైతులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలపై ఉంది. సహకార వ్యవసాయ రంగం అవశ్యకతను తెలియచేస్తూ రైతులందరూ ఒక వేదిక మీదికివచ్చి తన సమస్యలను చర్చించుకొని తమ డిమాండ్లను తెలియచేయడానికి ఇది ఒక అవకాశం. ప్రపంచవ్యాప్తంగా వ్యవసాయఉత్పత్తిలో మన భారతదేశం తొలి ఐదుస్థానాల్లో ఉంటుంది. వ్యవసాయం దానితోపాటు ముడిపడి ఉన్న చేపలపెంపకం, అడవుల పెంపకంవంటివి కలిపి భారతదేశ జిడిపి 16.6శాతం అందిస్తున్నాయి. పనిచేసే వయసులో ఉన్నవారిలో 60శాతం వ్యవసాయం మీదే ఆధారపడుతున్నారు. అయినా క్రమంగా దేశ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయం పాత్ర తగ్గుతూ ఉంది. ఇతర రంగాలు పుంజుకున్నంతగా వ్యవసాయ రంగం పుంజుకోకపోవడం ఆందోళన కలిగించే అంశం. అధిక మొత్తంలో పండిన పంటను రైతులు నిలువ చేయడానికి అనుకూలంగా గిడ్డంగులు లేనందున, ఒకవేళ ఉన్నా వాటి రోజువారీ నిర్వహణ ఖర్చులు వ్యయ ప్రయాసలతో కూడుకున్నవి కాబట్టి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలే ధాన్యం కొనుగోలు చేయాలి. రైతులు పండించిన తమ పంటలను అమ్మడానికి ముందు కనీస మద్దతు ధర హామీ లభించినట్లయితే నష్టానికి అమ్ముకోవలసిన అవసరం ఉండదు. వ్యవసాయం అనేది రైతు కష్టంగా భావించకుండా ఇష్టంతో చేసే పరిస్థితులు ప్రభుత్వాలు కల్పించినప్పుడు మాత్రమే ప్రకృతి వైపరీత్యాలు ఎదురైనా కూడా అప్పు చేసైనా సరే వ్యవసాయం కొనసాగిస్తూ, ఆర్థికంగా లాభ సాటిగా లేకున్నా ప్రజలందరికీ ఆహారాన్నందిస్తూ తాను కూడా తిండికి లోటు లేకుండా జీవించగలుగుతాడు. చైనా అమెరికాలో కంటే మనదేశంలోనే ఎక్కువ విస్తీర్ణంలో పంటలు పండే భూమి ఉంది. రైతుల సంక్షేమం విషయంలో మాత్రం ప్రపంచ దేశాలతో పోల్చినప్పుడు మనదేశం వెనుకబడి ఉండకుండా స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను చట్టబద్ధతతో అమలు చేసి రైతులకు మేలు జరిగేలా చూడాలి. ఇప్పటికి మనదేశంలో 23రకాల పంటలకే కనీసమద్దతు ధర లభిస్తోంది. అలా కాకుండా దేశంలో పండించే ప్రతి పంటకు స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం కనీస మద్దతు ధర ప్రకటించి మన ప్రభుత్వాలు రైతన్నకు భరోసాను ఇవ్వాల్సిన అవసరం ఉంది. ●

# ఇంకా జ్ఞానోదయం కాని పాకిస్థాన్!

కనుమ ఎల్లారెడ్డి

పాకిస్థాన్‌కు భారత్‌తో పోరు సల్పాలని చాలా ఉబలాటంగా ఉన్నట్లు ఉంది. ఇప్పటికే భారత్‌తో పలుమార్లు చావు దెబ్బతిన్నా పాక్‌కు జ్ఞానోదయం కాలేదు. ఉగ్రదేశమని పలు దేశాలు నిందిస్తున్నా అవేమీ పట్టించుకోకుండా ఇష్టం వచ్చినట్లు భారత్‌పై ఆవాకు చెవాకులు పెడుతోంది. ఇటీవలే భారత ప్రధాని పై పాక్ విదేశాంగ మంత్రి భిలావల్ భుట్టో జర్దారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దానికి తగ్గట్టుగా ఆ దేశ మంత్రి హాజియా మారి భారత్‌తో అణు యుద్ధానికి సిద్ధమని భారత్ అందుకు సిద్ధంగా ఉండాలని ఓపనికి మాలిన హెచ్చరికచేసింది. అసలు పాక్‌కు బుద్ధి,జ్ఞానం ఉందా! అనిపిస్తోంది.అణు యుద్ధం అంటే పాక్ ఏమనుకుంటుందో అర్థం కావడం లేదు. యుద్ధం అంటే అది పసిపిల్లలు ఆడుకునే ఆట అనుకుంటున్నారు కాబోలు. భారత్‌తో యుద్ధానికి అంత ఉబలాటమే ఉంటే రండి తేల్చుకుందాం అనే ధోరణిలో భారత్ కూడా స్పష్టమైన సమాధానం ఇవ్వాలి.అణుయుద్ధం సంభవిస్తే భూమి మీద ఏ జీవరాశి మనుగడ సాధించలేదు. ప్రస్తుత యుగం యుద్ధాలది కాదు. శాంతికి బాటలు వేయాలి.శాంతితో దేశాలు ముందుకు నడవాలి. శాంతితో లక్ష్యం సాధించాలి అనే మిషతో భారత్ ఉంది. భారత్ ఎప్పుడూ పాక్ మాదిరి రెచ్చగొట్టే ధోరణిలో మాట్లాడదు.భారత్ చేతిలో చావుదెబ్బలు తిన్నా పాక్‌కు బుద్ధివచ్చినట్లు లేదు. వారు చేసిన వ్యాఖ్యలు మతి భ్రమించేవిగా ఉన్నాయి. భారత ప్రధానిని కసాయి అని సంబోధించడం సహించరానిది. ఒక దేశ ప్రధానిని అలా అనటం పాక్‌కు తగదు. దీనిపై వారిరువురు క్షమాపణలు చెప్పాల్సిందే. ఇప్పటికే రష్యా, ఉక్రెయిన్ యుద్ధం వల్ల ప్రపంచం ప్రమాదంలో పడింది.ఒకవైపు కొవిడ్‌తో యుద్ధం చేసి, ప్రపంచ దేశాలు ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న తరుణం పాక్ అహంకార పూరిత వ్యాఖ్యలు చేయడం సబబుగా లేదు. భారత్ ప్రధానిని ఒసామా బిన్‌లాడెన్‌తో పోల్చి వ్యాఖ్యలు చేయడం భారతీయులకు ఆగ్రహం తెప్పించింది. లాడెన్‌కు పాక్



ఆశ్రయం ఇచ్చింది నిజం కాదా! దానికి పాక్ భారీ మూల్యమే చెల్లించుకుందని జైశంకర్ వ్యాఖ్యానిస్తే, భారత్‌తో యుద్ధానికి మేము ఎల్లవేళలా సిద్ధమేనని భుట్టో, హాజియా వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. భారత్ దాడి చేస్తే ప్రతి దాడి తప్పదని ధీటుగా పాక్ ఎదుర్కొంటుందని హాజియా పేర్కొనడం చూస్తే భారత్ అందించే శాంతి పాక్‌కు చేదుగా అనిపించిదేమో! ఇప్పటికిప్పుడు పాక్, భారత్ యుద్ధం వస్తే విశ్వం చిత్రమే మారిపోతుంది. ఎందుకంటే రెండు దేశాలకు భయంకరమైన అణుబాంబులు ఉన్నాయి.ఇకవేళ అణుయుద్ధమే జరిగితే ఇరుదేశాలకు నష్టమే.మాకు చైనా, ఉత్తరకొరియా అండ ఉంటుంది అని పాక్ నమ్ముతోంది. ఆ దేశాల నుంచి భారీ ఆయుధాలు,మందుగుండు సామాగ్రి పాక్‌కు చేరవచ్చు. ఇక్కడ ఏ మాత్రం భయం, ఆందోళన చెందనవసరం లేదు. పాక్‌కు తగిన శాస్తి జరుగుతుంది. ఎన్నో అంతర్జాతీయ వేదికలపై పాక్ తెస్తున్న కశ్మీరు అంశం భారత్ తీవ్రంగా నిరసించింది. కశ్మీర్ విషయం చర్చల ద్వారానే సాధ్యం. అణు యుద్ధాలతో కాదు. అసలు అణు యుద్ధమే ఓ భయంకరమైన రూపం. మరి ఏమి ఆశించి భుట్టో, హాజియా ఈ ప్రకటన చేశారో అర్థం కావడం లేదు. ప్రపంచం ఇప్పుడు రష్యా, ఉక్రెయిన్ యుద్ధంతో ఎంతో నష్టపోయింది.ఇదిలా ఉంటే దక్షిణ ఆసియాలో ఉన్న రెండు పొరుగుదేశాలు.యుద్ధానికి కాలు దువ్వుతున్న సమయం.పాక్ రెచ్చగొట్టే సమయం మంచిదికాదు. ఈసారి యుద్ధమే వస్తే భారత్, పాక్‌ను నామరూపాలు లేకుండా చేస్తుంది. పాక్ చేసే వితండవాదం అలా ఉంది మరి, రెచ్చగొట్టే ధోరణులతో పాక్ మాట్లాడుతోంది. భారత్ ఎంత సంయమనం పాటిస్తున్నా పాక్ అది అలుసుగా చేసుకుని రెచ్చిపోతోంది. అనవసరమైన సొల్లు మాటలు మాట్లాడక, దేశాల మధ్య ఐక్యతా, సహకారం, అభివృద్ధి గురించి మాట్లాడితే మేలు. దానికి భారత్ సహాయ సహకారాలు అందిస్తుంది.విశ్వయవనికలో 'శాంతి దేశమని ఏ దేశానికి లేని పేరు భారత్ సొంతం' ఇప్పటికైనా కళ్లు తెరచి మాట్లాడండి. యుద్ధం అంటే ఆట కాదు. అది దేశాలను తొక్కేస్తుంది. పౌరుల చీదరింపులకు గురిస్తుంది. ●

# బహుముఖ ప్రజ్ఞాశాలి మన పివి



రమాప్రసాద్ ఆదిభట్ల

రాజకీయ వ్యవస్థల కంటే దేశం పెద్దదని నమ్మే దేశభక్తి గల రాజ నీతిజ్ఞుడు పి.వి నరసింహారావు అని కొనియాడేరు మాజీ రాష్ట్రపతి అబ్దుల్‌కాలం. భారత అణు కార్యక్రమానికి నిజమైన పితామహుడు పి.వి. 'ఢిల్లీకి ప్రభువైనా తల్లికి బిడ్డే' ఈ వాక్యం వినగానే టక్కున మాజీ ప్రధాని పివి గుర్తొస్తారు. ఈ వాక్యంలో పివి ముద్ర కనిపిస్తుంది. నిండైన వ్యక్తిత్వం, ఔచిత్యం, వృత్తిధర్మం పట్ల ఆయనకున్న నిబద్ధత, భాష మీద పట్టు, విలువల పట్ల ఉండే అభినివేశం, నమ్రత, మాటకారితనం, స్వచ్ఛమైన నిజాయితీ వగైరా గొప్ప లక్షణాలన్నీ పివిలో నిబిడీకృతమై ఉన్నాయి. పాములపర్తి వెంకట నరసింహారావు బహుభాషా కోవిదులు. రాజకీయ దురంధరుడు. స్వామిభక్తి పరాయణులు. తొణకని బెణకని లోతు మనిషి, స్థితప్రజ్ఞతకు మరో పేరు. నిరాడంబరుడు. నిగర్వి. తన బలాలు బలహీనతలు తెలిసిన మేధావి. తనకంటూ ఓ వర్గం లేకపోయినా, ఆ బలహీనతనే బలంగా చేసుకున్న నేత. వివాదరహితుడు. అధిష్టానం ఏ బాధ్యతను అప్పగిస్తే ఆ బాధ్యతను సమర్థవంతంగా చేసి చూపిన ప్రతిభాశీలి. అందుకే ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ ఇద్దరూ ఆయనకు అంతటి విలువను, గౌరవాన్ని ప్రాముఖ్యతను ఇచ్చేరు. 1991లో రాజీవ్ గాంధీ ఎన్నికల ప్రచారానికి హైదరాబాద్ వచ్చినప్పుడు పివి సాబ్‌ని రాష్ట్రపతిగా అత్యున్నత స్థానంలో చూడాలనేది నా కోరిక అని, పివి గారి పెద్ద అబ్బాయి రంగారావుతో, రాజీవ్ ఏకాంతంగా అన్నారని, అప్పటిలో పత్రికలలో వార్తలొచ్చాయి.పివి గారికి అధిష్టానం దగ్గర ఉన్న స్థాయికి, గౌరవానికి నిదర్శనంగా దీనిని చెప్పుకోవచ్చు. ఇందిరా రాజీవుల మరణానంతరం ఇటు కాంగ్రెస్ పార్టీ, అటుప్రభుత్వ బాధ్యతలను రెండింటినీ, సమర్థవంతంగా నిర్వహించడంలో, నిర్ణయాలు తీసుకోవడంలోనూ ఆయన నాయకత్వ పటిమ కనిపిస్తుంది. ఆయన సమర్థతకు ఉన్న మరో కోణం ద్యోతకమవుతుంది. వ్యూహాలు ఎత్తుగడలు వేయడంలో బహు నేర్పరి పివి. అందుకే అపర చాణక్యుడు అని అనేవారు పివిని. మైనార్టీ ప్రభుత్వాన్ని కూడా ఐదేళ్లు సమర్థవంతంగా నడిపిన ప్రతిభావంతుడు. దివాలా తీసిన ఆర్థిక వ్యవస్థను సంస్కరణల పథంతో గాడినపెట్టి, భారత్‌ను అభివృద్ధిపథంలో నిలపడంలో పివిని చారిత్రక విజయుడుగా చెప్పవచ్చు. ఈవిషయంలో దేశ ప్రజలందరం పివి గారికి ఎంతో రుణపడి ఉన్నాం. కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ ఓ సభలో తన 'వేయి పడగలు'ను హిందీలో అనువాదం చేసేందుకు చాలామంది అడుగుతున్నారని, అనువాదం చేసేందుకు అవసరమైన అన్ని సామర్థ్యాలు ఒక్క పివి మహాశయునికే ఉన్నాయని,అందుకే నేను నిరీక్షిస్తూ ఉన్నాననీ చెప్పేరు.విశ్వనాథవారు పివిని అంత గొప్పగా ప్రశంసించేరంటే పివి సమర్థతను వేరే చెప్ప క్కర్లేదు.తర్వాతి కాలంలో'సహస్ర ఫణ్' పేరిట 'వేయి పడగలు'ని హిందీలో ధీటుగా పివి అనువదించేరు. విశ్వనాథ పివి మీద పెట్టుకున్న నమ్మకం వమ్ము కాలేదని ఆ అనువాదం చదివిన అందరికీతెలిసే విషయమే.అంతటి రచనా ప్రావీణ్యం, హిందీ భాషమీద పివి కున్న పట్టు అర్థంఅవుతుంది. దటీజ్ పివి.ప్రముఖ కవయిత్రి'జయప్రభ' కవిత్వాన్ని ఏ మాత్రం బిగి,వాడి తగ్గకుండా, ఆంగ్లంలోకి అనువదించేరు పివి. ఓసారి తెలుగుభాష చచ్చిపోకుండా ఉండాలంటే మనం ఏం చేయాలి?అనే ఓ భాషాభిమాని ఆవేదనకు 'మనం ఏదో చేయాల్సి నంతటి బలహీనమైనది కాదు తెలుగుభాష. దానంతటి అదే బతికి బట్టకట్టగలిగే ఛావ తెలుగు భాషకు ఉంది అన్నారు పివి. మరో సందర్భంలో హైదరాబాద్‌లో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులతో ఓ ఆరడుగుల అందమైన ఆకారం బేగంపేటలో విమానం దిగు తూనే చిరునవ్వుతో చేయి ఊపగానే ఓట్లు జలజలా రాలే రోజులు పోయేయి' అంటూ రాజీవ్ లాంటి ప్రజాకర్షక చరిష్మా గలవారు లేరని పరోక్షంగా చెప్పేరు పివి. ఇప్పుడు మనం పనులు చేసి సత్తా చూపాల్సిందే అనే చేదు నిజాన్ని, చాలా అందంగా చెప్పిన ఘనత పివిది. ప్రజలను మాటలతో ఊపి, ఉద్రూతలూగించే ఉపన్యాసకులు కారు పివి. విషయాన్ని అందరికీ అర్థమయ్యేలా సూటిగా చెప్పుతారు. ఓసారి రాయలసీమలో ఎన్నికల బహిరంగ సభలో మాట్లాడుతూ శీతాకాలంలో చలి దంచి కొడుతుంటుంది. రాత్రి పడుకుని దుప్పటి కప్పుకుంటారు.తలమీద కప్పుకుంటే కాళ్లు చలిలో ఉండిపోతాయి. కాళ్లకు బాగా కప్పుకుంటే చలిలో తల ఉండిపోతుంది. అప్పుడు నువ్వు ఏం చేస్తావు?దుప్పటి చాలని భాగాన్ని, పక్కనున్న తుండుగుడ్డతో కప్పుకుంటావు అవునా?మనం తెస్తున్న,మనం చేస్తున్న అప్పులు కూడా అలాం టివే. మన అవసరం తీర్చుకోవడానికి నువ్వు వాడే తుండు గుడ్డ లాంటివే.సరళంగా అతి క్లిష్టమైన ఆర్థిక విషయాలను కూడా వారిజీవితాలలో వాళ్లఅనుభవించే ఉదాహరణలతో గ్రామీణ ప్రజలకు కూడా అర్థమయ్యే రీతిన చెప్పేరు పివి. అంతేకాకుండా నువ్వు వెళ్లబోయే తోవ,బలమైన బండలతో వెళ్లేందుకు కష్టంగాఉందనుకో. ఏం చేస్తావు? కొన్ని సులువైన పద్ధతులను ఆచరించి తోవను సరి చేసుకుంటావు అవునా? ఇప్పుడు మనం చేసిన ఆర్థిక సరళీకరణ సంస్కరణలు కూడా అంతే. అని చెప్పడం ఒక్క పివికే సాధ్య మేమో!ఆధునిక టెక్నాలజీని స్వాగతించే హృదయం పివిది. 17 భాషలలో ప్రావీణ్యంతోపాటు, ఆ రోజులలోనే కోబాల్, బేసిక్, యునీక్స్ లాంటి కంప్యూటర్ మెషీన్ లాంగ్వేజ్‌లలో ప్రావీణ్యం ఉండే పాతతరం నేత బహుషా పివి ఒక్కరేఏమో! కంప్యూటర్ వాడకంలో ముందంజలోఉంటూనే, తనని తాను కంప్యూటర్ ఓల్డుమెన్‌గా చెప్పుకుని సంబరపడేవారు పివి. చరమాంకంలో కోర్టు కేసులనే కారు మేఘాలలో చిక్కుకున్నా అన్ని కేసుల్లోను నిష్కళంకితులుగా పివి బయటపడ్డారు. అపురూపమైన సేవలెన్నిటినో కాంగ్రెసు పార్టీకి చేసిన పివిని కాంగ్రెస్ ఆయన కష్టకాలంలో నిర్లక్ష్యం చేయడం నిజంగా శోచనీయం. అలాగే అధికార పార్టీ సభ్యులకే సాధారణంగా కేటాయించే కేబినెట్ హోదా కలిగిన 'లేబర్ స్టాండర్స్ అండ్ ఇంటర్నేషనల్ ట్రేడ్ కమిషన్' ఛైర్మన్‌గా ప్రతిపక్ష పార్టీ సభ్యుడు సుబ్రహ్మణ్య స్వామిని నియమించేరు పివి. నిజానికి ప్రతిపక్ష పార్టీ సభ్యుడికి కేబినెట్ హోదా పదవిని కట్టబెట్టిన ఏకైక ఉదాహరణ ఇదొక్కటే. దటీజ్ పివి నరసింహారావు. అంతేకాకుండా భారతదేశ ఉత్తమ ప్రధానులలో పివి కూడా ఒకరని ఢంకాపథంగా చెప్పొచ్చు. ●



నేడు పివి నరసింహారావు వర్ధంతి

## ఉత్సాహంగా 'వివిఐటి' యువజనోత్సవాలు

**పెదకాకాని, డిసెంబర్ 22, ప్రభాతవార్త:** వివిఐటిలో కళాశాలలో జాతీయస్థాయి యువజనోత్సవం వేడుకలు ఘనంగా ముగిసాయి. రెండవ రోజు యువజనోత్సవంలో భాగంగా నిర్వహించిన సాంకేతికసాంస్కృతిక క్రీడలు యువతను ఆకట్టుకున్నాయి. ఆట,పాటలతో విద్యార్థులు ఉర్రూతలు ఊగించారు. ప్రాజెక్ట్ ఎక్స్ పో,పేపరు ప్రజంటేషన్, సర్క్యూట్ల ఎరా వంటి సాంకేతిక అంశాలలో విద్యార్థులు పెద్దమొత్తం లో పాల్గొన్నారు. రెండు రోజు వేడుకలలో 6500మంది విద్యార్థులు పాల్గొన్నారు. వాలిబాల్, హ్యాండ్ బాల్, ఖోఖో క్రీడలు ఉత్కంఠతోసా గాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా జె.ఎన్.టి.యు నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆర్.శ్రీనివాసరావు పాల్గొన్నారు. వివిఐటి ఛైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ మాట్లాడుతూ రెండవ రోజులపాటు ఈయువజనోత్సవంలో యువత ఉత్సాహంగాపాల్గొన్నారని. మంచి అనుభూతులతో సంతోషంగా గడిపారని అన్నారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపల్.డా.వై.మల్లికార్జునరావు, డైరెక్టర్.డా.వై.వి.ఎస్.ఎస్.వి. ప్రసాదరావు,కె.గిరిబాబు,ఎన్.కుమారుస్వామి మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.





# గుంటూరు వార్త

## ఎస్ఆర్ఎం యూనివర్సిటీకి "బెస్ట్ బ్రాండ్ అవార్డు"

### --ముంబై ఎకనామిక్స్ టైమ్స్ సమ్మేళనంలో ప్రదానం

**మంగళగిరి, డిసెంబర్ 22, ప్రభాతవార్త :** ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీకి "బెస్ట్ బ్రాండ్ అవార్డు" లభించింది. ప్రముఖ ఆంగ్ల దినపత్రిక "ది ఎకనామిక్స్ టైమ్స్"2021-22 సంవత్సరానికి గాను ఉత్తమ బ్రాండ్ విద్యాసంస్థగా ఏపి ఎస్ఆర్ఎం వర్సిటీని గుర్తించి అవార్డును ప్రకటించింది. ముంబై నగరంలో బుధవారం సాయంత్రం జరిగిన ది ఎకనామిక్స్ టైమ్స్ ఐదో వార్షికోత్సవ వేడుకల్లో ఈ అవార్డును అందజేశారు. ప్రముఖ పారిశ్రామికవేత్త, మారికో గ్రూప్ ఛైర్మన్ హరిష్ సి మారినాలా చేతుల మీదుగా అవార్డును యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ ప్రేమ్‌కుమార్ అందుకున్నారు. ది ఎకనామిక్స్ టైమ్స్ ఏటా వివిధ రంగాల్లో అత్యున్న ప్రమాణాలను పాటించే సంస్థలను గుర్తించి జాతీయ స్థాయిలో అవార్డులను ప్రధానం చేస్తుంది. ఇందులో భాగంగా 2021-22సంవత్సరానికి గాను ఉత్తమ బ్రాండ్ విద్యాసంస్థగా ఏపి ఎస్ఆర్ఎం ఎంపికచేసింది. సంస్థ స్థాపన,అనుభవం,బ్రాండ్ వాల్యూ,వార్షిక టర్నోవర్,వృద్ధిరేటు వంటి అంశాలను పరిగణనలోనికి తీసుకొని ఏపి ఎస్ఆర్ఎంను అవార్డుకు ఎంపికచేశారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య మనోజ్‌కుమార్ ఆరోరా యూనివర్సిటీ ప్రగతికి దోహదపడ్డ ప్రొఫెసర్లు,ఉద్యోగులకు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో వర్సిటిని మరింత అభివృద్ధి పరిచేందుకు కృషిచేస్తామన్నారు. ముంబైలో జరిగిన అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమానికి యూనివర్సిటీ తరుపున రిజిస్ట్రార్‌తోపాటు యూనివర్సిటీ డీన్ డాక్టర్ భరద్వాజ్,కమ్యూనికేషన్స్ డైరెక్టర్ పంకజ్ బల్వేరియా హాజరయ్యారు.



### అధికారుల అండతో తెదేపా నేతల దుకాణాలను

## మూసివేస్తున్న వైకాపా నేతలు

### -తెదేపా వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డుండీ రాజేష్ విమర్శ

**మాచర్ల, డిసెంబర్ 22, ప్రభాతవార్త:** మాచర్ల పట్టణంలో తెదేపా నేతలు, కార్యకర్తలపై వైకాపా గూండాలు వేధింపులకు గురిచేస్తున్నారని తెదేపా వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డుండీ రాజేష్ పేర్కొన్నారు. తాజాగా అధికారుల అండతో తెదేపా నేతల దుకాణాలను వైకాపా నేతలు మూసివేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. కాగా తెదేపా నేత బండ్ల వెంకయ్యకు చెందిన కిరాణా షాపును మూసివేయాలని వైకాపా నేతలు ఒత్తిడి తెచ్చారన్నారు. ఇదిలా ఉండగా బాధిత కుటుంబాన్ని ఆయన గురువారం రాత్రి పరామర్శించారు. అనంతరం రాజేష్ మాట్లాడుతూ, తెదేపా కార్యకర్తలను వైకాపా నేతలు ఆర్థికంగా దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. తెదేపా కార్యకర్తలకు పారీన పార్టీ ఎల్లప్పుడూ న్యాయపరంగా, ఆర్థికంగా అండగా ఉంటుందని రాజేష్ పేర్కొన్నారు.



## 'జిజిహెచ్‌లో రక్తహీనతను గుర్తించే అధునాతన పరికరం'

**గుంటూరు మెడికల్, డిసెంబర్ 22, ప్రభాతవార్త :** గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆస్పత్రి పెథాలజీ వైద్యవిభాగం నందు రక్తహీనతను ముందస్తుగా గుర్తించేందుకు అత్యాధునిక ఇంటిగ్రేటెడ్ సెంటర్ ఫర్ హిమోగ్లోబినోపతిస్,హిమోఫిలియా (ఐసిహెచ్ హెచ్) పరికరం ఏర్పాటు చేశారు. గురువారం ఈ మేరకు గుంటూరు వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చాగంటి పద్మావతిదేవి జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ నీలం ప్రభావతితో కలసి ఐసిహెచ్‌హెచ్ పరికరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ పద్మావతిదేవి మాట్లాడుతూ శరీరంలో విటమిన్ల లోపం కారణంగా నేడు అనేకమందిలో రక్తహీనత సమస్యలు ఎదురవుతాయన్నారు. రక్తంలో తయారయ్యే ప్రత్యాన్మాయ హిమగ్లోబిన్ ఉత్పత్తుల్ని అంచనా వేసేందుకు ఈ యంత్రం ఎంతగానో దోహదపడుతోందన్నారు. రక్తహీనతతోపాటు ఇలాంటి సమస్యలను ముందుగానే గుర్తించేందుకు ఐసిహెచ్‌హెచ్ కేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో పెథాలజి విభాగాధిపతి డాక్టర్ అపర్ణ,ఆచార్యులు ఎం రజని,పి.ఉమాప్రసాద్,డాక్టర్ సింధూర,డాక్టర్ జి.రాజేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.



## 'గణితంతోనే మేథో వికాసం'

**గుంటూరు విద్య, డిసెంబర్ 22, ప్రభాతవార్త :** ఆధునిక గణితశాస్త్ర పితామహుడు డాక్టర్ శ్రీనివాస రామానుజను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు గణిత మేధావులుగా రాణించాలని ప్రజ్ఞ పాఠశాల ప్రిన్సిపాల్ నాయుడు కోటేశ్వరరావు పేర్కొన్నారు. స్థానిక నగరంపాలెం ప్రజ్ఞ విద్యాసంస్థలలో జాతీయ గణితశాస్త్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులకు వేగంగా మ్యాథమెటిక్స్ పోటీలు, మ్యాథమెటిక్స్‌లో క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు ఎండి నసీం,కె.సుధారాణి, సౌభాగ్య లక్ష్మీ,మోహన్,తదితరులు పాల్గొన్నారు.



## 'స్టెమ్'లో ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

**గుంటూరు విద్య, డిసెంబర్ 22, ప్రభాతవార్త :** స్థానిక విద్యానగర్‌లోని స్టెమ్ స్కూల్లో గురువారం జాతీయ గణిత దినోత్సవం ఘనంగా జరిగింది. కార్యక్రమంలో భాగంగా పిల్లలు పలు రకాల వేషధారణలతో,ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు సభికులు ఎంతగానో అలరించాయి. ప్రిన్సిపాల్ అండ్ కరస్పాండెంట్ ఫాదర్ భరత్, అకాడమిక్ డైరెక్టర్ దిలీప్, స్కూల్ క్యాబినెట్ ఈ సందర్భంగా గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ గొప్పతనాన్ని గణితంలో ఆయన సాధించిన ఘనవిజయాలను ఘనకీర్తిని విద్యార్థులకు వివరించారు. రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గణితశాస్త్రానికే తలమానికంగా రామానుజన్ అందించిన సేవలను కొనియాడారు. తదుపరి ప్రిన్సిపాల్ అండ్ కరస్పాండెంట్ ఫాదర్ భరత్ పిల్లలనుద్దేశించి మాట్లాడుతూ గణితం యొక్క ఆవశ్యకతను గొప్పదనాన్ని పిల్లలకు తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు,పిల్లలు పాల్గొన్నారు.



## 'పాఠశాలల వద్ద స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయండి సారూ'

**వట్టిచెరుకూరు, డిసెంబర్ 22, ప్రభాతవార్త :** కొందరు వాహనదారులు మితిమించిన వేగంతో వాహనాలను నడపడం పట్ల పలు ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు,గ్రామస్తులు. వట్టిచెరుకూరు మండల పరిధిలోని అనంతవరప్పాడు గ్రామంలో ప్రైమరీ,జెడ్పి హైస్కూల్ పరిసరాలు ప్రమాదకరంగా మారాయని,వాహనదారులు వారి పనుల నిమిత్తం కానీ,మరి ఏ కారణంగా గానీ తమ వాహనాలను వేగంగా నడుపుతున్నారని గ్రామస్తులు వాపోయారు. పాఠశాలకు పంపే తమ పిల్లలకు రక్షణ కరువైందని సంబంధిత అధికారులు సమస్య పరిష్కార దిశగా చర్యలు తీసుకొని పాఠశాలల పరిసర ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు,గ్రామస్తులు కోరారు.

## ఇంధన వనరుల ఆదా ఎంతైనా అవసరం

**గుంటూరు, డిసెంబర్ 22, ప్రభాతవార్త :** పర్యావరణ పరిరక్షణకు,ఇంధన వనరుల ఆదాకు విద్యుత్ వాహనాల అవసరత ఎంతైనా ఉందని నిర్వాహకులు పేర్కొన్నారు. భారతీయ విద్యుత్ వాహనరంగంలో అతి ప్రధానమైన విభాగానికి మొట్టమొదటి కమ్యూట్ ఎలక్ట్రిక్ మోటార్ సైకిల్ ఏకో డ్రిఫ్ట్ ప్యూర్ ఈవి ప్రాతినిధ్యం వహించనుందని,ప్రస్తుతం భారతీయ కమ్యూటర్ విభాగంలో విద్యుత్ మోటార్ సైకిల్,భారతీయ కమ్యూట్ విభాగపు అవసరాలను తీర్చడం లేదని ఈ విషయాన్ని గుర్తించినట్లు సంస్థ పేర్కొంది.

## జిఎంసీ కమీషనర్ పేషీ అటెండర్ మృతికి సంతాపం

**గుంటూరు నగరపాలక సంస్థ, డిసెంబర్ 22, ప్రభాతవార్త :** గురువారం మధ్యాహ్నం జిఎంసీ మెయిన్ ఆఫీస్ బాత్‌రూమ్‌లో స్పృహలేకుండా వెంకటేశ్వర్లు ఉండడం గమనించిన సెక్యూరిటీ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురాగానే స్పందించిన అదనపు కమీషనర్ పి.రోజా హుటాహుటిన వెళ్ళి పరిశీలించి ఎంహెచ్‌ఓ డాక్టర్ భానుప్రకాష్‌ని చెక్ చేయాలన్నారు. ఎంహెచ్‌ఓ ప్రధమ చికిత్స చేసి అదనపు కమీషనర్ కార్‌లోనే ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్ళారని అప్పటికే మృతి చెందారన్నారు. వెంకటేశ్వర్లు సర్వీస్‌లో ఎక్కువకాలం కమీషనర్ పేషీలోనే పనిచేశారని,ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నామన్నారు. నగరపాలక సంస్థ నుండి ఆయన కుటుంబ సభ్యులకు అందాల్సిన పరిహారాలు త్వరగా ఇవ్వడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## జనవరి 2నుంచి సమ్మేటివ్-1 పరీక్షలు

**గుంటూరు విద్య, డిసెంబర్ 22, ప్రభాతవార్త :** సమ్మేటివ్-1 పరీక్షలు -2023 జనవరి 2నుంచి 10వరకు జరుగుతాయని గుంటూరు జిల్లా విద్యా శాఖాధికారిణి పి.శైలజ తెలిపారు. 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు ప్రతి సబ్జెక్ట్‌కు ఒకే పేపర్ ఉంటుందని కాబట్టి జిల్లాలోని అందరూ ఉప విద్యా శాఖాధికారులు,మండల విద్యాశాఖాధికారులు, అన్ని యాజమాన్యాల ప్రధానోపాధ్యాయులు ఈ విషయాన్ని గమనించి విద్యార్థులను సమ్మేటివ్-1 పరీక్షల్లో మంచి మార్కులు వచ్చే విధంగా తగు తర్ఫీదు ఇవ్వాలని జిల్లా విద్యాశాఖాధికారిణి తెలియజేశారు.

## 'మలినేని'లో శ్రీనివాస రామానుజన్ జయంతి

**వట్టిచెరుకూరు, డిసెంబర్ 22, ప్రభాతవార్త :** 20వ శతాబ్దంలో భారతదేశానికి చెందిన ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ అయ్యంగార్ 135వ జయంతి సందర్భంగా గురుపూజోత్సవ కార్యక్రమం జరిగింది. వట్టిచెరుకూరు మండల పరిధిలోని పుల్లడిగుంట వద్దగల మలినేని ఉమెన్స్ కళాశాలలో ఇంజనీరింగ్,పాలిటెక్నిక్ విద్యార్థులతో గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థినులు ప్రముఖ గణితశాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ ప్రపంచానికి గణితశాస్త్రంలో అందించిన సేవలు,వారి జీవితంలో పడిన ఒడిదుడుకులు,సాధించిన విజయాలు వివరించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థినులు తమదైన శైలిలో వ్యక్తిగత ప్రతిభతో ఉన్నత స్థానాలను అధిరోహించాలని కళాశాల ఛైర్మన్ మలినేని పెరుమాళ్ళు,అధ్యాపకులు విద్యార్థినులకు పలు సూచనలు,సలహాలు అందజేశారు.



## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

**పెదనందిపాడు, డిసెంబర్ 22, ప్రభాతవార్త :** మండల పరిధిలోని వరగాని గ్రామ సచివాలయంలో గురువారం పంచాయతీ సెక్రటరీ విన్సెంట్ పాల్ ఆద్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఏఎల్ఈసి చర్చి వరగాని పాస్టర్ కెనడీ దైవపూర్వకంగా సందేశం అందించారు. బైబిల్ ప్రకారం ఆ దినాల్లో ఆదికాండము రెండో అధ్యాయం 24వ వచనం గురించి వివరించారు. కాబట్టి పురుషుడు తన తండ్రిని తన తల్లిని విడిచి భార్యను హత్తుకొనెను. వారు ఏక శరీరులై ఉందురు. అప్పుడు ఆదాం అతని భార్య వారిద్దరూ దిగంబరులుగా నుండిరి,అయితే వారు సిగ్గు ఎరుగక ఉండిరి. దేవుడైన యెహోవా చేసిన సమస్త భూజంతువులలో సర్పము యుక్తిగలదై ఉండెను. అది ఆ స్త్రీతో ఇది నిజమా ఈతోట చెట్లలో దేని ఫలముల నైనను మీరు తినకూడదని దేవుడుచెప్పెనా అని అడిగెను. అందుకు ఆ స్త్రీ ఈ తోట చెట్ల ఫలములను మేము తినవచ్చును అయితే తోట మధ్యలో ఉన్న చెట్టు ఫలములను గురించి దేవుడు మీరు చావకుండునట్లు వాటినే తినకూడదనియు వాటిని ముట్టకూడదనియు చెప్పిననే సర్పంతో చెప్పెను. అందుకు సర్పము మీరు చావనే చావరు. ఏలయనగా మీరు వాటిని తిను దినమున మీ కనులు తెరవబడుననియు మీరు మంచి చెడులను ఎరిగినవారై దేవతల వలె ఉందురనియు దేవునికి తెలియునని స్త్రీతో చెప్పగా స్త్రీ ఆ వృక్షము ఆహారమునకు మంచి దనియు భుజించటం జరిగిందని వివరించారు. కేక్ కట్‌చేసి ఘనంగా సెమీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఆహారం విందును ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ మాబు సుభాని,ఎంపిడిఓ సాయిలీల,ఏవో సుధారాణి,డిఈఓ పి.శైలజ,సొసైటీ ప్రెసిడెంట్ కురేటి భూషయ్య,సర్పంచ్ బొద్దు మేరమ్మ,బుల్లయ్య,కొప్పర్రు సర్పంచి సాతులూరి సురేష్,మండల పరిధిలోని సెక్రటరీలు సర్పంచులు అధికారులు పాల్గొన్నారు.



## 'దీక్షారంబ్' విజయాలకు పునాది కావాలి

### --ఆచార్య నాగార్జున వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కరుణ

**గుంటూరు కల్చరల్, డిసెంబర్ 22, ప్రభాతవార్త :** దక్షిణ భారతదేశంలోనే స్వాతంత్ర్యానికి పూర్వం ఏర్పడిన రెండవ ప్రభుత్వ మహిళా కళాశాలలో చదివే విద్యార్థినులు ప్రతిజ్ఞతో జరుపుకునే "దీక్షారంబ్" కార్యక్రమం ద్వారా ప్రతిభగల విద్యార్థినులుగా ఎదిగి ఉన్నత రంగాల్లో స్థిరపడాలని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం మొదటి మహిళా రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ పేర్కొన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి)లో 'దీక్షారంబ్ 2022-23 కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తొలుత గణితశాస్త్ర పితామహుడు డాక్టర్ శ్రీనివాస రామానుజన్




చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం ముఖ్యఅతిధిగా పాల్గొన్న ప్రొఫెసర్ కరుణ మాట్లాడుతూ భారతరాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ మహిళల విద్య దేశగతినే మారుస్తుందని చెప్పినట్లు ప్రస్తుత సమాజానికి తగ్గట్లు మహిళలు విద్యావంతులవడం తప్పనిసరి అని చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి సారధ్యంలోని ప్రభుత్వం మహిళా విద్యకు ప్రాధాన్యత అధికంగా ఉందని తెలియజేశారు. ప్రముఖ పారిశ్రామికవేత్త మద్ది వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గ్లోబలీకరణ నేపధ్యంలో విద్య ప్రాధాన్యత గుర్తెరిగి బాధ్యత గల విద్యార్థినులుగా ర్యాగింగ్,మొబైల్ చాటింగ్‌లకు దూరంగా ఉంటూ ఎంచుకున్న రంగాల్లో రాణించాలని కోరారు. కృష్ణాజిల్లా ఉప ఖజానా అధికారిణి ముప్పాళ్ళ పల్లవి మాట్లాడుతూ సమయపాలన,క్రమశిక్షణ,ద్వారానే కళాశాల పూర్వ విద్యార్థినిగా గ్రూప్ వన్ అధికారిణిగా ఎదిగే అవకాశం కల్పించిందని తెలియజేశారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ మరియు ఆర్‌జేడి డాక్టర్ వి.ఆర్.జోత్స్న కుమారి మాట్లాడుతూ యుజిసి మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రతి సంవత్సరం విద్యార్థినులు తమ లక్ష్యాలను నిర్దేశించుకునే "దీక్షారాంబ్" కార్యక్రమాన్ని జరుపుతున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా వివిధ పోటీల్లో రాణించిన విద్యార్థినిలకు ప్రశంసాపత్రాలు జ్ఞాపకాలు అతిధుల చేత అందజేశారు. సమర్ధనం ట్రస్టు ద్వారా స్కాలర్‌షిప్‌లు అందజేశారు. కార్యక్రమంలో సమర్ధనం ట్రస్టు రీజనల్ మేనేజర్ శ్రీనివాస్,విద్యార్థి సంఘం కన్వీనర్ కె.సుబ్బరత్నమ్మ,డాక్టర్ పరుచూరి విజయలక్ష్మీ,డి.విజయశ్రీ,డాక్టర్ డి.ధాత్రికుమారి,ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ టి.సుశీలమ్మ,అధ్యాపకులు,విద్యార్థినులు,తదితరులు పాల్గొన్నారు.

## సుమేధలో గణితశాస్త్ర వేడుకలు

**గుంటూరు విద్య, డిసెంబర్ 22, ప్రభాతవార్త :** స్థానిక ఎన్జీవో కాలనీలోని సుమేధ హైస్కూల్లో గణితశాస్త్ర పితామహుడైన శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులందరూ వివిధ రకాల చార్టులు,నమూనాలను ప్రదర్శించడమే కాకుండా నృత్యరూపంలో మరియు గానరూపంలో ఎంతో చక్కగా వివరించారు. చిన్నారులు తాము చేసిన ఫన్ మ్యాథ్స్ ఫజిల్స్ మరియు మోడల్స్‌ను సందర్శకులకు వివరణాత్మకంగా వివరించారు. కార్యక్రమంలో విద్యార్థులు,ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు మరియు పాఠశాల డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

## 25న 'అవగాహన' లో ఆరోగ్యసభ

**గుంటూరు కల్చరల్, డిసెంబర్ 22, ప్రభాతవార్త :** అవగాహన సంస్థ గత ఏడు సంవత్సరాలనుండి క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న ఆరోగ్య సభల్లో భాగంగా ఈవారం మెడనొప్పి,సయాటికా,తదితర వెన్నెముక సమస్యలపై సభ ఏర్పాటు చేయబడిందని సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు. డిసెంబర్ 25వ తేది ఆదివారం ఉదయం 11గంటలకు అవగాహన సంస్థ కార్యాలయంలో ప్రముఖ స్పైన్ సర్జన్ డాక్టర్ దుంపా శ్రీకాంత్‌రెడ్డి ప్రధానవక్తగా పాల్గొని ప్రసంగిస్తారన్నారు. ఇటీవల విపరీతంగా పెరిగిపోయిన మెడ,చేతుల నొప్పులు,వెన్నుపూస దెబ్బతినటం లాంటి ఆరోగ్య సమస్యలపై అవగాహన కలుగచేసి వాటి చికిత్స విధానాల గురించి వివరిస్తారన్నారు. ఈ అవకాశాన్ని ఆరోగ్యాభిలాషులందరూ ఉపయోగించుకోవాలని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.


## 'ఆందోళన కలిగిస్తున్న కరోనా మహమ్మారి విజృంభణ'

**గుంటూరు కల్చరల్, డిసెంబర్ 22, ప్రభాతవార్త :** కరోనా మహమ్మారి మళ్ళీ విజృంభిస్తుందన్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయని కేంద్రప్రభుత్వం రాష్ట్రాలను అప్రమత్తం చేస్తూ లేఖ రాయడం ఆహ్వానించదగిన పరిణామమని అవగాహన సంస్థ సభ్యులు అభిప్రాయపడ్డారు. సమావేశంలో సీనియర్ ఇంజనీర్,విశ్లేషకులు ఎన్.సదాశివం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ వర్గాలు చెబుతున్న సమాచారం ప్రకారమే కరోనా వైరస్ తాజా విజృంభణకు కారణమైన ఒమిక్రాన్ కొత్త వేరియంట్ బి.ఎఫ్-7 కూడా మనదేశంలోకి వెలుగులోకి వచ్చిందన్నారు. ఇప్పటివరకు మనదేశంలో గుజరాత్‌లో రెండు,ఒడిస్సాలో ఒకటి వెలుగులోకి వచ్చాయన్నారు. విశ్రాంత హెడ్‌మాస్టర్ బి.సి.హెచ్.అనంతరామయ్య మాట్లాడుతూ బిఎఫ్-7 రూపంలో ముంచుకొస్తున్న కరోనా వల్ల మళ్ళీ ఆనాటి మృత్యు ఘటికలు తప్పవని హెచ్చరిస్తున్న నేపధ్యంలో అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. వాణిజ్యవేత్త బి.బసవగుప్తా మాట్లాడుతూ గతానుభవాలను దృష్టిలో ఉంచుకొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వరకు వైద్య ఆరోగ్య వ్యవస్థలను తక్షణం బలోపేతం చేయాలన్నారు. సమావేశంలో విద్యావేత్త ఆర్.వి.సింగరయ్య,ఆర్.వెంకటరత్నం తదితరులు ప్రసంగించారు.




## వక్ఫ్‌బోర్డుకు మంచి పేరు తీసుకురావాలి

**గుంటూరు విద్య, డిసెంబర్ 22, ప్రభాతవార్త :** పార్టీలో కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తలను గుర్తించి వారికి సరైన సమయంలో సముచిత పదవులు కేటాయించి పార్టీ అభివృద్ధిలో వారి వంతు సహకారాన్ని కూడా తీసుకుంటుందని వైసీపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,ఎమ్మెల్సీ లేళ్ళ అపిరెడ్డి పేర్కొన్నారు. కష్టపడిన వారిని పార్టీ గుర్తిస్తుందని చెప్పడానికి మీకు ఈ పదవులు లభించడమే ఉదాహరణలుగా నిలుస్తాయన్నారు. వక్ఫ్‌బోర్డు నూతన కమిటీ వైస్ ప్రెసిడెంట్ స్టార్ మస్తాన్, జాయింట్ సెక్రటరీ షేక్ సుభాని,కమిటీ సభ్యులు ఉమర్‌ఆలీ,తాడేపల్లి వైసీపీ కేంద్ర పార్టీ కార్యాలయంలో గురువారం ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలసి శాలువా కప్పి,పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు .అనంతరం ఎమ్మెల్సీ అపిరెడ్డి మాట్లాడుతూ వక్ఫ్‌బోర్డు సభ్యులందరూ కలసి పనిచేసి,వక్ఫ్‌బోర్డు ఆస్తులను పరిరక్షించి పార్టీకి అన్యాక్రాంతమైన ఆస్తులను గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్ళి తిరిగి వక్స్ బోర్డుకు చెందే విధంగా చర్యలు తీసుకొని వక్ఫ్‌బోర్డుకి మంచిపేరు తీసుకురావాలని ఆయన సూచించారు. రానున్న ఎన్నికల్లో ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను, ముస్లీం మైనార్టీలకు, ప్రజల కోసం ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను ప్రజల వద్దకు తీసుకెళ్ళేలా పటిష్ట ప్రణాళిక తయారుచేసుకొని పనిచేయాలని ఆయన ఆకాంక్షించారు. 2024 ఎన్నికల్లో 175కి 175ఎమ్మెల్యే అభ్యర్థుల గెలుపుకై మీ వంతుగా కృషిచేసి మరల జగన్మోహనరెడ్డిని సీఎంను చేసేందుకు ప్రతి కార్యకర్త సైనికునిగా పనిచేసి ప్రజలతో మమేకమవుతూ క్రియాశీలకంగా వ్యవహరించాలని ఆయన సూచించారు.



## స్టాటిస్టిక్స్‌లో డాక్టరేట్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, డిసెంబర్ 22, ప్రభాతవార్త :** వర్సిటీలోని స్టాటిస్టిక్స్ విభాగంలో సమ్ కంట్రిబ్యూషన్ టు క్వాడ్రటిక్ రెస్పాన్స్ సర్ఫేజ్ డిజైన్ రోటబుల్ అండ్ స్లోప్ రోటబుల్ డిజైన్స్ అనే అంశం మీద పరిశోధన చేశారు. పరిశోధన పర్యవేక్షకునిగా పూర్వ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల ప్రొఫెసర్ విక్టర్‌బాబు వ్యవహరించారు.



BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, ERRAGADDA, AT HYDERABAD (SOUTH)
ABR.CF.NO: 298 OF 2022
BETWEEN
M/S.MARGADARSI CHIT FUND PRIVATE LIMITED, AMEERPET BRANCH,Represented by its Foreman/ Branch Manager. ...DISPUTANT
AND
Mrs.MOORTURI SOBHA KUMARI & OTHERS. ...OPPONENTS
OPPONENT NO:5
MR.MOTURI BALANAGU, S/O: MOTURI KIRAN KUMAR, DOB:03-07-1982, OCC; PROPRIETOR, M/S: YUVA DIGITAL STUDIO, PLOT NO:5, DWARAKA NAGAR,MANGALAGIRI, GUNTUR DIST, ANDHRA PRADESH-522503 R/o:370, SRI RAM NAGAR, ATMAKUR, MANGALAGIRI, GUNTUR DIST, A.P-522503 MOBILE NO: 8106385050.
Please take notice that the above Dispute is filed against you for Rs. 5,57,888-00 (Rupees: five lakhs fifty seven thousand eight hundred and eighty eight only) and the same is Posted to 24-01-2023 for your appearance before the office of Deputy Registrar of Chit /Arbitrator, Erragadda, at Hyderabad (South) at 03.00 P.M. If you fail to attend this office of Deputy Registrar of Chits / Arbitrator on that day the matter will be heard and decided exparte.
//BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR//
R.CHAKRADAR, ADVOCATE, H.NO.6-1-295/1 PADMARAO NAGAR, SECUNDERABAD.

## రాష్ట్రాన్ని సంక్షేమాంధ్రప్రదేశ్‌గా మార్చిన ఘనత జగన్‌దే

**- ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య**

**పొన్నూరు, డిసెంబర్ 22,ప్రభాతవార్త:** రాష్ట్రాన్ని సంక్షేమాంధ్రప్రదేశ్‌గా మార్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. పట్టణంలోని 21వ వార్డులో ఆ వార్డు మాజీ కౌన్సిలర్ షేక్ నయీంబాషా ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య మాట్లాడుతూ ప్రజా సంకల్పయాత్రలో ప్రజల సమస్యలను తెలుసుకొని వారికి అవసరమైన నవరత్నాలను ప్రవేశపెట్టి పక్కాగా అమలు చేస్తోన్న ఘనత వైకాపా ప్రభుత్వానికే దక్కుతుంద న్నారు. ప్రజా సంకల్పయాత్రలో మాట తప్పను, మడమ తిప్పను అని చెప్పిన వైఎస్ జగన్ ఆ మేరకు రాష్ట్రంలో సంక్షేమాన్ని పూర్తిస్థాయిలో అమలు చేశారన్నారు. కోవిడ్ కారణంగా రాష్ట్రానికి ఆదాయం లేకపోయినప్పటికీ సంక్షేమ పథకాలను పక్కాగా జరిగేవిధంగా చూసిన ఘనత యువనాయకుడు జగన్‌కే సాధ్యమైందన్నారు. గత ప్రభుత్వాలు సంపన్నవర్గాలకు మేలు జరిగే విధంగా పథకాలను రూపకల్పన చేస్తే జగన్మోహనరెడ్డి మాత్రం అత్యధికశాతం వున్న పేద వర్గాల అభ్యున్నతికి మేలు జరిగే విధంగా పథకాలను అమలు చేశారన్నారు. విద్య, వైద్య, వ్యవసాయంపై ప్రధానమైన దృష్టిపెట్టి వాటిని పూర్తిస్థాయిలో అమలు జరిగేవిధంగా చూస్తున్నారన్నారు. జగన్మోహనరెడ్డి పాలనలో ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరిందని ప్రజల నుంచి వస్తున్న స్పందనని చెప్పారు. రానున్న రోజుల్లో కూడా జగన్మోహనరెడ్డికే అధికారాన్ని కట్టబెట్టేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ డాక్టర్ నలమలపు రాధ, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ యక్కటి హనుమాన్ ప్రసాద్, రాష్ట్ర మైనార్టీ కమిషన్ సభ్యుడు షేక్ సైఫుల్లా, అంజుమన్ కమిటి అధ్యక్షుడు షేక్ మహమ్మద్(మాము), శ్రీ సహస్రలింగేశ్వరస్వామి, శ్రీ వీరాంజనేయస్వామి దేవాలయం ధర్మకర్తల మండలి ఛైర్మన్ నాగసూరి ప్రతాప్‌కుమార్, నాయకులు ఆకుల వెంకటేశ్వరరావు, అంబటి వెంకటేశ్వరరావు, వట్టిప్రోలు రంగారావు, యామని శ్రీహరి,బొద్దులూరి రంగారావు, బొనిగల రాజారావు, చిల్లర నాగరాజు పార్టీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వార్డు వాలంటీర్లు పాల్గొన్నారు.



## వడ్డేశ్వరంలో సెమీక్రిస్మస్ వేడుకలు

**తాడేపల్లి, డిసెంబర్ 22, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో తాడేపల్లి మండలం వడ్డేశ్వరం కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో గురువారం రాత్రి సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా నియోజకవర్గ పార్టీ వ్యవహారాల సమన్వయకర్త నందం అబద్దయ్య కేక్ కట్‌చేసి అందరికి ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పంపిన క్రిస్మస్ కానుకలను పాస్టర్లకు అందజేశారు. వేడుకల అనంతరం హాజరైన వారందరికీ విందు భోజనం ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తమ్మిశెట్టి జానకీదేవి, అమరా సుబ్బారావు, కొల్లి శేషు, ఈపూరి బాబు, ఆరుద్ర భూలక్ష్మీ, కొడవటి జోజువాణి, కాట్రగడ్డ మధుసూదనరావు, దొప్పలపూడి జ్యోతిబసు, కనికళ్ళ చిరంజీవి, యర్రగుంట్ల భాగ్యరావు, మల్లవరపు వెంకట్, వడ్డేశ్వరం అబ్రహం, బొర్రా కృష్ణవందన, మద్దినేని సుబ్రహ్మణ్యం, బెజ్జం రామకృష్ణ, ఊట్ల దుర్గా మల్లేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.




## సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కు కంప్యూటర్,పరికరాలు వితరణ

**మంగళగిరి, డిసెంబర్ 22, ప్రభాతవార్త :** మండల పరిధిలోని పెదవడ్లపూడి గ్రామంలో సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌కు, స్కూల్‌నిర్వాహకుల అభ్యర్థన మేరకు కంప్యూటర్ (సిపియు, మానిటర్)మరియు ప్రింటర్, స్కానర్, కీబోర్డు ను నారా లోకేష్ తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జవ్వాది కిరణ్‌చంద్ ద్వారా అందజేశారు. స్కూల్‌లో 1నుంచి 6వ తరగతులు నిర్వహణ, ఆఫీస్‌లో కంప్యూటర్ లేక ఇబ్బందులు పడుతున్నామని గ్రామపార్టీ ద్వారా నిర్వాహకులు నారా లోకేష్ కోరారు. ఈ నేపథ్యంలో గురువారం తెదేపా నేతలు, స్కూల్లో నిర్వహించిన సెమీక్రిసమస్ వేడుకలకు హాజరై నారా లోకేష్ పంపిన కంప్యూటర మరియు దాని సంబంధిత పరికరాలను సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నిర్వాహకులు సిస్టర్ విజయ్ ప్రకాష్, పాస్టర్ బొక్క బాలశౌరీలకు అందజేశారు. తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జవ్వాది కిరణ్‌చంద్, టిడిపి నాయకులు మాదల రమేష్, గద్దిపాటి సాంబశివరావు, కఠారి సాంబయ్య, మన్నం మురళీ, కొండూరి నరేంద్ర, షేక్ జానీ, తదితరులు పాల్గొన్నారు.



## ప్రపంచ తెలుగు రచయితల మహాసభకు ఉపాధ్యాయుడికి ఆహ్వానం

**కారంపూడి, డిసెంబరు 22 ప్రభాతవార్త:** ప్రపంచ తెలుగు రచయితల మహాసభ ఈనెల 23, 24 తేదీల్లో విజయవాడలో జరగనుంది. మహాసభలకు మండల కేంద్రమైన కారంపూడి మెయిన్ ప్రాథమిక పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు, బాలసాహితివేత్త మాన్‌సింగ్‌నాయక్‌కు ఆహ్వానం అందినట్లు తెలిపారు. మాన్‌సింగ్‌నాయక్ పలు రకాల పుస్తకాలను రచించారు. పత్రికలకు బాలసాహిత కథలను పంపేవారు. రచయితగా ప్రజల మన్ననలు పొందారు. ఐదవ ప్రపంచ తెలుగు రచయితల మహాసభకు ఆహ్వానం అందుకున్న మాన్‌సింగ్‌నాయక్‌కు ఎంఈవో వేముల నాగయ్య, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.




## రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు గిరిజన గురుకుల విద్యార్థినులు ఎంపిక

**కారంపూడి, డిసెంబరు 22 ప్రభాతవార్త:** ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు కారంపూడి గిరిజన గురుకుల పాఠశాల విద్యార్థినులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ శివరామకృష్ణ గురువారం తెలిపారు. ఈనెల 13వ తేదీన మంగళగిరిలో జరిగిన జిల్లా స్థాయి పోటీలలో జరపల సింధూబాయి, స్టాండ్‌బైలో బాణావత్ అంజలీబాయి గెలుపొందారని తెలిపారు. వీరు రాష్ట్రస్థాయి ఖోఖో పోటీల్లో పాల్గొననున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. విద్యార్థినులను వైస్ ప్రిన్సిపాల్ శివపార్వతి, వ్యాయామ ఉపాధ్యాయురాలు ప్రమీల, హెచ్‌డబ్ల్యూవో సరస్వతిబాయి, ఉపాధ్యాయులు సక్రునాయక్, జోస్ మేరి, శాంత భూలక్ష్మి, హిమబిందు తదితరులు అభినందించారు.



## ఘనంగా జాతీయ గణిత శాస్త్ర దినోత్సవం

**విజయపురిసౌత్, డిసెంబర్ 22 ప్రభాతవార్త :** విజయపురిసౌత్‌లోని స్థానిక ఆంధ్రప్రదేశ్ గురుకుల కళాశాలలో, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ 136వ జయంతి వేడుకలను గణితశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ చందు ఆంజనేయులు మాట్లాడుతూ గణిత శాస్త్ర రామానుజన్ పరిశోధనలను కొనియాడారు. వారు కనుగొన్న సమీకరణాలు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయన్నారు. అతి పేదరిక కుటుంబంలో పుట్టిన రామానుజన్ శాస్త్రీయ పరిజ్ఞానాన్ని పెంపొందించడంలో కీలకపాత్ర వహించారన్నారు. అలాగే ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జాతీయ గణిత శాస్త్ర వేడుకలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆశాలత మాట్లాడుతూ గణితశాస్త్ర ప్రతిభను ప్రపంచానికి పరిచయం చేసిన వ్యక్తి గణిత శాస్త్రవేత్త రామానుజన్ అని కొనియాడారు. 20వ శతాబ్దంలో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన గొప్ప గణిత మేధావులలో ఒకరు. శ్రీనివాస రామానుజన్ తన పది సంవత్సరాల వయస్సులోనే గణితం పట్ల ప్రకృతి సిద్ధమైన ప్రతిభను కనబరిచారు. అందరూ శ్రీనివాస రామానుజన్‌ను స్ఫూర్తిగా తీసుకుని గణితంలో బాగా రాణించాలని కోరారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన గణితశాస్త్ర పితామహుడు శ్రీనివాస రామాజనున్ గణిగ గుర్తులు, ఆకారంలో కూర్చోవడం అందరిని ఆకట్టుకుంది. ఛాందస భావాలను వీడి అంక గణిత ఖచ్చితత్వం కోసం పాటు పడ్డారు. అనంతరం విద్యార్థుల గణిత పోటీలు, ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌స్‌స్ ప్రోగ్రాం డైరెక్టర్ రాజశేఖర్, లింగేశ్వరరావు, రంగాచార్యులు, శరత్, నాగార్జున, అధ్యాపకులు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు విజయ, ఆనందబాబు, బత్తిన దుర్గ, రవితేజ, విద్యార్థులు పాల్గొన్నారు.



# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

## సైబర్ నేరగాళ్ళ వలలో చిక్కకుండా జాగ్రత్త పడండి

**-ప్రజలను మోసం చేయడానికి కొత్త మార్గాలను ఎంచుకుంటున్న సైబర్ నేరగాళ్లు**

**బాపట్లరూరల్, డిసెంబర్22, ప్రభాతవార్త:** క్రిస మస్, న్యూఇయర్ గిఫ్ట్ అ ంటూ సైబర్ నేరగాళ్లు చేసే మోసాల వలలో చిక్కకుండా ప్రజలు జాగ్రత్త పడాలని జిల్లా ఎస్పీవకుల్ జిందాల్ తెలిపారు. స్థానిక ఎస్పీకార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలను మోసంచేయడానికి సైబర్ నేరగాళ్లు కొత్త మార్గాలను ఎంచుకుంటున్నారన్నారు. క్రిస్మస్, న్యూఇయర్ గిఫ్ట్‌లు అంటూ లింక్‌లు పంపిస్తున్నారన్నారు. అ లింక్‌లను క్లిక్ చేస్తే తమ ఖాతా మొత్తం ఖాళీ అన్నారు. పేస్ బుక్ ,వాట్సప్ ఇతర సోషల్ మీడియాల్లో చెక్కర్లు కొడుతున్న మెసేజ్‌లకు స్పందించవద్దన్నారు. ఎప్పటికప్పుడు మారుతున్నసమాజంలో పరిస్థితులకు అనుగుణంగా సైబర్ నేరగాళ్లు వారి నేర విదానాన్ని మార్చుకుంటూ ప్రజలనుమోసం చేస్తున్నారన్నారు. న్యూఇర్ గిఫ్ట్ అంటూ ఇమెయిల్ లేదా వాట్సప్‌లో లింకులు వస్తుంటాయని అలింకులను క్లిక్ చేసి చిన్న సర్వేను పూర్తి చేసి 500 డాలర్ల అమెజాన్ గిఫ్ట్ కార్డు గెలుచుకొండి అంటూ మెసేజ్‌లు వస్తుంటాయన్నారు. ఒక వేల అ లింక్‌లను క్లిక్ చేసినట్లుయితే దానిలో మరోక లింక్ కూడా ఉంటుందని దీనికి ఇచ్చే కాప్షన్ కూడా మిమ్మలను అ లింక్‌ను ప్రేరేపిస్తుందన్నారు. అ లింక్ క్లిక్‌చేస్తే మీ వ్యక్తిగత వివరాలు, పొందుపర్చాల్సి న అవసరం వస్తుందని అవిధంగా చేస్తే మీ బ్యాంకులోఉన్న నగదు మొత్తం ఖాళీ అవుతుందన్నారు. ఏవరైనా సైబర్ నేరగాళ్ళ వలలో చిక్కుకున్నట్లుయితే మీసంబంది బా ్యంకు, దగ్గరలో ఉన్న పోలీసు స్టేషన్‌లో పిర్యాదు చేయాలని తెలిపారు. అదే విధంగా సైబర్ హెల్ప్‌లైన్ నెంబర్ 1930 కు ఫోన్ చేయాలన్నారు.



## ఏసుక్రీస్తు సూక్తితో ప్రతి ఒక్కరూ సంతోషంగా మెలగాలి

**బాపట్ల,డిసెంబర్22, ప్రభాతవార్త:** నిన్ను వలే నీ పొరుగువారిని ప్రేమించు అనే ఏసుక్రీస్తు సూక్తితో ప్రతి ఒక్కరూ సంతోషంగా మెలగాలని శాసన సభ్యులు కోనా రఘుపతి తెలిపారు .క్రిస్మస్ పండుగను పురస్కరించుకుని జిల్లా క్రిస్టియన్ మైనార్టీ సంక్షేమ సంఘం అధ్వర్యంలో స్థానిక కలక్టర్ కార్యాలయంలో గురువారం సెమి క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు కోనా మాట్లాడుతూ క్రిస్మస్ పండుగను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించటం సంతోష దాయకమన్నారు. బాపట్ల జిల్లా ఏర్పడిన తదుపరి క్రిస్మస్ పండుగను తొలిసారి గా ప్రభుత్వమే కలెక్టర్ కార్యాల యంలో జరపటం అభినంద నీయమన్నారు. పొరుగువారిని మంచిగాప్రేమించటం ప్రతి ఒక్కరిలో అలవడాలన్నారు. ఎదుటివారిని క్షమంచే గుణం దైవ స ్వభావం అని అన్నారు. అచారాలు, కులకట్టు బాట్లలో ఇరుక్కోని ఉండకూడదన్నారు. మనిషిని మనిషిగా గౌరవించే తత్వం ప్రతి ఒక్కరిలో రావాలన్నారు. పాస్టర్‌ల ప్రార్దనలే నాకు బలాన్ని ఇస్తున్నాయన్నారు. తనకు తాను తగ్గించుకున్నవాడే హెచ్చింపబడతాడని ఏసుక్రీస్తు సూక్తి నా జీవితంలో రుజువైందన్నారు. ఏసు క్రీస్తు పుట్టుకతోనే కాలాన్ని క్రీస్తు పూర్వం, క్రీస్తు శకంగా విభజించారని జిల్లా రెవిన్యూ అధికారిణి కె. లక్ష్మిశివజ్యోతి తెలిపారు. క్రీస్తు పుట్టుకతతో ప్రజల్లో సంతోషం వచ్చిందన్నారు. ప్రపంచ మంతా జరుపుకునే క్రిస మస్ పండుగను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. నూతనంగా ఏర్పడిన జిల్లాలో తొలిసారిగా క్రిస్మస్ వేడుకలను నిర్వహించడం సంతోషదాయకమన్నారు. ఏసుక్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరికి అదర్శనీయమని జిల్లా క్రిస్టియన్ మైనార్టీ సంక్షేమశాఖ అధికారిణి పి. జానీ స రాణీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డివోఓ జి. రవీందర్, బాపట్ల పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు లాబాన్‌రాజు, కర్లపాలెంపాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రమేష్, ఏ. డానియేల్ సాల్మన్, పాస్టర్‌లు ,పాల్గొన్నారు.



## విద్యార్థులు క్రమశిక్షణతో చదువు కుంటే ఉన్నత స్థాయికి ఎదగొచ్చు

**కొల్లిపర, డిసెంబరు 22 ప్రభాతవార్త:** విద్యార్థులు క్రమశిక్షణతో చదువు కుంటే ఉన్నత స్థాయికి ఎదగటానికి అవకాశం ఉందని ప్రధానోపాధ్యాయుడు శివనాగేశ్వరరావు అన్నారు. గురువారం మండల పరిధిలోని అత్తోట హైస్కూల్‌లో జాతీయ గణిత దినోత్స వం సందర్భంగా గణిత నమూనాల ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థులు సులభంగా నేర్చుకొనుటకు గణితంపై ఆటలు, ఫజిల్స్ నమూనాలు, రంగవల్లుల ప్రదర్శన ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా శివనాగేశ్వరరావు రామానుజం సంఖ్య, రామానుజం స్కేర్ గురించి వివరించారు. గణితం పట్ల విద్యార్థులు ఆసక్తిని పెంచుకోవాలన్నారు. విద్యార్థులకు గణితంలో పోటీలు నిర్వహించారు. గణితంలో అత్యధిక ప్రతిభ కనసర్చిన గోవర్ధన్, నాగ సత్యం, మౌక్తిక ,సత్యప్రియ, ప్రశాంతబాబు, ధీపికలకు ఉపాధ్యాయులు బహుయతులు అందజేసారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## ఆనందోత్సహాల మధ్య క్రిస్మస్ జరుపు కోవాలన్నదే ప్రభుత్వం ఉద్దేశం

**జెడ్పి ఛైర్మన్ హెనీ క్రిస్టినా**


**కొల్లిపర, డిసెంబరు 22 ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ ఆనందోత్స హాల మద్య క్రిస్మస్ జరుపు కోవాలన్నదే ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని జెడ్‌పిఛైర్మన్ కత్తెర క్రిస్టినా అన్నారు. గురువారం రాత్రి స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సెమీక్రిస్మస్ వేడుకల్లో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా క్రిస్టినా మాట్లాడుతూ ప్రపంచం మొత్తం క్రిస్మన్ పండుగకు ప్రాధాన్యత ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి భీమవరపు పద్మావతి, సర్పంచ్ పల్లి రాధిక, ఎంపిడిఓ శ్రీనివాసులు, మాజీ ఎంపీటీసీ భీమవరపు సంజీవరెడ్డి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



## క్రీస్తుమార్గం అనుచరణీయం

**మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్**

**కొల్లిపర, డిసెంబరు 22 ప్రభాతవార్త:** కీస్తుమార్గం అనుచరణీయమని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. గురువారం మండల పరిధిలోని మున్నంగిలో సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. కంచర్ల అమృతరాజు అద్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆలపాటి మాట్లాడుతూ ఏసుక్రీస్తు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడుకోవాలన్నారు. అనంతరం క్రైస్తవ సోదరులతో ఆయన కేక్ కట్ చేసి అందరికీ సెమీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాస్టర్ బాలు, టీడీపీ రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి వంగా సాంబిరెడ్డి, నాయకులు ఆళ్ళ వీరారెడ్డి, గుదిబండి గోవర్ధనరెడ్డి, భీమవరపు వేణుగోపాలరెడ్డి, బొమ్ము శివారెడ్డి, ఆరే శేఖర్, కనపాల రవి, ఆళ్ళ సురేష్‌రెడ్డి, కనపాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

**కొల్లూరు, డిసెంబరు 22, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కొల్లూరులోని ఫోర్ ఫ్రంట్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం ఫోర్ ఫ్రంట్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో జరిగిన కార్యక్రమానికి బాపట్ల ఎంపి నందిగం సురేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సెమీ క్రిస్మస్ సభకు ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ తెనాలి నవీన్‌పాల్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఇంగ్లీషు మీడియం స్కూల్ నెలకొల్పి అతి తక్కువ ఖర్చుతో విద్యార్థులకు అందుబాటులో ఉన్న స్కూల్ అని కొనియాడారు. క్రీస్తు బోధనలు ఆచరణీయమన్నారు. ప్రతి ఒక్కరూ క్రీస్తు బోధనలను ఆచరించాలన్నారు. ఉపాధ్యాయులు బోధించే పాఠ్యాంశాలను శ్రద్ధగా విని ఉన్నత శిఖరాలకు ఎదగాలని విద్యార్థులకు ఆయన సూచించారు. ఈ స్కూల్ యొక్క ప్రాముఖ్యతను కొనియాడారు. విద్యార్థిని విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రేపల్లె మున్సిపల్ కమీషనర్ విజయసారధి, సిరిల్‌పాల్, ఉపాధ్యాయిని , ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## విద్యార్థులకు ట్యాబులు పంపిణీ

**కొల్లూరు, డిసెంబరు 22, ప్రభాతవార్త:** మండలంలోని దోనేపూడిలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ట్యాబులు పంపిణీ చేసినట్లు హెచ్‌ఎం టివి చలం తెలిపారు. గురువారం పాఠశాలలో హెచ్‌ఎం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు 8వ తరగతి చదువుతున్న 66 మంది విద్యార్థులకు ట్యాబులు విద్యాకమిటీ ఛైర్మన్ బేతపూడి సురేష్, గ్రామసర్పంచ్ వి గౌతమిల చేతులమీదుగా అందజేశారు. అలాగే 8వ తరగతి విద్యార్థులకు బోధిస్తున్న 9 మంది ఉపాధ్యాయులకు 9 ట్యాబులు అందజేశారన్నారు. ఈ సందర్భంగా విద్యాకమిటీ ఛైర్మన్ మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి ట్యాబు వాడుకుని చదువులో ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు , విద్యార్థులు, పాల్గొన్నారు.



## దంతాల పట్ల శ్రద్ధ అవసరం

**- డాక్టర్ కొండపల్లి సీతారామయ్య**

**పొన్నూరు, డిసెంబర్ 22,ప్రభాతవార్త:** విద్యార్థులు దంతాల సంరక్షణ పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని డాక్టర్ కొండపల్లి సీతారామయ్య సూచించారు. మండల పరిధిలోని చింతలపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కొండపల్లి మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి నిత్యం క్రమం తప్పకుండా దంతధావనంపై శ్రద్ధ పెట్టాలన్నారు. రెండు పూటలా దంతధావనం చేసుకోవాలని సూచించారు. తీపి పదార్థాలు తిన్న సమయంలో నోటిని శుభ్రంగా కడుక్కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సుమారు 200మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అడపా పద్మలత, రోటరీ క్లబ్ ఆధ్యక్షుడు రామారావు, కార్యదర్శి శ్రీనివాసరావు, రవిరాకేష్‌దేవ్, వెంకటేశ్వరరావు, రవీంద్రనాథ్, భానుప్రసాద్, రాధాకృష్ణ, రామకృష్ణ, సాంబశివరావు, పాల్గొన్నారు.



## సూపర్ ఫాస్ట్ రైళ్ళను నిలుపుదల చేయాలి

**పొన్నూరు, డిసెంబర్ 22,ప్రభాతవార్త:** నిడుబ్రోలు రైల్వే స్టేషన్లో శేషాద్రి, సింహపురి, విక్రమ సింహపురి తదితర సూపర్ పాస్ట్ రైళ్ళను నిలుపుదల చేయాలని కోరుతూ తెనాలి వచ్చిన సౌత్ సెంట్రల్ జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్‌కు పొన్నూరు పట్టణాభివృద్ధి కమిటి ఆధ్వర్యంలో వినతిప్రతం అందజేశారు. నిడుబ్రోలు రైల్వే స్టేషన్ రైల్వేశాఖకు ఎక్కువ ఆదాయం వచ్చే విధంగా చేస్తున్నప్పటికీ సూపర్ పాస్ట్ రైళ్ళ నిలుపుదల లేకపోవడం, స్టేషన్ కూడా అభివృద్ధికి నోచుకోకపోవడం బాధాకరమని జనరల్ మేనేజర్‌కు వివరించారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు కళాపరిషత్ అధ్యక్షుడు సూరినేని ఆంజనేయులునాయుడు, పట్టణాభివృద్ధి కమిటి కన్వీనర్ షేక్ యాసిన్‌బాబా, రైలు ప్రయాణీకుల సంఘం కార్యదర్శి లింగమల్లు మురళి, మహమ్మద్ గౌస్, ఇస్లాంపేట యువకులు, తదితర వర్తక వాణిజ్య సేవా సంఘాల ప్రతినిధులు ఉన్నారు.



## విజ్ఞాన్స్ విద్యార్థికి పీహెచ్‌డీ

**పొన్నూరు, డిసెంబర్ 22,ప్రభాతవార్త:** చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని డిపార్టుమెంట్ ఆఫ్ ఈసీఈ విభాగానికి చెందిన కుర్రా అనిల్‌కుమార్ అనే విద్యార్థికి విజ్ఞాన్స్ యూనివర్సిటీ గురువారం పీహెచ్‌డీ పట్టా అందజేసిందని యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కార్యాలయం తెలిపింది. డిజైన్ అండ్ అనాలిసిస్ ఆఫ్ రిలియబుల్ డిలే బేస్డ్ పీయుఎఫ్ ఆర్కిటెక్చర్స్ ఫర్ అథెంటికేషన్ అనే అంశంపై విద్యార్థి పరిశోధన చేశారని తెలిపింది. ఈ విద్యార్థికి యూనివర్సిటీలోని డిపార్టుమెంట్ ఆఫ్ ఈసీఈ విభాగానికి చెందిన ప్రొఫెసర్ ఎస్. ఉషారాణి గైడ్‌గా వ్యవహరించారని తెలిపారు. ప్రస్తుతం సమాజంలో ఉన్న నకిలీ ఎలక్ట్రానిక్స్ పరికరాలను అతి సులభంగా గుర్తించడంల ఈ విద్యార్థి చేసిన పరిశోధన ఎంతగానో ఉపయోగడపతుంది. అంతేకాకుండా ఈ పరికరాలను అతి సులభమైన సూక్ష్మ పరికరాలుగా తయారుచేయవచ్చు. ఈ విద్యార్థి తన పరిశోధనలో భాగంగా మొత్తం 6 స్కూపస్ జర్నల్ పబ్లికేషన్స్, 1 ఎన్‌సీఐఈ, 4 ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ పేపర్లు పబ్లిష్ చేశారని తెలియజేసింది. పీహెచ్‌డీ పట్టా పొందిన కుర్రా అనిల్‌కుమార్‌ను విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది అభినందించారు.



## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

**గురజాల, డిసెంబరు 22 ప్రభాతవార్త:** పట్టణంలోని చల్లగుండ్ల గార్డెన్స్‌లో బుధవారం రాత్రి సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పలువురు పాస్టర్లు దైవ సందేశమందించారు. కొవ్వొత్తులు చేతపట్టుకొని దైవ గీతాలను ఆలపించారు. అనంతరం కేక్‌ను కట్ చేశారు. ఈ కార్యక్రమంలో చల్లగుండ్ల ట్రస్ట్ నిర్వాహకుడు చల్లగుండ్ల శ్రీనివాసరావు పాల్గొన్నారు.



## బ్యాడ్మింటన్‌లో శివాని విద్యార్థుల ప్రతిభ

**గురజాల, డిసెంబరు 22 ప్రభాతవార్త:** విజయవాడలో బుధవారం జరిగిన జగనన్న క్రీడా సంబరాల్లో తమ పాఠశాల విద్యార్థుల స్రవంతి, దీపిక బ్యాడ్మింటన్‌లో గెలుపొందినట్లు పట్టణంలోని శివాని పాఠశాల డైరెక్టర్ రవిబాబు తెలిపారు. గెలుపొందిన విద్యార్థులకు మంత్రి రోజా చేతుల మీదుగా బహుమతులు అందించారన్నారు. గెలుపొందిన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.




## కృష్ణానదిలో పడి వ్యక్తి మృతి

**గురజాల, డిసెంబరు 22 ప్రభాతవార్త:** మండలంలోని దైద శ్రీ అమరలింగేశ్వరస్వామి ఆలయం వద్ద గల కృష్ణానదిలో గురువారం ఓ వ్యక్తి పడి మృతిచెందాడు. పిడుగురాళ్ల పట్టణానికి చెందిన మాశెట్టి సుబ్బారావు (60) అమరలింగేశ్వరస్వామిని దర్శించుకునేందుకు దైదకు వచ్చాడు. అక్కడ కృష్ణానదిలో స్నానమాచరించేందుకు దిగి మృతిచెందాడు. ప్రమాదవశాత్తూ కాలుజారి మృతిచెందాడా లేదా అప్పుల బాధ తాళలేక ఆత్మహత్య చేసుకున్నాడా అనే కోణంలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలి

**నరసరావుపేట, డిసెంబర్ 22 ప్రభాతవార్త :** విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం పట్టణ శివారులోని రెడ్డిబాలుర హాస్టల్‌ను సిఎం జగన్‌మోహన్‌రెడ్డి 50వ పుట్టిన రోజు వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలను పంచిపెట్టారు. అదే విధంగా విద్యార్థులకు నోట్ పుస్తకాలను ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కొమ్మసాని కమలాకరరెడ్డి, కాపులపల్లి ఆదిరెడ్డి, హాస్టల్ నిర్వాహకులు పాల్గొన్నారు.



విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే గోపిరెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు ఎన్నో ఆశలతో చదువుకునేందుకు విద్యార్థులను నరసరావుపేటకు పంపడం జరిగిందని తెలిపారు. హాస్టల్‌లో ఉన్న విద్యార్థులు వసతులను వినియోగించుకోవాలని సూచించారు. విద్యార్థులకు అవసరమైన లైబ్రరీ, ప్లే గ్రౌండ్, వ్యాయామశాల, హాట్ వాటర్ వంటివి ఏర్పాటు చేస్తామన్నారు. విద్యార్థులు కమిటీగా ఏర్పడి మెనూను తయారు చేసుకోవాలన్నారు. విద్యార్థులు విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలన్నారు. ప్రస్తుతం విద్యార్థులకు ఎన్నో ఉన్నత అవకాశాలు, ఉద్యోగాలకు సంబంధించిన మార్గాలు ఉన్నాయన్నారు. ప్రధానంగా విదేశాలలో ఉద్యోగ అవకాశాల ద్వారా నెలకు లక్షల రూపాయలు సంపాదించే అవకాశం ఉందని వాటిని సాధించాలని ఎమ్మెల్యే గోపిరెడ్డి తెలియజేశారు. అనంతరం మండలంలోని కేసానుపల్లి గ్రామంలో జరిగిన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ పుట్టినరోజు వేడుకల్లో ఆయన పాల్గొన్నారు.

# పక్షపాతం లేకుండా మాచర్ల సంఘటనపై ఎస్పీ చర్యలు తీసుకున్నారు

**నరసరావుపేట టౌన్, డిసెంబర్ 22 ప్రభాతవార్త :** పక్షపాతం లేకుండా మాచర్ల సంఘటనపై ఎస్పీ చర్యలు తీసుకున్నారని జిల్లా పోలీస్ అసోసియేషన్ నాయకులు మాణిక్యాలరావు, కోశాధికారి సువర్ణరావు, సభ్యురాలు అప్పమ్మలు అన్నారు. జిల్లా ఎస్పీ కార్యాలయ ఆవరణలో గురువారం జరిగిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ నెల 16వతేదీన మాచర్లలో జరిగిన దాడుల ఘటన స్థలికి ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి హుటాహుటిన చేరుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా శాంతిభద్రతలను పరిరక్షించారన్నారు. టిడిపి పార్టీ వారు ఎలాంటి అనుమతులు లేకుండా ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యక్రమం చేయడం వల్ల సమస్య తలెత్తిందన్నారు. టిడిపి అధ్యక్షులు చంద్రబాబునాయుడు, పార్టీ నేతలు మాచర్ల దాడి సంఘటనపై లేనిపోని ఆరోపణలు ఎస్పీపై చేయడాన్ని వారు ఖండించారు. తొమ్మిది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబునాయుడు ఎస్పీ రవిశంకర్‌రెడ్డిని అసమర్థుడు అని అనడం అధికారుల పట్ల ఎంత ప్రేమ ఉందో తెలుస్తుందన్నారు. అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు.



# రామిరెడ్డిపాలెంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**రొంపిచర్ల, డిసెంబర్ 22 ప్రభాతవార్త :** మండలంలోని రామిరెడ్డిపాలెం గ్రామంలో గురువారం నూతన చర్చిని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. అదే విధంగా అక్కడ జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక ప్రార్ధనలలో ఆయన పాల్గొన్నారు. కేక్ కట్‌చేసి క్రిస్మస్ శుభాకాంక్షలను తెలియజేశారు. మహిళలకు, పాస్టర్లకు చీరలు, నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రేమ, కరుణ ప్రపంచానికి పరిచయం చేసిన మహోన్నత వ్యక్తి ఏసుక్రీస్తు అని అన్నారు. ప్రపంచంలోని అన్ని దేశాలలో క్రిస్మస్ జరుపుకుంటారని తెలియజేశారు. ప్రభువైన ఏసుక్రీస్తు దావీదు పట్టణంలో జన్మించారని తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర వ్యాప్తంగా చర్చిల అభివృద్ధికి సిఎం జగన్ రూ.175 కోట్ల నిధులను కేటాయించారని తెలిపారు. చర్చిల నిర్మాణం, మరమ్మత్తులు, ఇతర పనులకు నిధులు కేటాయిస్తుందన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో రూ.కోటి నిధులను చర్చిలకు కేటాయించినట్లు తెలిపారు. అదే విధంగా పాస్టర్లకు సిఎం జగన్ ఇళ్ళ స్థలాలు కేటాయించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓ పడాల సుబ్బారెడ్డి, జెడ్పీటీసీ పిల్లి ఓబుల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# జై భీమ్ భారత పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా గోదా జాన్‌పాల్

**నరసరావుపేట టౌన్, డిసెంబర్ 22 ప్రభాతవార్త :** జై భీమ్ భారత పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నరసరావుపేట నుండి గోదా జాన్‌పాల్‌ను రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షులు ఎం.జయకుమార్, అధినేత శ్రావణ్‌కుమార్‌లు ప్రకటించారు. రాష్ట్రంలో 175 అసెంబ్లీ నియోజకవర్గాలు, 25 పార్లమెంట్ స్థానాలు ఉండగా వాటిలో 30 అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థులను, ఐదు పార్లమెంట్ నియోజకవర్గ అభ ్యర్థులను ఖరారు చేశారు. ఈ సందర్భంగా జాన్‌పాల్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా నియోజకవర్గంలోని పేద, బడుగు, బలహీన వర్గాల సమస్యల పరిష్కారానికి పోరాటం చేస్తున్నట్లు తెలిపారు. తనను అసెంబ్లీ అభ్యర్థిగా ప్రకటించిన పార్టీ అధినేత శ్రావణ్‌కుమార్‌కు జయకుమార్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గంలో మండల, గ్రామ, బూత్ కమిటీలను ఏర్పాటు చేస్తామన్నారు. పేదల సమస్యల పరిష్కారానికి పార్టీ కృషి చేస్తుందని జాన్‌పాల్ ఈ సందర్భంగా తెలియజేశారు.



# పేదల సంక్షేమాన్ని ప్రభుత్వం గాలికి వదిలేసింది

**నరసరావుపేట, డిసెంబర్ 22 ప్రభాతవార్త :** పేదల సంక్షేమాన్ని ప్రభుత్వం గాలికి వదిలేసిందని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. గురువారం కొండకావూరు, గురవాయపాలెం గ్రామాలలో పర్యటించారు. ఇదేం కర్మ రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అరవింద్‌బాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. గడిచిన మూడేళ్ళుగా సంక్షేమం ఆగిపోయిందన్నారు. రైతులకు రాయితీ ఇవ్వడం లేదన్నారు. ముస్లింలకు రంజాన్ తోఫా, క్రైస్తవులకు క్రిస్మస్ తోఫా, హిందువులకు పండుగ తోఫాను నిలిపివేశారని తెలిపారు. గడిచిన మూడేళ్ళుగా పేద ప్రజల కొరకు ఏమి చేయలేదన్నారు. పదేపదే విద్యుత్ ఛార్జీలు, నిత్యావసర సరుకుల ధరలు, గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలు పెంచి పన్నులపై పన్నుల భారం మోపడం శోచనీయమన్నారు. రాష్ట్రంలో యువత భవిష్యత్తు అంధకారంగా మారిందన్నారు. రామన్న రాజ్యం తెచ్చేందుకు చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిగా చేసుకోవాలని డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు గ్రామస్తులకు పిలుపునిచ్చారు.




# రొంపిచర్లలో పర్యటించిన డాక్టర్ అరవింద్‌బాబు

**రొంపిచర్ల, డిసెంబర్ 22 ప్రభాతవార్త :** రొంపిచర్ల మండలంలో గురువారం టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు పర్యటించారు. మండలంలోని నల్లగార్లపాడు, పరగటిచర్ల గ్రామాలలో ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్ళి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో ప్రశ్నిస్తే దాడులు, దౌర్జన్యాలు చేస్తున్నారన్నారు. అదే విధంగా అమాయకులపై అక్రమ కేసులు పెడుతున్నారని విమర్శించారు. హత్యా రాజకీయాలకు తెగపడుతున్నారని తెలిపారు. కొద్దికాలంలోనే తెలుగుదేశంపార్టీ అధికారంలో కి వస్తుందన్నారు. ప్రజలు తెలుగుదేశం పార్టీ వైపు ఉన్నారని డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# సిఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

## - మంత్రి విడదల రజిని

**చిలకలూరిపేట, డిసెంబర్22, ప్రభాతవార్త:** నియోజకవర్గ పరిధిలో వివిధ గ్రామాలకు చెందిన 29మందికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరు అయిన 20లక్షల 33వేల రూపాయిలు చెక్కులను గురువారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని భాదితులకు అందచేశారు. ఈ సందర్భంగా చెక్కులు అందుకున్నవారు కష్టకాలంలో తమకు సహాయం అందించినందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి, వాటిని మంజూరు చేయించిన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజినికి ధన్యవాదాలు తెలిపారు.



# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**చిలకలూరిపేట, డిసెంబర్22, ప్రభాతవార్త:** పేద ప్రజలకు జగనన్న నూతన ఆరోగ్యవిధానం ద్వారా ఇంటికే వైద్య సహాయం అందించడం జరుగుతుందని రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. చిలకలూరిపేట పట్టణంలో పురుషోత్తమపట్నం ప్రాధమిక హెల్త్ సెంటర్‌లో నూతనంగా క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ కోరకుబస్‌ను ఎర్పాటుచేసి దాని ద్వారా ప్రజల వద్దకు వెళ్లి క్యాన్సర్ వ్యాది నిర్ధారణ పరీక్షలను చేయిసు ్తన ్నట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలో ఇప్పటివరకు వందలాదిమందికి పలు గ్రామాలలో క్యాన్సర్ నిర్ధారణ పరిక్షలు చేయటం జరిగిందన్నారు. వారిలో షుమారు 300మందికి ప్రాధమికంగా క్యాన్సర్ వ్యాధి మూలాలు కనుగొన్నట్లు ఆమె వివరించారు. వారందిరికి ఉచితంగా క్యాన్సర్ నివారణకు కావలసిన అన్ని సౌకర్యాలను ప్రభుత్వంనుంచి ఎర్పాటు చేస్తున్నట్లు వివరించారు. వైద్యఆరోగ్యరంగంలో రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నూతన వరవడిని సృష్టించారని ఆమె తెలిపారు. దీనిద్వారా పేదలందరికి వైద్య సదుపాయం ఉచితంగా అందుబాటులోకి వచ్చిందన్నారు. గురువారం పట్టణంలోని 22వ వార్డులో గడప గడపకు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న మంత్రి విడదల రజినికి వార్డులోని ప్రజలు, కార్యకర్తలు,మహిళలు, యువకులు ఘనస్వాగతం పలికారు.సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి శంకుస్దాపన చేశారు.కార్యక్రమంలో మున్సి పల్ కమీషనర్ చుక్కల గోవిందరావు, మున్సిపల్ డిఈ తోట వెంకటరమణ, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.



# 19వ వార్డులో 'ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి '

**చిలకలూరిపేట, డిసెంబర్22, ప్రభాతవార్త:** ఒక్క ఛాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని అధోగతిపాలు చేశారని నియోజకవర్గ టిడిపి సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ కరిముల్లాలు అన్నారు. బుధవారం రాత్రి పట్టణంలోని 17,19వ వార్డులలో 'ఇదేమి ఖర్మమన రాష్టానికి ' కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వార్డు పరిధిలోని ప్రతి ఇంటికి వెళ్లి ఇదేమిఖర్మ క్యాలెండర్, కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. అదేవిధంగా వార్డు పరిధిలోని సమస్యలను పరిశీలించడమే కాకుండా వారిని అడిగి కూడా సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్య క్రమంలో వార్డు అధ్యక్ష, కార్యదర్శులు షేక్ అబ్దుల్ భాష, యలగాల ఏసుబాబు, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి పఠాన్ సమద్‌ఖాన్, నియోజకవర్గ మైనారిటి సెల్ అధ్యక్షుడు షేక్ జానీభాష, మాజీ కౌన్సిలర్ అబ్దుల్ రజాక్, టిడిపి నాయకులు మద్దిబోయిన శివ రాచపూడి రమేష్‌బాబు, ఆదిమూలం సాంబశివరావు, షేక్ జాఫర్, సాధిక్, వార్డు పార్టీ నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా గురువారం సాయంత్రం పట్టణంలోని రాష్ట్రానికి ఇదేంఖర్మ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ ప్రధానకార్యదర్శి పఠాన్ సమద్‌ఖాన్, ఐటిడిపి నాయకులు మారెళ్ల అప్పారావు, టిడిపి నాయకులు ముల్లా కరిముల్లా, పిల్లి లెనిన్, తన్నీరు పుల్లారావు పాల్గొన్నారు.



# మహిళకు ఆర్థిక సహాయం అందజేత

**చిలకలూరిపేట, డిసెంబర్22, ప్రభాతవార్త:** అనారోగ్యంతో దీర్ఘకాలిక వ్యాధుల బారినపడి బాధపడుచున్న వారికి వైద్య ఖర్చుల నిమిత్తం తమవంతు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు జ్ఞానేశ్వర ఫౌండేషన్ ఛైర్మన్ షేక్ జాన్‌సైదా అన్నారు. గురువారం పట్టణంలోని సుభాని నగర్‌నందు అనారోగ్యంతో బాధపడుచున్న 8మంది మహిళలకుఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒక్కొక్కరికి రూ5వేలు వంతున 8మందికి రూ40వేల రూపాయిలను జాన్‌సైదా అందచేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, వైసిపి నాయకుడు గొంటు శ్రీనివాసరెడ్డి, బివి రెడ్డి, షేక్ కరిముల్లా, యన్‌వి రత్నారెడ్డి, షేక్ కాలేషావలి, మానుకొండ శేషిరెడ్డి, శ్రీకంత్‌రెడ్డి, షేక్ మోహిద్దిన్,యూసుఫ్, వలి, వైయస్ జగన్ అభిమానులు పాల్గొన్నారు.



# రైతు పక్షపాతి కార్యక్రమాన్ని నియోజకవర్గంలో ప్రజలకు వివరించేందుకు పర్యటన

**చిలకలూరిపేటటౌన్, డిసెంబర్22, ప్రభాతవార్త:** జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాలలో భరోసా నింపేందుకు 3వేలకుపైగా కుటుంబాలకు ఒక్కొక్కరికి లక్షరూపాయిల వంతున ఆర్థిక సహాయం అందచేస్తున్న కార్యక్రమాన్ని నియోజకవర్గంలోని ప్రజలకు వివరించేందుకు నియోజకవర్గంలోపలు గ్రామాలలో పర్యటిస్తున్నట్లు గురువారం విలేకరులకు జనసేన నియోజకవర్గ నాయకలు పెంటేల బాలాజి తెలిపారు. అదేవిధంగా రాబోయే జనసేన ప్రభుత్వంరైతుల కోసం ఏమిచేయబోతుందో, వ్యవసాయిన్ని లాభసాటిగా చేసే విధానాల గురించి రైతులందరికి వివరించడం జరుగుతుందని తెలిపారు. శుక్రవారం నియోజకవర్గపరిధిలోని పురుషోత్తమపట్నం, పోతవరం, మద్దిరాల, యడవల్లి, కట్టుబడివారిపాలెం, కమ్మవారిపాలెం, గంగన్నపాలెం, కావూరు, లింగంగుంట్ల, గణపరవం, నాదెండ్ల, సొలస, సంకురాత్రిపాడు, పుట్టకోట, కొండవీడు, యడ్లపాడు, కారుచోల గ్రామలలో పర్యటించడం జరుగుతుందని ఆయన వివరించారు. కావుననియోజకవర్గ పరిధిలోని మండల నాయకులు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొనవలసినదిగా బాలాజీ కోరారు.



# క్రిస్మస్ పాటల పోటీలలో విజేతలకు బహుమతులు

**చిలకలూరిపేట, డిసెంబర్22, ప్రభాతవార్త:** పట్టణంలోని అంబేద్కర్ భవన్‌లో టిడిపి నాయకుడు అందెలశౌరి ఆధ్వర్యంలో క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని క్రైస్తవపాటలపోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా బి రాజేశ్వరరావు (ఐఆర్ఎస్) పాల్గొని క్రిస్మస్ సందేశాన్ని ఇచ్చి క్రిస్మస్ కేక్‌ను కట్‌చేశారు. ఈ సందర్భంగా సమాజసేవకులు చుక్కా విన్సెంట్‌పాల్, చిలకలూరిపేట విద్యాసంఘం అధ్యక్షుడు తేళ్ల సుబ్బారావులను ఘనంగా సత్కరించారు. అనంతరం పాటలపోటీలలోవిజేతలకు బహుమతులు అందచేశారు. ఈ కార క్రమంలో కె ప్రేమసాగర్, గోరంట్లనారాయణ, దార్ల రాజేష్, కె శాంతిసాగర్, కె సూర్యవర్ధనరావు, సాతులూరి కోటి,సాతులూరి రవి, బి జాకబ్, కె పిచ్చయ్య, జి శ్రీను పాల్గొన్నారు.

# వినుకొండ మార్కెట్‌యార్డు ఛైర్మన్, వైస్ ఛైర్మన్లకు ఘన సన్మానం

**నూజెండ్ల, డిసెంబర్22, ప్రభాతవార్త:** పార్టీ బలోపేతానికి కష్టపడి పనిచేసే ప్రతి నాయకుడు,కార్యకర్తకు వైకాపా అండగా ఉండి సముచిత పదవులతో గౌరవిస్తుందని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. వినుకొండ వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్, వైస్ ఛైర మ్నన్లుగా పదవీ బాధ్యతలు స్వీకరించిన బత్తుల వెంకటేశ్వర్లు( చిన్నబ్బాయి), కొమ్మిరిశెట్టి రామారావులకు మండల వైకాపా నాయకులు ఆధ్వర్యంలో సన్మాన అభినందన సభ కార్యక్రమం మండలంలోని ఐనవోలు సొసైటీ కార్యాలయంలో గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే బొల్లా ఈ సందర్భంగా వారిరువురును పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానిచారు. ప్రజల కోసం పని చేసే పార్టీ వైకాపా అని బలోపేతానికి కృషి చేసే ప్రతి ఒక్కరికీ మంచి గుర్తింపు ఉంటుందన్నారు. అంకితభావంతో పని చేసి ప్రజల మన్ననలు పొందాలన్నారు. కార్యక్రమంలో నియోజవకర్గ స్థాయి నాయకులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కాశీ నాయన ఆశ్రమంలో 2న సత్యనారాయణస్వామి వ్రతం

**వినుకొండ, డిసెంబర్22, ప్రభాతవార్త:** ఏనుగుపాలెం రోడ్డులోని శ్రీ కాశీ నాయనస్వామి అవధూత నిత్యాన్నదాన ఆశ్రమం నందు నిర్వాహక కమిటీ సమావేశం గురువారం జరిగింది. జనవరి 2న ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆశ్రమంలో సత్యనారాయణ వ్రతం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆసక్తి గల వారు ఈ నెల 30వ తేది లోపు పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. వివరాలకు సెల్: 9494551963, 9849514347, 9247350557 సంప్రదించాలన్నారు. సమావేశంలో పురోహితులు యడవల్లి శ్రీనివాసశర్మ, గాలి శ్రీనివాసరావు, అన్నాప్రగడ సూర్యప్రకాశరావు, గజవల్లి నాగ పవన్ తదితరులు పాల్గొన్నారు.



# ఎస్టీయు ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకులు

**వినుకొండ, డిసెంబర్22, ప్రభాతవార్త:** ఎస్టీయు మండల శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని తెలుగు బాప్టిస్ట్ చర్చి నందు సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎస్టీయు పూర్వ రాష్ట్ర అధ్యక్షులు జోసఫ్ సుధీర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అలాగే ఎంఈవో జ ్రఫుల్లా, ఎస్టీయు ప్రధాన కార్యదర్శి చంద్రజిత్‌యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, హెచ్ఎం అన్నపూర్ణమ్మ, సత్తార్, భాస్కర్, ప్రసాద్, వేముల ఆంజనేయులు, మోజెస్ తదితరులు పాల్గొన్నారు. కేక్ కట్ చేసి సంఘ కాపరి క్రిస్మస్ సందేశం అందించారు.



# వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో బహుమతులు

**వినుకొండ, డిసెంబర్22, ప్రభాతవార్త:** వినియోగదారుల దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయిలో జరిగిన వ్యాసరచన, వక్తృత్వ పోటీల్లో స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజి విద్యార్థులు ప్రతిభ కనబర్చి ప్రధవ, ద్వితీయ, తృతీయ బహుమతులు జిల్లా జాయింట్ కలెక్టర్ చేతుల మీదుగా అందుకోవడం జరిగిందని ప్రిన్సిపల్ టి. ప్రభాకర్ తెలిపారు. ఈ మేరకు విద్యార్థులను అభినందించారు.



# ఎస్సై,కానిస్టేబుల్ అభ్యర్థులకు వయోపరిమితి పెంచాలని వినతి

**వినుకొండ, డిసెంబర్22, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఎస్సై, కానిస్టేబుల్ నోటిఫికేషన్ల భర్తీకి అభ్యర్థుల వయోపరిమితి పెంచాలని కోరుతూ మజ్లీస్ పార్టీ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మండల తహశీల్దార్ కారా ్యలయంలో డిటికి వినతిపత్రం అందజేశారు. వయోపరిమితి పెంచకపోతే అధిక సంఖ్యలో నిరుద్యోగులు నష్టపోయే అవకాశం ఉందని తెలిపారు. కార్యక్రమంలో మజ్లీస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పురపాలక సంఘ పరిధిలో వాలంటీర్ల భర్తీకి దరఖాస్తులు


**నరసరావుపేట, డిసెంబర్ 22 ప్రభాతవార్త :** పురపాలక సంఘ పరిధిలో ఖాళీగా ఉన్న వార్డు వాలంటీర్లను భర్తీ చేసేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ డి.రవీంద్ర గురువారం తెలిపారు. ప్రభుత్వం ఈ మేరకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. పురపాలక సంఘ పరిధిలో 11 ఎస్.టి.కి సంబంధించిన వారికి రిజర్వు చేసిన ఖాళీలను భర్తీ చేసేందుకు ఆ కులాల నుండి దరఖాస్తులు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎస్ఎస్‌సి లేదా ఆ పై చదివి ఉత్తీర్ణులై ఉండాలన్నారు. 18-35 సంవత్సరాలలోపు వయస్సు కలిగి ఉండాలన్నారు. డిసెంబర్ 22వతేదీ నుండి 29వ తేదీ వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందని, నోటిఫికేషన్‌ను వార్డు సచివాలయాల నందు పురపాలక సంఘ కార్యాలయ నోటీస్ బోర్డు నందు ఉంచామని కమిషనర్ డి.రవీంద్ర తెలియజేశారు.

# హరిహర ఫుడ్ కోర్టు ప్రారంభం

**నరసరావుపేట, డిసెంబర్ 22 ప్రభాతవార్త :** పట్టణంలోని ఎల్‌బి మార్కెట్ సెంటర్‌లో గురువారం వైకాపా నాయకులు రామిశెట్టి కొండా ఏర్పాటు చేసిన హరిహర ఫుడ్ కోర్టును రాష్ట్ర మంత్రి అంబటి రాంబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఫుడ్‌కోర్టులో నూతన ఏ/సి రూమ్‌ను ఆయన ప్రారంభించారు. ఫుడ్‌కోర్టు నిర్వాహకులు కొండాను అభినందించారు. మంత్రి అంబటి మాట్లాడుతూ మార్కెట్ సెంటర్‌లో మంచి ఫుడ్‌కోర్టు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అనంతరం కార్యక్రమంలో మంత్రి రాంబాబుకి నిర్వాహకులు రామిశెట్టి కొండా మెమోంటోను అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్.కె.ఆంజనేయులు, బొబ్బిలినాయుడు, బంగారయ్య తదితరులు పాల్గొన్నారు.

# వేదపాఠశాలలో ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు

**చిలకలూరిపేట, డిసెంబర్22, ప్రభాతవార్త:** పట్టణంలోని వేదపాఠశాలలో గురువారం గణితశాస్ర ్త పితామహుడు రామానుజన్ పుట్టినరోజు సందర్భంగా గణిత దినోత ్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చి త్రపటానికి పాఠశాల డైరక్టర్ శ్రీగిరి పెర్సి స్వరూప, అకడమిక్ డైరక్టర్ డాక్టర్ సత్యదీప్తి పూలమాలవేసినివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ గణితం జీవితంలో ఒక భాగమని దానిపై పట్టు సాధిస్తే అత్యున్నత శ్రేణిని పొందటం సులభమని వివరించారు.భారతదేశ ఆణిముత్యం శ్రీనివాస రామానుజన్ సాధించిన గణిత శాస్త్ర పద్ధతులు ప్రపంచ మేధావులను సైతం ఆకట్టుకున్నాయని వారు వివరించారు. ఆయన జన్మదినాన్ని డిసెంబర్ 22వ తేదీ గణిత దినోత్సవంగా జరుపుకుంటున్నామని వారు తెలిపారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ డి వాణి, వైస్ ప్రిన్సిపల్ గౌస్, విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయబృందం పాల్గొనారు. అదేవిధంగా పట్టణంలోని సుగాలికాలనీలో ఉన్న మున్సిపల్ హైస్కూల్‌లో గణిత దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రామానుజన్ చిత్రపటానికి వ్యాపారవేత్త, భామఫ్యాషన్ అధినేత కొంజేటి వెంకటరత్నం పూలమాలవేసి నివాళులు అర్పించి అనంతరంవిద్యార్థులకు పుస్తకాలు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో జెవివి జిల్లా అధ్యక్షుడు దార్ల బుజ్జిబాబు, రోటరిమాజీ అధ్యక్షుడు బి చెంచుపున్నయ్య, గణిత శాస్త్ర ఉపాధ్యాయుడు కె తిరుపతిస్వామి, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయునీ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# కార్పోరేట్ శక్తులకు కొమ్ముకాస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

**: జంగాల అజయ్‌కుమార్**

**పెదకూరపాడు, డిసెంబర్ 22 ప్రభాతవార్త :** కార్పోరేట్ శక్తులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొమ్ముకాస్తున్నాయని రాష్ట్ర సిపిఐ కార్యవర్గ సమితి సభ్యులు జంగాల అజయ్‌కుమార్ అన్నారు. పెదకూరపాడు మండల పరిధిలోని 75 తాళ్ళూరు చల్లపల్లి ప్రసాదరావు సిపిఐ కార్యాలయంలో గురువారం పెదకూరపాడు నియోజకవర్గ సిపిఐ కార్యవర్గ కౌన్సిల్ సభ్యుల ముఖ్య నేతల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పెదకూరపాడు నియోజకవర్గ సిపిఐ కార్యవర్గ సభ్యులు శరన్ విజయ అధ్యక్షత వహించగా జంగాల అజయ్‌కుమార్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలోకి రాక ముందు అన్నివర్గాల ప్రజల ఓట్లు దండుకొని అధికారంలోకి



వచ్చాక ప్రజలపై ఆర్థికంగా భారాలు మోపి ప్రజలను శనిలా పీడిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వైకాపా, బిజెపి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకోవాలన్నారు. ముఖ్యంగా ఈనాటి రాష్ట్ర ప్రభుత్వం అమరావతి రాజధానిపై స్పష్టమైన ప్రకటన ఇచ్చి అమరావతిని రాజధానిగా కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. పల్నాడు జిల్లా సిపిఐ కార్యదర్శి ఏ.మారుతీవరప్రసాద్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా జరుగుతున్న సిపిఐ 98వ వ్యవస్థాపక దినోత్సవాన్ని వాడవాడలో ఎర్రజెండాలు ఎగురవేయాలని సిపిఐ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈనాటి ప్రభుత్వం పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచుకుంటూ పోతూ ప్రజలపై భారాలు మోపారన్నారు. పల్నాడు జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి, ప్రజా నాట్యమండలి కార్యదర్శి బైరవపట్నం రామకృష్ణ, కాసా రాంబాబు, షేక్.హుస్సేన్‌లు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో సిపిఐ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని, పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అజయ్‌కుమార్, మారుతీరావు, పానయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

**క్రోసూరు, డిసెంబర్ 23 ప్రభాతవార్త :** మండలంలోని అందుకూరు గ్రామంలో గల ఇమ్మానుయేలు శతవార్షికత లూథరన్ దేవాలయంలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి క్రిస్మస్



శుభాకాంక్షలను తెలియజేశారు. ఎమ్మెల్యే శంకరరావు మాట్లాడుతూ ప్రజలు కక్షలు, కార్పణ్యాలు వీడి ఏసుక్రీస్తు చూపిన ప్రేమ మార్గంలో నడవాలన్నారు. ప్రతి ఒక్కరూ ప్రేమ, కరుణ, దయ కలిగి ఉండాలన్నారు. ఏసుప్రభు బోధనలను పాటించాలన్నారు.

# క్రీస్తు మార్గం ఎందరికో ఆదర్శనీయం

**- సెమీ క్రిస్మస్ వేడుకల్లో యువనేత డాక్టర్ కోడెల శివరామ్**

**సత్తెనపల్లి, డిసెంబర్ 22 ప్రభాతవార్త :** క్రీస్తు సందేశం ప్రపంచ శాంతికి మూలమని, ఆయన నడిచిన మార్గం అందరికి ఆదర్శనీయమని సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు, యువనేత డాక్టర్ కోడెల శివరామ్ వెల్లడించారు. పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు తన తండ్రి స్వర్గీయ డాక్టర్ కోడెల శివప్రసాదరావు ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం నియోజకవర్గ సెమీ క్రిస్మస్ వేడుకలు అత్యంత అట్టహాసంగా జరిగాయి. కార్యక్రమానికి నియోజకవర్గంలోని వివిధ క్రైస్తవ సంఘాల మత పెద్దలు, పాస్టర్లు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమ నిర్వాహకులు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, యువనేత డాక్టర్ కోడెల శివరామ్ మాట్లాడుతూ సమాజంలో మంచి అన్నది పెరగాలి, తోటి వారికి




సహాయపడాలి, అందరూ శాంతి మార్గంలో నడవాలి అని చెప్పిన మహనీయుడు ఏసుప్రభు అని కొనియాడారు. రాష్ట్రంలో రాక్షస పాలన పోయి చంద్రన్న పాలన రావాలని మనస్ఫూర్తిగా ఆ ప్రభువుకి ప్రార్థన చేసినట్లు యువనేత డాక్టర్ కోడెల శివరామ్ తెలిపారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో ఉన్న క్రైస్తవ సోదరీ సోదరులందరికీ క్రిస్మస్ కానుకగా రేషన్ షాపుల్లో పండుగ కానుకగా వారి కోసం ప్రత్యేకంగా కిట్లు ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం క్రైస్తవుల ఓట్లను నమ్మించి వేయించుకొని వారికి అంటూ సంవత్సరానికి ఒకసారి వచ్చే పండుగకు కనీసం పండుగ కానుకలు ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. రాబోయేది చంద్రన్న ప్రభుత్వమేనని తాను నియోజకవర్గంలో పర్యటిస్తున్న అన్ని గ్రామాల్లో కూడా క్రైస్తవ సోదరీ సోదరీమణులు అందరూ తెలుగుదేశం ప్రభుత్వం రావాలని ముక్తకంఠంతో కోరుకుంటున్నారని తెలిపారు. అనంతరం వివిధ క్రైస్తవ సంఘాల ప్రతినిధులు, మత పెద్దలు, పాస్టర్లు వారి యొక్క దేవుని వాక్య సందేశాన్ని తెలిపారు. చివరిగా కార్యక్రమానికి హాజరైన ముఖ్యఅతిథులను యువనేత డాక్టర్ కోడెల శివరామ్ సత్కరించారు. అనంతరం మత పెద్దలు, సంఘస్తులు, కార్యక్రమ ముఖ్యఅతిథి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యవర్గ సభ్యులు మానుకొండ శివప్రసాద్ చే యువనేత డాక్టర్ కోడెల శివరామ్ కేక్ కటింగ్ కార్యక్రమం చేపట్టి కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమానికి హాజరైన క్రైస్తవ సోదరీ సోమరీమణులందరికీ అన్నదాన కార్యక్రమాన్ని స్వయంగా యువనేత డాక్టర్ కోడెల శివరామ్ ప్రారంభించారు. కార్యక్రమంలో కోడెల వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, తెలుగు మహిళ, తెలుగుయువత నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గణపవరం హైస్కూల్‌లో గణిత దినోత్సవ వేడుకలు

**నాదెండ్ల, డిసెంబర్22,ప్రభాతవార్త:** మండలంలోని గణపవరం కెల్లంపల్లి భద్రాచలం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం జాతీయ గణిత దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణిత శాస్త్ర పితామహుడు రామానుజన్ చిత్రపటానికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి సత్యనారాయణ, గణిత శాస్త్ర ఉపా ధ్యాయుడు కెవి రమణలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామానుజన్ గణిత ప్రపంచంలో బారత్‌కు ఎనలేని ఖ్యాతిని ఆరి ్జంచారని అందుకే ఆయన జయంతిని డిసెంబర్22 జాతీయ గణిత దినోత్సవంగా నిర్వహించుకుంటున్నామని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు గణిత శాస్త్ర ంలో క్విజ్ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందచేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరి ంచాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె శ్రీనివాసరావు, జి ఉషారాణి, ఎల్ నాగేశ్వరరావు, వై శ్రీనివాసరావు, స్నేహలతారెడ్డి , వేణుగోపాల్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అనాథ పిల్లల, వృద్ధుల ఆశ్రమంలో అన్నదానం


**రాజుపాలెం, డిసెంబర్ 22 ప్రభాతవార్త :** మండలంలోని కొండమోడు గ్రామంలో గల వీరమ్మ కాలనీలోని దీనమ్మ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ నిర్వహిస్తున్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అనాథ పిల్లల, వృద్ధుల ఆశ్రమంలో గురువారం అన్నదాన కార్యక్ర మం జరిగింది. ఓ దినపత్రిక ఎడిటర్



రామిశెట్టి శ్రీనివాసరావు తండ్రి కోటేశ్వరరావు రెండవ వర్ధంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆశ్రమంలోని వృద్ధులకు, చిన్నారులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉంగరాల కార్తీక్‌నాయుడు, బత్తుల సాంబశివరావు, పోలూరి వెంకటేశ్వర్లు, చెన్నకేశవరావు, చెవుల వెంకట మస్తాన్‌రావు, చెవుల అంకమ్మరావు, ఆశ్రమం ఛైర్మన్ గరికపాటి శంకరరావు పాల్గొన్నారు.

# జెడ్పీ పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు

**క్రోసూరు, డిసెంబర్ 22 ప్రభాతవార్త :** మండలంలోని ఊటుకూరు గ్రామంలో గల జెడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉప విద్యాశాఖాధికారి ఎన్.వెంకటేశ్వర్లు వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కరుణామయుడైన ఏసుక్రీస్తు పాపులకు దూరంగా ఉండాలని, ప్రేమ, పవిత్రత కలిగి తోటి వారిలో కలిసి



జీవించాలని చెప్పారన్నారు. ఏసుక్రీస్తు బోధనలను తెలియజేశారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి క్రీస్తు సందేశాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి ఏసురత్నం, ప్రధానోపాధ్యాయులు ప్రభాకరరావు, జెడ్పీటీసీ జమీలా గఫూర్, సర్పంచ్ సుజాత నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు సురేష్‌కుమార్, సురేష్‌బాబు, ప్రేమవాణి, సైదా నాయక్, విద్యార్థులు పాల్గొన్నారు.

# పెదకూరపాడు 12,13 వార్డుల్లో ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యక్రమం

**పెదకూరపాడు, డిసెంబర్ 22 ప్రభాతవార్త :**

పెదకూరపాడులోని 12,13 వార్డుల్లో ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యక్రమాన్ని టిడిపి నాయకులు నిర్వహించారు. మాజీ శాసనసభ్యులు కొమ్మాలపాటి శ్రీధర్ ఆదేశాల మేరకు కార్యక్రమం జరిగింది. టిడిపి నాయకులు ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. వైకాపా పాలనతో ప్రజలు విసుగుచెందారన్నారు. ఉపాధి కరువై పెరిగిన నిత్యావసరాలు కొనుక్కునే శక్తి లేక ప్రజలు అల్లాడిపోవడం, ఒక వైపు రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయి ఉద్యోగులకు జీతాలు కూడా



ఇవ్వలేని పరిస్థితి నెలకొందన్నారు. కార్యక్రమంలో డిస్ట్రిబ్యూటరీ కమిటీ మాజీ ఛైర్మన్ వడ్లమూడి అప్పారావు, జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి భాష్యం ఆంజనేయులు, రాష్ట్ర డ్వాక్రా, అంగన్‌వాడీ సాధికార సంస్థ ప్రధాన కార్యదర్శి గంగినేని లీలావతి, రాష్ట్ర శాలివాహన సాధికార సమితి కార్య నిర్వాహక కార్యదర్శి మోదుగుల చంద్రశేఖర్, నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షులు షేక్.మౌలాలి, వేమూరి వెంకట్రావు, వైస్ సర్పంచ్ గుంటుపల్లి కోటేశ్వరరావు, మాజీ వైస్ సర్పంచ్ షేక్.మస్తాన్‌షరీఫ్, యూనిట్ ఇన్‌ఛార్జిలు నెల్లూరి మల్లికార్జునరావు, గుండపనేని బాషా, బూత్ కన్వీనర్స్ జాగర్లమూడి రఘు, మొదిన్‌బచ్చా, షేక్.అనీఫ్, పఠాన్ షబ్బీర్, కూరపాటి కోటేశ్వరరావు, గళ్ళా శివనాగరాజు, కొండవీటి ప్రసాద్, దండు శ్రీనివాసరావు, గ్రామ పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు భావన రాంబాబు, మలాట్ రఫీ, పార్టీ కోశాధికారి అవ్వారి ప్రసాద్, సీనియర్ నాయకులు మాగులూరి కృష్ణారావు, బెల్లంకొండ శిషగిరిరావు, సూదిరెడ్డి నరసింహారావు, రామినేని తిరుమల్లేశ్వరరావు, నరిశెట్టి అప్పారావు, మంచినీళ్ళ శ్రీధర్, కూరపాటి వీరయ్య, శాఖమూరి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# సత్తెనపల్లి జై భీమ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా విజయ్‌కుమార్

**సత్తెనపల్లి, డిసెంబర్ 22 ప్రభాతవార్త :** సత్తెనపల్లి జై భీమ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రముఖ న్యాయవాది, పాత్రికేయులు జొన్నలగడ్డ విజయ్‌కుమార్ పేరును ఆ పార్టీ అధినేత, మాజీ న్యాయమూర్తి జడా శ్రావణ్‌కుమార్ ప్రకటించారు. రాష్ట్ర వ్యాప్తంగా తొలి విడతగా 30 మంది ఎమ్మెల్యే అభ్యర్థులను, ఐదుగురు ఎం.పి.అభ్యర్థులను ఖరారు చేశారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ ఎంఏఎల్ఎల్‌బి చదివి 2002లో ఎంఏ ఎకనామిక్స్ పూర్తి చేసి ఓ కళాశాలలో జూనియర్ లెక్చరర్‌గా, మరో



కళాశాలలో డిగ్రీ అధ్యాపకునిగా విధులు నిర్వహించినట్లు తెలిపారు. 2008 నుండి ఓ దినపత్రికలో విలేకరిగా పని చేస్తూ 2015 నుండి న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్నట్లు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం బాధితుల తరపున పోరాడుతున్న న్యాయమూర్తి జడా శ్రావణ్‌కుమార్ ఆలోచనలు నచ్చి ఆ పార్టీలో చేరినట్లు తెలిపారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను గెలిపించాలని కోరారు.

# బలుసుపాడులో ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యక్రమం

**పెదకూరపాడు, డిసెంబర్ 22 ప్రభాతవార్త :** మండలంలోని బలుసుపాడు గ్రామంలో గురువారం ఇదేం కర్మ రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కల్లేపల్లి వెంకటేశ్వరరాజు, మండలపార్టీ అధ్యక్షులు అర్తిమళ్ళ రమేష్, గ్రామ సర్పంచ్ నల్లమేకల సాంబశివరావు, వైస్ ప్రెసిడెంట్ చిన్న వెంకట నాగేశ్వరరావు, గంట పాపయ్య, మద్దిరాల గంగాధర్, మద్దినేని



కోటేశ్వరరావు, షేక్.ముంతాజ్, క్లస్టర్ ఇన్‌ఛార్జి షేక్.అజుముల్లా, బెల్లంకొండ రాంగోపాలరావు, మద్దినేని సత్యం, బండి అప్పారావు తదితరులు పాల్గొని ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకోవడంతో పాటు ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబునాయుడును రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాల్సి న అవసరం మనందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో ఉమ్మనేని మహేశ్వరరావు, తురక రోశయ్య, దాసరి బుజ్జిబాబు, చిలక సరిత, రాయవరపు వెంకటేశ్వరరావు, వెల్లలచెరువు సురేష్, తాళ్ళూరి వసంత, బత్తుల మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ముప్పాళ్ళలో తాగుబోతుల వీరంగం

**సత్తెనపల్లి, డిసెంబర్ 22 ప్రభాతవార్త :** ఇది మండల కేంద్రమైన ముప్పాళ్ళలోని పాఠశాల క్రీడా ప్రాంగణం. అయితే మందుబాబులు పాఠశాలను స్థావరంగా ఏర్పాటు చేసుకొని పీటుగా మద్యం సేవించి మందు బాటిళ్ళను, ప్లాస్టిక్ వ్యర్థాలను పాఠశాల ఆవరణలోనే పడవేసి వెళ్తున్నారు. ఒక పక్క విద్యార్థులు, మరో పక్క దేవాలయాలు ఉన్నప్పటికీ మందుబాబులు మాత్రం ఎక్కడైతే మనకేం మందు కొట్టామా లేదా అన్న రీతిలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. మందు బాటిల్స్, ప్లాస్టిక్ వ్యర్థాలు, తినుబండారాలు, సిగరెట్ పీకలను పడవేయడంతో పాఠశాలకు వచ్చే



విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. పోలీస్ బాస్‌లు ఈ వైపు దృష్టి సారించి మందుబాబుల ఆగడాలను అరికట్టాలని విద్యార్థులు, స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# రాగి జావను సేవించడం వలన ఎముకల బలహీనతను, రక్తహీనతను అరికట్టవచ్చు

**పెదకూరపాడు, డిసెంబర్ 22 ప్రభాతవార్త :** ఆరోగ్యమే మహాభాగ్యము అనే సూక్తిని అనుసరించి పిల్లలకు బలవర్ధక ఆహారం అందించే దానిలో భాగంగా విద్యార్థులు నిత్యం ఆరోగ్యవంతులుగా ఉండాలనే తపనతో మండల విద్యాశాఖాధికారి మేడా శ్రీనివాసరావు చొరవతో స్థానిక ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సహకారంతో కర్ణాటక వారు వితరణ చేసిన రాగిజావను పంపిణీ చేశారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు ఒక్కొక్కరికి 10 గ్రాముల చొప్పున పేరెంట్ కమిటీ



సభ్యులు, ఉపాధ్యాయులు గురువారం అందజేశారు. రాగిజావ సేవించడం వలన ఎముకల బలహీనతను, రక్తహీనతను అరికట్టేందుకు రాగులు ప్రధాన పాత్ర పోషిస్తాయని ప్రధానోపాధ్యాయులు బలుసుపాటి సత్యనారాయణ విద్యార్థులకు తెలియజేశారు. రాగిజావను అందించేందుకు చొరవ తీసుకున్న స్థానిక శాసనసభ్యులు నంబూరు శంకరరావు, మండల విద్యాశాఖాధికారి మేడా శ్రీనివాసరావులకు విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# 93వ రోజుకు చేరిన అన్న క్యాంటీన్

**సత్తెనపల్లి, డిసెంబర్ 22 ప్రభాతవార్త :** తెలుగుదేశంపార్టీ కార్యాలయం వద్ద మాజీ శాసనసభ్యులు వై.వి.ఆంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ గురువారం 93వ రోజుకు చేరింది. పేదలకు, కూలీలకు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలకు అన్న క్యాంటీన్ ద్వారా నాణ్యమైన భోజనం అందిస్తున్నారు. అన్న క్యాంటీన్ పేదల ఆకలి తీరుస్తుందని పలువురు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



# ఘనంగా జాతీయ గణిత శాస్త్ర దినోత్సవం

**పెదకూరపాడు, డిసెంబర్ 22 ప్రభాతవార్త :** అపారమైన మేధస్సుతో భారతదేశ కీర్తిని ప్రపంచ గణిత శిఖరాలపై నిలిపిన వ్యక్తి శ్రీనివాస రామానుజన్ అని 75 తాళ్ళూరు జెడ్పీహైస్కూల్ హెచ్ఎం అంకాళ్ళ శాంత భూలక్ష్మి అన్నారు. గురువారం జాతీయ గణిత దినోత్సవం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ముందుగా గణిత ఉపాధ్యాయులు మురళీకృష్ణ, సాంబశివరావు, వెంకటరమణ, ఉపాధ్యాయ బృందం, పి.సి. ఛైర్మన్ జి.శ్రీనివాసరెడ్డి తదితరులు శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, కేక్ కట్ చేశారు. విద్యార్థులు గణిత ప్రాముఖ్యతపై గేయాలాపన చేశారు. క్విజ్ పోటీలు నిర్వహించారు.

# విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి

**మాచర్ల, డిసెంబరు 22 ప్రభాతవార్త:** రాష్ట్రంలో విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో గురువారం 8వ తరగతి విద్యార్థినులకు ఆయన ట్యాబ్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పీఆర్కే మాట్లాడుతూ పేద విద్యార్థి డబ్బు లేని కారణంగా విద్యను మధ్యలో నిలిపివేయకూడదని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అమ్మఒడి పథకాన్ని



ప్రవేశపెట్టారన్నారు. కోట్లాధి రూపాయలను వెచ్చిస్తూ విద్యార్థులు ఉన్నత విద్యనభ్యసించేందుకు కృషి చేస్తున్నారన్నారు. కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యనందిస్తున్నారన్నారు. నియోజకవర్గ పరిధిలో ట్యాబ్‌ల పంపిణీకి ప్రభుత్వం రూ. 6 కోట్లు ఖర్చు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ బోయ రఘురామిరెడ్డి, వైస్ ఛైర్మన్ పోలూరి నరసింహారావు, బూడిద శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాసశర్మ, జడ్పీటీసీ మల్లుస్వామి, యర్రాకుల సిద్దయ్య, అబ్దుల్ జలీల్, కరిముల్లా, సుబానాసాహెబ్, గట్ల కోటిరెడ్డి, మందా సంతోష్, ఎంఈవో నాగయ్య, హెచ్ఎం ఐవి నాగమణి, ఉప్పలపాడు జాని తదితరులు పాల్గొన్నారు.

# ఏసుక్రీస్తు మార్గం మానవాళికి అనుసరణీయం

**మాచర్ల, డిసెంబరు 22 ప్రభాతవార్త:** ఏసుక్రీస్తు చూపిన మార్గం మానవాళికి అనుసరణీయమని ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని 15వ వార్డులో గాడ్ ఇన్విటేషన్ చర్చి, సెరీన్‌కాలనీలోని క్రీస్తు సంఘం చర్చి



ఆధ్వర్యాన నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. మానవుల పాప క్షమాపణార్థం ఏసుక్రీస్తు శిలువపై ప్రాణాలర్పించారని పాస్టర్లు అన్నారు. భక్తులనుద్దేశించి దైవ సందేశమందించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో ఎమ్మెల్యే పీఆర్కే పాల్గొన్నారు. సెమీ క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ బోయ రఘురామిరెడ్డి, రమేష్, ఏసోబు, రామారావు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# పుల్లారెడ్డికి నివాళులర్పించిన డాక్టర్ రామచంద్రారెడ్డి

**మాచర్ల, డిసెంబరు 22 ప్రభాతవార్త:** మాజీ జడ్పీటీసీ సానికొము ్మ పుల్లారెడ్డి పెదకర్మను గురువారం మాచర్ల పట్టణంలో నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మాచర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ యరమల రామచంద్రారెడ్డి హాజరై పుల్లారెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో మోరా వెంకటరెడ్డి, వెంగళరెడ్డి, రామిరెడ్డి, మంగిరెడ్డి ఉన్నారు.



# ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

**విజయపురిసౌత్, డిసెంబర్ 22 ప్రభాతవార్త :** విజయపురిసౌత్‌లో స్థానిక లాయర్ ఇవాంజెలికల్ ఫెలో షిప్ చర్చి నందు సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా రెవరన్ ఫాస్టర్ డాక్టర్ డేనియల్ శ్యాంబాబు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫాదర్ డేనియల్ శ్యాంబాబు మాట్లాడుతూ ప్రేమ, శాంతి, కరుణ, ఏసుక్రీస్తు సందేశం, క్రైస్తవం అనేది మతము కాదు జీవన విధానం నిన్ను వాలే నీ పొరుగు వారిని ప్రేమించు అన్న క్రీస్తు మాటలు పాటిస్తే సమాజంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు ఉండదన్నారు. ప్రపంచం అంతా ప్రశాంతంగా ఉంటుందన్నారు. యేసుక్రీస్తు జననం గురించి, యేసుక్రీస్తు బోధించిన బోధనలు గురించి వివరించి



ఏసుక్రీస్తు చూపిన మార్గం సర్వ మానవాళికి అనుసరణీయమని అన్నారు. అనంతరం ఆదరణ మానవ సేవ సమితి ఆధ్యాక్షులు పలుకూరి జోసెఫ్‌బాబు ఆధ్వర్యంలో కోటేశ్వరరావు, జేక్కి జయరావులు కేక్ కటింగ్ ను నిర్వహించారు. క్రిస్మస్ పాటల ఆరాధన, ఏసుక్రీస్తు దైవ ప్రార్థనల అనంతరం భోజనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నీలం రఘు, జి.తిమొతి, ఎం.మోహన్, కె.కోటేశ్వరరావు, ఎం.రవి, సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియంత్రణకు సహకరించండి

**దుర్గి, డిసెంబర్ 22, ప్రభాతవార్త :** ట్రాఫిక్ నియంత్రణకు సహకరించాలని కారంపూడి రూరల్ సి.ఐ జయకుమార్, దుర్గి ఎస్సై వెంకటరమణ అన్నారు. దుర్గి ఎస్సైగా నూతన బాధ్యతలు చేపట్టిన వెంకరమణ ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించారు. గురువారం పోలీస్‌స్టేషన్‌లో సి.ఐ జయకుమార్‌తో కలసి వా ్యపారులకు, ఆటో డ్రైవర్లకు ప్రత్యేక సూచనలు ఇచ్చారు. దుర్గి బస్టాండ్ సెంటర్‌లో ట్రాఫిక్ సమస్య అధికంగా ఉందని దాని నియంత్రణకు వ్యాపారులు, ఆటోడ్రైవర్లు సహకరించాలన్నారు. నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరించి ట్రాఫిక్‌కు అంతరాయం కలి ్పస్తే చర్యలు తప్పవన్నారు. పారిశుద్ధ్యం కూడా అధ్వాన్నంగా ఉందని దానిని నియంత్రిం చాలి ్సన బాధ్యత వ్యాపారులదేనని దానికి



గ్రామ పంచాయితీ అధికారులు సహకరించాలని సూచించారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం, దూమపానం సేవించినా నిషేదపు గుట్కాలు అమ్మకాలు జరిపినా కేసులు నమోదు చేస్తామన్నారు. వ్యాపారులు షాపులలో, గ్రామాలలోని దేవాలయాల్లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని, కొత్త వ్యక్తుల సంచారాన్ని గుర్తిస్తే వెంటనే సమచారం ఇవ్వాలన్నారు. అందుకు గ్రామ సర ్పంచులు సహకరించాలని కోరారు. ఆటో డ్రైవర్లకు సి.ఐ జయకుమార్ ప్రత్యేక సూచనలు ఇస్తూ డ్రైవర్లకు లైసెన్సు తప్పనిసరిగా ఉండాలని, ఆటోలోని ప్రయాణికుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించినా ముఖ్యంగా పాఠశాల, కళాశాల విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించినట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఆటోలలో లౌడ్ స్పీకర్లు వాడితే కేసులు నమోదు చేస్తామన్నారు. శాంతిభద్రతలను కాపాడటంలో పోలీసులకు సహకరించాలన్నారు. గ్రామాలలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# వైసిపి నాయకుడు అరుణ్‌కుమార్ భౌతికకాయానికి ఘననివాళి

**చిలకలూరిపేట, డిసెంబర్22, ప్రభాతవార్త:** మండలంలోని బొప్పూడి గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు బొప్పూడి అనంతయ్య మనవడు బొప్పూడి అరుణ్‌కుమార్‌గురువారం మరణించాడు. కాగా ఆరుణ్‌కుమార్ భౌతికకాయాన్ని కృష్ణ, గుంటూరు, ఎన్‌టిఆర్ జిల్లాల వైసిపి రీజినల్ కో ఆర్డినేటర్, చిలకలూరిపేట మాజీ



శాసనసభ్యుడు మర్రి రాజశేఖర్ సందర్శించి భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు.

# 10వ తరగతి విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

**చిలకలూరిపేట, డిసెంబర్22, ప్రభాతవార్త:** పట్టణంలోని దత్తసాయి సన్నిధిలో జయజయ సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో 10వ తరగతి చదువుతున్న విద్యార్దులకు విద్యావారధి ఫౌండేషన్ సహకారంతో యండమూరి వీరేంద్రనాద్ రచించిన మొదటి ర్యాంకుకు 100 సూత్రాలు పుస్తకాలను శ్రీ చైతన్య టెక్నో స్కూల్ విద్యార్థు లకుపంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో జయజయసాయి ట్రస్ట్ ఛైర్మన్ పూసపాటి బాలాజి, బి వెంకటాచారి, ఐ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.



## ప్రపంచదేశాల్లో పెరుగుతున్న మహమ్మారి వైరస్

# 65.98 కోట్లకు పెరిగిన బాధితులు

# 66.78 లక్షలకు చేరిన మృతులు

**జెనీవా, డిసెంబరు 22:** ప్రపంచదేశాల్లో కరోనా విజృంభిస్తున్నట్లు ఆధారాలు ఎక్కువకనిపిస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా గురువారం నాటికి 65.98 కోట్లమందికి కరోనాసోకి వారిలో 66.78 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 63.28 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.04 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.19 కోట్లమందికి కరోనాసోకి వారిలో 19.75 లక్షలమందిచనిపోయారు. మరో 7814 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 23.57 కోట్లకుపైగా నమోదుకాగా మరో 42.85 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.08 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.75 లక్షలమంది చనిపోయారు. మరో 9342 మందిపరిస్థితి ఆందోళనకరంగా మారింది. రికవరీలు 11.56 కోట్లకుపైగా నమోదుకాగా మరో 35.73 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 20.45 కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 15.07 లక్షలమందిచనిపోయారు. మరో 10,017 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.26 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.04కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతూ ఆసుపత్రుల్లో సతమతం అవుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.63 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.39 లక్షలమంది చనిపోయారు. మరో 10,195 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.39 కోట్లకుపైగా నమోదుకాగా మరో 11.03లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు.

ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,58,321 మంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,43,689 మంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఇక 19 ద్వీపకల్ప దేశా ల్లో మొత్తం 1.34 కోట్లమందికి పైగా బాధితులుంటే వారిలో 23,012 మంది చనిపోయారు. రికవరీలు 1.28 కోట్లవరకూ ఉన్నాయి. మరో 5,62,753 మంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తూ ఆసుపత్రుల్లో చికిత్సలు పొందుతున్నారు.

# చైనాతో వాణిజ్య యుద్ధం మనకే నష్టం

## పనగారియా




వల్ల మనకే నష్టమని నీతి ఆయోగ్ మాజీ వైస్ చైర్మన్ అరవింద్ పనగారియా తెలిపారు. ఈ తరుణంలో అలాంటి నిర్ణయం తీసుకుంటే భారత ఆర్థిక వృద్ధి పణంగా పెట్టినట్లే అవుతుందని హెచ్చరించారు. దానికి బదులుగా భారత్ ఐరోపా సమాఖ్య, యుకేతో స్వేచ్ఛావాణిజ్య యుద్ధం అంటే మనం మన ఆర్థిక వృద్ధిని త్యాగ చేసినట్లే. ఆర్థికపరంగా చూస్తే అలాంటి నిర్ణయం పూర్తిగా అవివేకమైన చర్య. సరిహద్దుల్లో చొరబాట్లకు ప్రతీకారంగా చైనాను వాణిజ్యపరమైన ఆంక్షలతో శిక్షించాలని చాలా మంది అభిప్రాయపడుతున్నారు. అలా చేస్తే ఆ దేశం ఊరికే కూర్చోదు. అమెరికా వంటి అగ్రదేశాలు ఆంక్షలు విధించినప్పుడు దాని స్పందన ఎలా ఉంటుందో ప్రపంచానికి చాటిచెప్పింది. రష్యాపై ఆంక్షలు విధించినందుకు ఐరోపా సమాఖ్య భారీ మూల్యమే చెల్లించు కుంటోంది అని పనగరియా అన్నారు. అరుణాచల్ ప్రదేశ్‌లోని తవాంగ్ సెక్టార్‌లో వాస్తవాధీన రేఖ వెంట డిసెంబరు 9న భారత్-చైనా సైనికుల మధ్య ఘర్షణ తలెత్తిన విషయం విదితమే. ఈ ఘటనలో భారత సైనికులకు స్వల్ప గాయాలయ్యాయి. గతంలో గల్వాన్ లోయలోనూ ఈ తరహా ఘటన జరిగిన విషయం విదితమే. అప్పుడు భారత జవాన్లు ప్రాణాలు కోల్పోయారు. ఈ పరిణామాల నేపథ్యంలో చైనాతో వాణిజ్య సంబంధాల్ని వదులుకోవాలని, ఆ దేశ ఉత్పత్తుల్ని నిషేధించాలన్న డిమాండ్ పలు వర్గాల నుంచి వినిపిస్తోంది. ఈ నేపథ్యంలోనే దాని పర్యవసానాలు ఎలా ఉంటాయో పనగరియా వివరించారు. ఇరు దేశాలు వాణిజ్య యుద్ధానికి దిగితే నష్టం భారత్‌కే అధికంగా ఉంటుందని పనగరియా అన్నారు. చైనా ఆర్థిక వ్యవస్థ 17 లక్షల కోట్ల డాలర్లనీ, అదే భారత ఆర్థిక వ్యవస్థ మూడు లక్షల కోట్ల డాలర్లని గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో చైనాపై భారత్ విధించే ఆంక్షల కంటే భారత్‌పై చైనా విధించే ఆంక్షల ప్రభావమే తీవ్రంగా ఉంటుందని తెలిపారు. పైగా అమెరికా వంటి పెద్ద దేశమే, చైనా, రష్యాపై విధించిన ఆంక్షల నుంచి పెద్దగా ఫలితం పొందలేదని పేర్కొన్నారు. ఈ యేడాది ఏప్రిల్-అక్టోబర్ మధ్య చైనాతో భారత వాణిజ్య లోటు 51.5 బిలియన్ డాలర్లు. ఎగుమతులు 60.27 బిలియన్ డాలర్లు. దీనిపై వివరణ ఇస్తూ, భారత్ దిగుమతి చేసుకునే చాలా వస్తువుల్ని చైనాయే అత్యంత తక్కువ ధరకు ఇస్తోందని పనగరియా అన్నారు. అదే భారత్ ఎగుమతులకు మాత్రం చైనా సరైన ధరను ఇవ్వడం లేదని పేర్కొన్నారు. దీంతో ఆయా వస్తువులను అమెరికా వంటి ఇతర వాణిజ్య భాగస్వామ్య దేశలకు సరఫరా చేస్తున్నామన్నారు. అయితే చైనాతో వాణిజ్య లోటు, అమెరికాతో మిగులు వల్ల ఆందోళన చెందాల్సిన అవసరం ఏమీ లేదన్నారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 185, ఒకరు మృతి

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,76,515

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబర్22:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 185 కేసులు నమోదయ్యాయి. ఒకరు మృతి. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,76,515కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,42,432 మంది కోలుకోగా 3402మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,681కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,36,398కి చేరగా, 79,87,851 మంది వరకు కోలుకున్నారు. 1,48,412 మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,27,819కి చేరింది. అందులో 67,54,841మంది కోలుకున్నారు. 71,540 మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,71,727కి చేరింది. అందులో 40,30,157మంది కోలుకున్నారు. 40,307మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితులు 35,94,328చేరువైనారు.

# భారత్ టెక్కీలు, నర్సులకు ఫిన్‌ల్యాండ్ రెడ్‌కార్పెట్

హెల్సింకి, డిసెంబరు 22: అభివృద్ధిచెందిన దేశం అయినా ఫిన్‌ల్యాండ్‌కు ఇపుడు కార్మికశక్తి కొరత ఎక్కువ ఎదురవుతోంది. దీనికోసం భారత్‌లోని సాంకేతిక పరిజ్ఞానం ఉన్న కార్మికులు, నర్సులను అత్యధికంగా నియమించుకునేందుకు సిద్ధం అవుతోంది. ఇందుకోసం ఫిన్‌లాండ్ ఉపాధి కల్పనశాఖ మంత్రి తూలా హాతైనెన్ భారత విదేశాంగశాఖతో వలస విధానంపై ఒప్పందంచేసుకుంది. 2030నాటికి విదేశీ విద్యార్థుల సంఖ్యను కూడా మూడురెట్లుపెంచుకునేందుకు యోచిస్తోంది. ఫిన్‌ల్యాండ్ ఆర్థిక వ్యవహారాల మంత్రి సమాచారం మేరకు కార్యికులు, సాంకేతిక వర్కర్లు, నర్సులను అత్యధికంగా తీసుకునేందుకు సిద్ధం అవుతోంది. టెక్నాలజి, ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ(ఐసిటి)రంగంలోని వారికోసమే ఎక్కువ ఎదురుచూస్తోంది. వీరితోపాటు నర్సులను కూడా ఎక్కువశాతం తీసుకునేందుకు నిర్ణయించింది. భారత్‌లో ఇలాంటి మేధోసంపతి ఉన్న వర్కర్లు, కార్మికులు అత్యధికంగా ఉన్నారని అలాంటివారే ఫిన్‌లాండ్‌కు అవసరమని, వృత్తినిపుణులు, నైపుణ్యం ఉన్న సిబ్బంది మాకు ఎంతో అవసరం అని భారత్‌లో ఎక్కువశాతం ఉపాధి కోసం ఎదురుచూస్తున్న యువతకు ఫిన్‌ల్యాండ్ స్వర్గధామంగా మారుతున్నదని ఆమంత్రి హాతైనైన్ పేర్కొన్నారు. ఈమేరకు భారత విదేశాంగశాఖ సహాయ మంత్రి వి మురళీదరన్‌తో కలిసి జాయింట్ డిక్లరేషన్ ఇచ్చారు. అయితే వారికి పౌరసత్వంపై ఎలాంటి హామీ ఇవ్వలేదు. భారత్‌నుంచి వచ్చే మేధావులు, వృత్తినిపుణులు ఫిన్‌ల్యాండ్‌కు వస్తే ఇరుపక్షాలకుమేలు జరుగుతుందని, వారికి నేర్చుకోవడం, చదువుకోవడం సంపాదించుకోవడం కూడా వీలవుతుందని అన్నారు. కార్మిక కొరతతో ఫిన్‌ల్యాండ్ ప్రభుత్వం ఇమ్మిగ్రెంట్ వర్క్ వీసాలను రెట్టింపుచేసింది. ప్రస్తుతం 5.5 మిలియన్ల



జనాభా ఉన్న ఫిన్‌ల్యాండ్‌లో 2.5 మిలియన్లమ ంది మాత్రమే ఉపాధిరంగంలో ఉన్నారు. అంతేకాకుండా రిటైర్‌మెంట్ వయసు కూడాపెరుగుతోంది. ఫిన్‌ల్యాండ్‌లోని 70శాతం కంపెనీలు ఇపుడు నిపుణులైన కార్మికుల కొరతతో ఉన్నాయి. ప్రభుత్వం ఆర్‌అండ్‌డివిబాగంలో దేశ జిడిపిలో నాలుగుశాతం వ్యయం చేయాలని నిర్ణయించింది. దీనివల్ల డేకేర్; విద్యా, హెల్త్‌కేర్ రంగాల్లోను ఎక్కువ ఉపాధి లభిస్తుంది. అంతేకాకుండా వారికి స్థానిక భాషల్లో బోధన కూడా ఉంటుంది. అలాగే పర్యాటకం, హాస్టళ్లు, రెస్టారెంట్ల రంగంలోకూడా నిపుణులైన సిబ్బంది అవసరమని ఆర్థిక వ్యవహారాలు ఉపాధి కల్పనమంత్రి హాతైనెన్ వెల్లడించారు.

ప్రస్తుతం ఫిన్‌ల్యాండ్‌లో 1500 మంది విద్యార్థులు, 15వేలమందికిపైగా భారతీయులు నివసిస్తున్నారు. ప్రభుత్వం ఈ వలస సిబ్బందిని 2030 నాటికి మూడురెట్లు పెంచుకోవాలని లక్ష్యంగా విధించినట్లు ఫిన్‌లాండ్‌మంత్రి తెలిపారు.



# రాజస్థాన్‌లో బిజెపి 'జన్ ఆక్రోశ్‌యాత్ర' తాత్కాలిక నిలిపివేత

## కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ

**న్యూఢిల్లీ, డిసెంబరు 22:** ప్రపంచవ్యాప్తంగా కరోనా కేసులు రోజురోజుకు పెరుగుతున్న దృష్ట్యా రాజస్థాన్‌లో 'జన్ ఆక్రోశ్ యాత్ర'ను బిజెపి నిలిపేసిందని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి అరుణ్‌సింగ్ గురువారం చెప్పారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రమైన రాజస్థాన్‌లో వచ్చే యేడాది జరగనున్న అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఈ నెల 1న రైతులు, ప్రభుత్వ సంబంధ సమస్యలపై అశోక్ గెహ్లోట్ ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టేందుకుగాను 'జన్ ఆక్రోశ్ యాత్ర'ను బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా ప్రారంభించారు. కొవిడ్ కేసులు పెరుగుతున్న కారణంగా రాజస్థాన్‌లో నిర్వహిస్తున్న 'జన్ ఆక్రోశ్ యాత్ర'ను బిజెపి తాత్కాలికంగా ఆపేసిందని అరుణ్‌సింగ్ అన్నారు. తమ పార్టీకి రాజకీయాల కన్నా ప్రజల బాగోగులే ముఖ్యమని, తమకు కూడా ప్రజల భద్రత, వారి ఆరోగ్యమే ముఖ్యమని ఆయన అన్నారు. ఇదిలా ఉండగా.. కాంగ్రెస్ చేస్తున్న భారత్ జోడో యాత్ర ఉదయం, సాయంత్రం వేళల్లో సాగించే నడక వంటిదని, అంతేకాకుండా ఆ పార్టీ రాజకీయాల కోసం ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నదని అరుణ్‌సింగ్ విమర్శించారు. రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర విషయానికి వస్తే అది ఓ ఫ్లాప్ షో అని ఆయన అన్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో చేసే నడక వంటిదే తప్ప మరేమి కాదని, కాంగ్రెస్ పార్టీ తమ చిల్లర మల్లర రాజకీయాల కోసం ప్రజానీకం జీవితాల్లో ఆడుకోవద్దని ఆయన అన్నారు. ప్రపంచవ్యాప్తంగా కొవిడ్ కేసులు పెరుగుతుండటంపై కేంద్ర వైద్య, ఆరోగ్య మంత్రి మన్‌సుఖ్ మాండవీయ కూడా గురువారం తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగా అప్రమత్తంగా ఉండటంతోపాటు ప్రజలు మాస్కులు ధరించేలా వారి చైతన్యవంతం చేయాలి ్రందిగా కేంద్ర ఆరోగ్యమంత్రి మన్‌సుఖ్‌మాండవీయ రాష్ట్రాలను కోరారు. ముఖ్యమంత్రి త్వరలో రానున్న కొత్త సంవత్సర వేడుకలు, పర్వదినాల్లో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండటంతోపాటు మాస్కులు ధరించడం, చేతులను శానిటైర్లతో శుభ్రపరుచు కుంటూ ఉండాలని ఆయన అన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతూ నిరంతరం కొవిడ్ కేసులు పెరుగుతున్న దృష్ట్యా దాని ప్రభావం వాస్తవంగా ప్రతి దేశంపైనా ఉంటునని కేంద్రమంత్రి లోక్‌సభలో ఓ ప్రకటన చేశారు. ఇదిలా ఉండగా ప్రపంచవ్యాప్తగా రోజుకు 5.87 లక్షల మంది కరోనా బారిన పడుతుండగా దేశంలో సరాసరి రోజుకు 153 కొత్త కేసులు నమోదు అవుతున్నాయని కేంద్ర ఆర్యోమంత్రి మన్‌సుఖ్ మాండవీయ అన్నారు.

# ఫిజీ దీవుల్లో రాజకీయ అస్థిరత

## తిరుగుబాటు సమాచారంతో మిలిటరీ ప్రవేశం

**సువా(ఫిజీ),డిసెంబరు 22:** ఫిజీ దీవుల్లో రాజకీయ అశాంతిపెరుగుతోంది. మరో తిరుగు బాటుకు యత్నాలు జరుగు తున్నా యన్న సమాచారంతో దేశంలో శాంతి భద్రతలను మరింత కట్టుదిట్టం చేసేందుకు మిలిటరీని పిలిపించారు. 16 ఏళ్లపాటు ఏకఛ్ఛత్రాధిపత్యంగా ఏలిన నాయకుడిని తొలగించేందుకు జరిగిన ఎన్నికల్లో సంకీర్ణ కూటమి ప్రభుత్వం ఏర్పాటవుతున్న నేపథ్యంలో మరోసారి రాజకీయ అశాంతి పెరిగింది. ప్రధాని ఫ్రాంక్ బైనిమరామాకు విధేయులుగా ఉన్న ఆర్మీ కమాండర్లు కొందరు అతివాదులు తిరుగుబాటు చేయవచ్చున్న నిఘా సమా చారం అదిందని, దీనివల్ల ప్రజల్లో అశాంతి, శాంతిభద్రతలకు విఘాతం కలుగుతుందని చెప్పారు. పోలీస్ కమిషనర్ సితివేణి ్వలిహో మాట్లాడుతూ ఏకాభిప్రాయంతో నిర్ణయం జరిగిందని, ప్రధానిమైనిమరామా మిలిటరీ కమాండర్లతో జరిగిన సమావేశం అనంతరం భద్రతకోసం మిలిటరీని మొహరిస్తున్నట్లు తెలిపారు. 2006లో జరిగిన తిరుగుబాటుతో బైనిమరామా అధికారంలోకి వచ్చారు. రెండుసార్లు జరిగిన ఎన్నికల్లో గెలిచి ఇప్పటివరకూ అధికారంలోకొనసాగారు. అయితే ఈనెల 14వ తేదీ ఎన్నికల్లో ప్రతిపక్షం కూటమి దీర్ఘకాలిక ్రత్యర్థి సితివేణి రబూకా పార్లమెంటులో మెజార్టీ స్థానాలు గెలుచు కున్నారు. దీనితో ఫిజీ ప్రజలు దీర్ఘకాలంగా కొనసాగిన నియంతపాలన అంతం



అవుతున్నదన్న ఆనందోత్సాహాలు వ్యక్తం చేసారు. అయితే ప్రస్తుత ప్రధాని ఓటమిని అంగీకరించడానికి తిర స్కరించారు. తనకు అనుకూలం అయిన అధ్యక్షుడు విలియమ్ కోటోనివేరే ఇంకా కొత్తప్రధానిని నామినేట్‌చేసేందుకు ప్రస్తుత ప్రధాని రాజీనామా అవసరం అయితే అందుకు బేనిమరామా తిరస్కరించడంతో ఇపుడు బాల్ అధ్యక్షుని కోర్టులో ఉంది. గడచిన 35 ఏళ్లగా ఫిజిలో నాలుగుసార్లు తిరుగుబాటుజరిగింది. ఈ ఏడాది ఓటుతో ఇక మిలిటరీ ప్రమేయం ఉంటుందని అందరూ భావించారు. ఎన్నికల అనం తరం కొన్ని హింసాత్మక సంఘటనలు కూడా జరిగాయి. ఎక్కువగా ఇండోఫిజీ మైనార్టీ ప్రజలపైనే దాడులు జరుగుతున్నాయి. ఇందుకుకారణం వీరంతా కూడా బైనిమరామాకు మద్దతివ్వడమేనని తెలుస్తోంది. ఫిజీలోని మైనార్టీ గ్రూపులపై దాడులు పెరిగే అవకాశం ఉందన్న సమాచారం వచ్చిందని ఫిజీ కమిషనర్ క్విలిహో అంగీకరించారు. అదేపనిగా ఇండోఫిజీ మైనార్టీ జాతులపై దాడులుచేస్తుండటంతో మిలిటరీ ప్రవేశం అనివార్యం అయింది.



# చైనాలో భారీగా పెరుగుతున్న కేసులు

## ఉచితంగా ఔషధాలందిస్తున్న స్థానిక ప్రభుత్వాలు

**బీజింగ్, డిసెంబర్ 22:** చైనాలో కొవిడ్ 19 కేసులు భారీ సంఖ్యలో నమోదవుతున్నాయి. మంగళవారం ఒక్కరోజే 3,89,306 కేసులు నమోదయ్యాయి. కొవిడ్ పరీక్షలు తక్కువగా ఉన్న సమయంలోనే ఈ కేసులు నమోదు కావడం గమనార్హం. ఈ నేపథ్యంలో అక్కడి పలు నగరాల్లో స్థానిక ప్రభుత్వాలు ఉచితంగా జ్వరం మందులు పంపిణీ చేస్తున్నాయి. ఆ దేశంలోని కొన్ని నగరాల్లో కొవిడ్ వల్ల మరణించినవారి అంత్యక్రియల నిర్వహణకు సమయం పడుతోందని మీడియా సంస్థల్లో కథనాలు వస్తున్నాయి. అక్కడి పరిస్థితి చేజారిపోతోందని ఆ కథనాలు పేర్కొన్నాయి. ఆర్థిక రాజధాని షాంఘై నగరంలోని డేజి హాస్పిటల్ విచాట్ ఖాతాలో చేసిన ఓ పోస్టు వైరల్ అయింది. ఆ నగరంలోని 54 లక్షల 30 వేలమందికి కొవిడ్ సోకిందని, ఈ ఏడాది చివరినాటికి ఆ సంఖ్య కోటీ 25 లక్షలు దాటుతుందని అంచనా వేసింది. ఈ భయానక యుద్ధంలో షాంఘై మొత్తం కుప్పకూలుతుందని పేర్కొంది. వచ్చే ఏడాది చైనాలో కొవిడ్ వల్ల 10 లక్షలకుపైగా మరణిస్తారని నిపుణులు అంచనా వేశారు. కరోనా వ్యాప్తి అధికం కావడంతో చైనాలో ఇప్పటికే ఔషధాల కొరత ఏర్పడింది. దాంతో, స్థానిక ప్రభుత్వాలే ఔషధాల పంపిణీ ప్రారంభించాయి. దక్షిణ చైనాలోని డాంగ్యూన్ నగరంలో దాదాపు లక్ష ఇబూప్రోఫెన్ మాత్రలను పంచిపెట్టారు. ఈ వారం అక్కడ ఉన్న 41 ప్రభుత్వరంగ ఔషధ దుకాణాల్లో కూడా వీటిని అందుబాటులోకి తెస్తామని తెలిపారు. డిసెంబర్ 17 నుంచే వుహాన్ నగరంలో రోజుకు 30 లక్షల మాత్రలను ఆసుపత్రులు, ఔషధ దుకాణాలకు సరఫరా చేస్తున్నట్లు పేర్కొన్నారు. సనయా, దక్షిణ హైనాన్ ద్వీపం, ఝౌకో, షెంజన్, తదితర ప్రాంతాల్లో పలు రకాల ఔషధాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. మరోవైపు చైనాలో ఉన్న తమ పౌరుల కోసం బయో ఎన్‌టెక్ ఎంఆర్‌ఎన్‌ఎ టీకాలను పంపిస్తున్నామని జర్మనీ తెలిపింది. ఇతర దేశాలకు చెందినవారు కూడా వీటిని తీసుకోవచ్చని పేర్కొంది.

# చైనా పరిస్థితి ఒక హెచ్చరిక

## కరోనాపై లోక్‌సభలో ఆరోగ్య మంత్రి కీలక ప్రకటన

**న్యూఢిల్లీ, డిసెంబరు 22:** కరోనా పరిస్థితిపై లోక్‌సభలో కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి మాన్సుక్ మాండవియా కీలక ప్రటకన చేశారు. పొరుగుదేశం చైనాలో శరవేగంగా వ్యాప్తి చెందుతున్న వేరియంట్, మరణాలపైనా ఆందోళన నెలకొంది. ఈ నేపథ్యంలో ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని గురువారం ఆయన లోక్‌సభలో ప్రసంగించారు. పొరుగు దేశం చైనాలో కేసుల పెరుగుదల, ప్రపంచానికి ఒక హెచ్చరికలాంటిది. అక్కడి కేసుల పెరుగుదల, మరణాలను చూస్తున్నాం. పరిస్థితి ముందు ముందు మరింత ఘోరంగా అక్కడ మారే అవకాశాలు ఉన్నాయని ప్రపంచ ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అందుకే మన దగ్గర రద్దీ ప్రాంతాల్లో ప్రతి ఒక్కరూ మాస్క్ కచ్చితంగా వాడేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్రాలను ఆయన కోరారు. ముఖ్యంగా కొత్త కరోనా వేరియంట్లపై అప్రమత్తంగా ఉండాలన్నారు. అన్ని రాష్ట్రాలు జీనోమ్ సీక్వెన్సింగ్ చేయాలని, కరోనా ముప్పు ఇంకా తొలగిపోలేదని ఆయన పేర్కొన్నారు. గత కొన్ని రోజులుగా ప్రపంచంలో చాలా దేశాల్లో కేసులు పెరిగిపోతున్నాయి. కానీ భారత్‌లో మాత్రం ఆ ప్రభావం కనిపించడం లేదు. కాబట్టి ఈ సమయంలోనే తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా చైనాలో కరోనా కేసులు, పెరుగుతుండడం చూస్తున్నట్లు తెలిపారు. మహమ్మారి పరిస్థితిని అదుపు చేసేందుకు ఆరోగ్య శాఖ అన్ని రకాలుగా సన్నద్ధంగా ఉందని, గతంలో రాష్ట్రాలకు ఆర్థికంగానూ సహకరించిందని ఆయన గుర్తుచేశారు. దేశంలో 220 కోట్ల వ్యాక్సిన్ షాట్స్ అందించినట్లు ఆయన ప్రకటించారు. పండుగలు, న్యూఇయర్ వేడుకల నేపథ్యంలో కొవిడ్ జాగ్రత్తలు పాటించేలా చూడాలని, ప్రికాషనరీ డోసులు విషయంలో తగిన సూచనలు పాటించాలని కోరారు. దేశంలోని అంతర్జాతీయ విమానాశ్రయాలకు వచ్చే ప్రయాణీకులలో ఆర్‌టి-పిసిఆర్ టెస్టులు ప్రారంభించినట్లు చెప్పారు.

## కావాలనే కరోనా అంటించుకున్న

# చైనా లేడీ సింగర్

**బీజింగ్, డిసెంబర్ 22 :** కరోనా మరోసారి విజృంభిస్తుండటంతో ప్రపంచమంతా ఆందోళన చెందుతుండగా..జేన్ ఝూంగ్ అనే చైనా సింగర్ మాత్రం ఉద్దేశపూర్వకంగానే కరోనా వైరస్‌ను అంటించుకున్నారు. త్వరలో జరిగే నూతన సంవత్సర వేడుకల్లో తాను పాల్గొనాల్సి ఉన్నదని, ఆ సమయంలో కరోనా వస్తే ఇబ్బంది అవుతుందని, అందుకే ముందస్తుగా వైరస్‌ను అంటించుకున్నానని ఆమె చెబుతున్నారు. ఈ విషయాన్ని జేన్ స్వయంగా వెల్లడించడం గమనార్హం. నూతన సంవత్సర



వేడుకల్లో ప్రదర్శన ఇచ్చే సమయానికి కరోనా బారిన పడ్తానేమోనని ఆందోళన చెందా..నాతోపాటు సహచరులకూ ఇబ్బంది కలుగుతుందని భావించా..అందుకే పాజిటివ్ వచ్చిన కొందరు వ్యక్తుల ఇళ్లకు వెళ్లా..దాంతో నాకూ వైరస్ సోకింది. నూతన సంవత్సర వేడుకలనాటికి వైరస్ నుంచి కోలుకునేందుకు సమయం దొరికింది్ధ అంటూ జేన్‌ఝూంగ్ పేర్కొన్నారు. బాధితులను కలిసి వచ్చిన తర్వాత జ్వరం, గొంతునొప్పి, ఒళ్లు నొప్పులులాంటి కొవిడ్ లక్షణాలు కనిపించాయని జేన్ తెలిపారు. అయితే, ఆ లక్షణాలు ఒక్కరోజు మాత్రమే ఉన్నాయన్నారు. ఓ రోజంతా విశ్రాంతి తీసుకున్న తర్వాత లక్షణాలు తగ్గిపోయాయని తెలిపారు. ఈ కథనాన్ని సౌత్‌చైనా మార్నింగ్ పోస్ట్ ప్రచురించింది. చైనాలో బిఎఫ్ 7 వేరియంట్ ఆందోళన కలిగిస్తున్నవేళ సింగర్ ఈ ప్రకటన చేయడం సోషల్ మీడియాలో వైరల్ అయింది.



# జనాభాలో చైనాను దాటుతున్న భారత్

**చైనా, డిసెంబరు 22:** ప్రపంచ దేశాల్లో జనాభా ఎక్కువగా ఉన్న దేశం ఏదంటూ చైనా అని వెంటనే జవాబు చెబుతుంటారు. కానీ త్వరలోనే చైనా స్థానంలో భారత్ అని జవాబు చెప్పాల్సి వస్తుందని తాజా అధ్యయనాలు చెబుతున్నాయి. మరో నాలుగు నెలల్లో అంటే 2023 ఏప్రిల్ నాటికి జనాభాలో మన దేశం ప్రపంచంలోనే నంబర్ వన్‌గా మారనుందని పేర్కొంటున్నాయి. చైనా జనాభా ప్రస్తుతం సుమారు 145 కోట్లు కాగా మన దేశ జనాభా 141 కోట్లుగా ఉంది. ఇటీవలి కాలంలో చైనాలో జననాల సంఖ్య పడిపోయింది. గతేడాది కేవలం 1.6 కోట్ల జననాలు మాత్రమే నమోదయ్యాయి. చైనాలో మరణాల సంఖ్యతో పోలిస్తే ఇది పెద్ద సంఖ్య కాదని నిపుణులు చెబుతున్నారు. 1983లో చైనా జనాభా వృద్ధి రేటు 2శాతంగా ఉండగా, ప్రస్తుతం 1.1 శాతం ఉంది. అంటే జననాల రేటు దాదాపు సగానికి పడిపోయింది. జననాల సంఖ్య పడిపోవడంతో చైనా ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసింది. దీనివల్ల యువత జనాభా తగ్గి వృద్ధుల సంఖ్య ఎక్కువ వుతోందని కలవరపడుతోంది. ఇటు భారత్‌లోనూ అదే పరిస్థితి. 1950లో భారత సంతానోత్పత్తి రేటు సగటున 5.7 శాతంగా ఉండగా, అది ఇప్పుడు రెండుకు తగ్గింది. అయితే సగటు ఆయుర్దాయం పెరగడంతో మరణాల సంఖ్య జననాలతో పోలిస్తే తక్కువగా ఉందని నిపుణులు చెబుతున్నారు. మరణాల రేటు తగ్గిపోవడం ఉంటుందన్నారు.

# పంజాబ్ పాక్ సరిహద్దుల్లో డ్రోన్ల కదలికలు

**అమృత్‌సర్, డిసెంబరు 22:** పంజాబ్ సరిహద్దులను దాటుకుని తరచుగా పాకిస్థాన్‌కు చెందిన డ్రోన్లు గగనతలంలో విహరిస్తుండటంపై సరిహద్దుల్లోని బిఎస్‌ఎఫ్‌దళాలు మరింత గస్తీని తీవ్రతరంచేసాయి. పాకిస్థాన్ సరిహద్దునుంచి తరచూ ఇటీవలికాలంలో ఉధృతంగా కురుస్తున్న మంచును అడ్డంపెట్టుకుని పాక్‌డ్రోనులు భారత్‌లో ప్రవేశిస్తున్నట్లు బిఎస్‌ఎఫ్ గుర్తించింది. ఈ డ్రోన్లద్వారా ఆయుధాలను జారవిడుస్తున్నాయి. అంతేకాకుండా గంజాయి వంటి మత్తు పదార్థాలను కూడా భారత ప్రాదేశికప్రాంతంలోకి విడిచిపెడుతున్నట్లు తెలుస్తోంది. ఈప్రాంతంలో దట్టంగా కురుస్తున్న మంచును ఆసరాగాచేసుకుని భద్రతా దళాలకు కనిపించకుండా డ్రోన్లు చక్కర్లు కొడుతున్నట్లు కూడా బిఎస్‌ఎఫ్ గుర్తించి ఈప్రాంతంలో పెట్రోలింగ్‌ఖు పెంచింది. అలాగే చెక్‌పాయింట్లుకూడా పెంచింది. స్మగ్లర్ల కార్యకలాపాలను కఠినంగా అణిచివేయాలని సరిహద్దులోని సిబ్బందికి ఆదేశాలిచ్చినట్లు బిఎస్‌ఎఫ్ సీనియర్ అధికారులు చెపుతున్నారు. అంతర్జాతీయ సరిహద్దు వెంబడి ఈ ఏడాది ఇప్పటివరకూ 200కిపైగా పాకిస్థాన్‌డ్రోన్లు చక్కర్లు కొట్టినట్లు తెలుస్తోంది. దట్టమైన మంచు దుప్పటితో ఈప్రాంతం మొత్తంకప్పుకోవడంతో స్మగ్లర్లకు ఈ అంతర్జాతీయ సరిహద్దు హబ్‌గా మారుతోంది. ఈ మంచుకారణంగానే ఎవ్వరికీ ఏం జరుగుతుందో కూడా కనిపించే పరిస్థితి ఉండదు. బిఎస్‌ఎఫ్ దలాలు కేవలం శబ్దాలుచేయడంద్వారా వీటిని గుర్తించి కట్టడిచేస్తున్నారు. ఒక్కనెలరోజుల్లోనే ఎనిమిది డ్రోన్లను బిఎస్‌ఫ్ జవాన్లు కూల్చివేసారు. వాటిలో ఆరు రోఆటార్లతో ఉన్న హెక్సాకాప్టర్లు కూడా ఉన్నాయి. అమృత్‌సర్, తరన్‌తరన్, ఫజిల్లాక జిల్లాల్లోనే తరచూ డ్రోన్ల విహారం కనిపిస్తోందని తెలుస్తోంది. రాత్రిసమయాల్లోను, తెల్లవారుఝాము సమయాల్లోను ఈ రాకపోకలు ఎక్కువ ఉన్నాయి. సమ్మగ్లర్లు డ్రోన్లకు ఉన్న లైట్లు కనిపించకుండా వాటికి స్టిక్కర్లు వేయడంతో వాటినుంచి వెలుతురు కూడా కనిపించడంలేదు. ఇదే నెలలోనే బిఎస్‌ఎఫ్ దళాలు 25 కిలోల గంజాయి ఒక పిస్తోలు, 50 రౌండ్ల సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. పాకిస్తానీ డ్రోన్‌నుంచివీటిని ఫాజిల్కా ప్రాంతంలో జారవిడిచారు. ఈజిల్లాలోని వ్యవసాయ క్షేత్రంలో రాత్రి రెండుగంటలప్రాంతంలో బిఎస్‌ఎఫ్ 25 కిలోల గంజాయినా స్వాధీనంచేసుకుంది.

గట్టిఅజైబ్‌సింగ్‌గ్రామం పరిధిలో పాక్, భారత్ సరిహద్దులకు ఇరువైపులా కూడా చట్టవ్యతిరేక కార్యకలాపాలు కొనసాగుతున్నట్లు బిఎస్‌ఎఫ్ గుర్తించింది. బిఎస్‌ఎఫ్‌దళాలు తరచూ సరిహద్దు వెంబడి కంచె ఉన్నప్పటికీ వాటికి సమీపంలో స్మగ్లర్లు తమ అక్రమ కార్యకలాపాలను ముమ్మరంచేస్తున్నారు. ఇందుకోసం దట్టంగా కురుస్తున్న మంచు వారికి వరంగా లభిస్తోంది. తనిఖీల్లో ఇటీవలే పివిసి పైప్, 25 ప్యాకెట్ల గంజాయి లభించినట్లు బిఎస్‌ఎఫ్ అధికారులు తెలిపారు.

# శ్రీకాళహస్తీశ్వరాలయంలో గురుదక్షిణామూర్తికి షోడశాభిషేకాలు

**శ్రీకాళహస్తి,డిసెంబర్ 22 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన క్షేత్ర పాలకుడు గురుదక్షిణామూర్తికి గురువారం విశేష పూజలు,హోమాలు, అభిషేకాలు ఆలయ ఉప ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చిన భక్తులు స్వామి అమ్మవార్ల ప్రధాన ఆలయం కంచుగడప నుంచి ప్రవేశిస్తే మొదట దర్శనమిచ్చేది గురుదక్షిణామూర్తి. ఇక్కడి క్షేత్రపాలకుడు గురుదక్షిణా మూర్తియే అంటారు. ఈ నేపథ్యంలో ఇక్కడ గురుసంక్రమణ సందర్భంగా ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి. అలాగే ప్రతి గురువారం స్వామి వారికి షోడషాభిషేకాలు



నిర్వహించటం నిత్య పూజలుగా ఏర్పాటు చేసారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిత్యం ధార్మిక కార్యక్రమాలతో పునీతమౌతుంది. ఏ రోజు కా రోజు నిత్యసేవలతో స్వామి అమ్మవార్లు భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. ఇక్కడ నిర్వహిస్తున్న కాలసర్పదోష నివారణ పూజలకు వేలాది మంది భక్తులు తరలి వస్తుండగా పలు సేవలు భక్తులను ఆధ్యాత్మిక చింతనలో విలీనం చేస్తున్నాయి.ఈ నేపథ్యంలో గురువారం ఆలయంలో స్వామి అమ్మవార్లకు నిర్వహించే నిత్యకళ్యాణోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గురుదక్షిణామూర్తికి విశేష పూజలు: శ్రీకాళహస్తీశ్వరాలయంలో కంచుగడప నుంచి ప్రవేశిస్తూనే మొట్టమొదట దర్శనమిచ్చేది. గురుదక్షిణామూర్తి. ఇక్కడ దక్షిణామూర్తి క్షేత్రపాలకుడుగా విరాలజిల్లుతున్నారు.ఈ ఆలయం వద్ద ప్రతి గురువారం విశేష పూజలు అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి. ఇక్కడ గురుసంక్రమణ సందర్భంగా నిర్వహించే పూజలకు ఎంతో ఆదరణ ఉంది. తమిళనాడునుంచి భక్తులు విశేష సంఖ్యలో వస్తారు. ఉభయదారులుగా కకూడా ఉన్నారు.ఇక్కడి ఆలయాన్ని భక్తుల భాగస్వామ్యంతో బంగారుతాపటం జరిపించారు.అంతేకాక గురువారం షోడషాభిషేకాలు నిర్వహించారు. ఉదయం నుంచి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద భక్తులు వరుస కట్టారు.ఉదయం ఆలయ ఉప ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో గురుదక్షిణామూర్తి ఆలయం ఎదుట కలశస్థాపన గావించారు. తరువాత స్వామికి హోమాలు నిర్వహించారు. అనంతరం పాలు,పెరుగు,పంచామృతం,చందనం, పసుపు,తేనె, నారికేళ్ళ జలంతో అభిషేకాలు జరిపారు. తరువాత సుగంధ పరిమళ పుష్పాలతో,స్వర్ణాభారణాలతో శోభాయమానంగా అలంకరించారు. వేదపండితుల వేద మంత్రాల మధ్య స్వామి వారికి 108 దీపాల పర్వత హారతి, చక్రహారతి,కుంభ హారతి మహామంగళ హారతులిచ్చారు.ఈ కార్యక్రమాల్లో టెంపుల్ ఎసి మల్లికార్జున్ ప్రసాద్, ఇన్స్పెక్టర్ హరియాదవ్,శ్రీనివాసరాజు, సురేష్ స్థానిక భక్తులు విశేష సంఖ్య హాజరైనారు.పూజలు,అభిషేకాలను ఆలయ ఉప ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారధ్యంలో అభిషేకాలు, పూజలు నిర్వహించారు.

# భారతీయత - ధర్మాచరణ చాటిచెప్పే శివానందుని గ్రంథాలు



బుక్‌ఫెస్టివల్‌లో శివానంద సుపథఫౌండేషన్ బుక్‌కౌంటర్‌ను ప్రారంభిస్తున్న ప్రముఖ తాత్వికులు గెంటేల వెంకటరమణ

**జగ్గయ్యపేట, డిసెంబర్ 22, ప్రభాతవార్త :** భారతీయతను, కులమతప్రాంత దేశకాల మానాలతో నిమిత్తంలేని పారమార్థిక సత్యాన్ని నిత్యజీవితంలో ఏవిధంగా అనుభవంలోకి తెచ్చుకోవచ్చు అనే విశిష్టమైన అంశాలతోపాటు సనాతన ధర్మ విశిష్టతను చాటిచెపుతూ మహా మహోపాధ్యాయ, శ్రీశైవపీఠాధిపతులు, సద్గురు శ్రీకందుకూరి శివానందమూర్తి భగవాన్ రచించిన గ్రంథాలు ఆధ్యాత్మిక, పారమార్థిక జిజ్ఞాసకులకు, గృహస్థాశ్రమంలోని సంసారులకు శిరోధార్యంగా నిలిచే ఆణిముత్యాలని ప్రముఖ తాత్వికులు, బలుసుపాడు గురుధామ్ వ్యవస్థాపకులు, ధర్మప్రచారకులు గెంటేల వెంకటరమణ అన్నారు. హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు రోడ్ ఎన్‌టీఆర్ స్టేడియ ప్రాంగణంలో గురువారం ఏర్పాటుచేసిన పుస్తక మహోత్సవంలోపాల్గొని 295 స్టాల్‌లో శివానంద సుపథఫౌండేషన్ బుక్‌కౌంటర్‌ను తాత్వికులు వెంకటరమణ-వసంతలక్ష్మి గురుదంపతులు ప్రారంభించారు. సద్గురు శ్రీశివానందమూర్తి కలం నుండి జాలువారిన భారతీయత, మార్గదర్శకులు మహర్షులు, త్రైలింగస్వామి, బ్రహ్మాండం, కాలచక్రం, శ్రీకృష్ణ, సుపథ వ్యాసాల సంపుటి వంటి తెలుగు, హిందీ, ఆంగ్ల భాషల్లోని 30కిపైగా శివానందుని గ్రంథాలతోపాటు వెంకటరమణ రచనలు ఒక(ఊ)రి కథ, శ్రీరమణీయం, అష్టావక్రగీత, సత్యం దర్శనం, సత్యము అవగాహన, శ్రీశివానంద రాజయోగం తదితర గ్రంథాలను సుపథపౌండేష్‌వారు ఏర్పాటుచేశారు. వ్యక్తిత్వంలోపాటు భారతీయ జీవన విధానాన్ని, ధర్మాచరణ, సత్యాన్వేషణలపై శివానందులు, వెంకటరమణ సులభశైలిలో ప్రకటితంచేసిన గ్రంథాలు, సద్గురు ప్రవచనాల నుండి రాధమ్మ సేకరించి సమకూర్చిన ఉపనిషత్రసంగాల గ్రంథాలు, సద్గురు స్తుతిమాల, సందర్శకులను ఆకర్షిస్తున్నాయి. ఈసందర్భంగా వెంకటరమణ ప్రసంగిస్తూ మన సంస్కృతి సంప్రదాయాలకు సంబంధించిన అనేక రచనలు, సమాజానికి అవసరమైన అమూల్య గ్రంథాలు ఏర్పాటుచేయటం అభినందనీయమన్నారు. శ్రీగురుధామ్ శ్రీశివానందగురు ఎడ్యుకేషనల్-కల్చరల్ ట్రస్టు సహకారంతో ఏర్పాటుచేసిన ఈస్టాల్ ప్రారంభోత్సవంలో నిర్వాహక ప్రతినిధులు-సుపథ ప్రతినిధులు, శ్రీగురుధామ్ భక్తులు పాల్గొన్నారు.

# కాపులకు వైఎస్సార్సీ పాలనలో తీరని అన్యాయం

## - రాష్ట్ర టిడిపి నేత గోపీనాథ్

**కుప్పంరూరల్, డిసెంబర్ 22 ప్రభాతవార్త** వైకాపా ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలోని కాపు, బలిజలకు తీరని అన్యాయం జరిగిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నేత గోపీనాథ్ పేర్కొన్నారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని కాపులకు గతంలో ఐదు శాతం రిజర్వేషన్లను చంద్రబాబునాయుడు కల్పించారని అలాగే కాపులను బిసిలుగా గుర్తించి సర్టిఫికెట్లతో పాటు రుణాలు కూడా అందించారన్నారు. వైకాపా ప్రభుత్వం వచ్చాక ఐదు శాతం రిజర్వేషన్లను సైతం తొలగించడం దారుణమన్నారు. సిఎం జగన్‌రెడ్డి ఎన్నికల ముందు కాపులకు పదిశాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పి ఉన్న ఐదు శాతాన్ని సైతం రద్దు చేయడం తగదన్నారు. రాష్ట్రంలో



ఉన్న కాపులను వైకాపా ప్రభుత్వం ముంచ ేసిందన్నారు. రాష్ట్రంలో 35శాతం కాపు కులస్తులు ఉన్నారన్నారు. కాపులకు అండగా నిలిచింది తెలుగుదేశం పార్టీయేనన్నారు. కుప్పంలో కాపు భవనంకు రెండు ఎకరాల భూమి గతంలో కేటాయిస్తే ఇంతవరకు కనీసం ప్రహరీగోడ సైతం కట్టలేదన్నారు. సమావేశంలో నేతలు సత్యేంద్రశేఖర్, త్రిలోక్, మంజునాథ్, సోమశేఖర్, డికెపల్లి మణి ఆర్ఆర్ రవి, బగ్గిడివెంకటేష్, నాను, మణి,జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రమహాభారత సహస్రాబ్దికి స్వరనీరాజనం

**జగ్గయ్యపేట, డిసెంబర్ 22, ప్రభాతవార్త :** ఎన్‌టీఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రాంతంలో కంచి పరమాచార్యులు శ్రీచంద్రశేఖర మహాస్వామి వారి ఆరాధనను పురస్కరించుకుని ఆంధ్ర మహాభారతంలోని 108 అతి ముఖ్యమైన పద్యాలతో స్వర నీరాజనం కార్యక్రమాన్ని చేపట్టారు. జగ్గయ్యపేట ప్రాంతంలోని పలు విద్యాలయాల్లో గురువారం తెలుగు వైభవాన్ని చాటుతూ విద్యార్థులు ఆంధ్రమహాభారత సహస్రాబ్ధికి స్వరనీరాజనం పలికారు. ముఖ్యపద్యాలతో కూర్చిన కరదీపిక ఆధారంగా నెల రోజులుగా ఆయా విద్యాలయాలు, కళాశాలల్లో ఔత్సాహిక విద్యార్థులకు శిక్షణిస్తున్న ఉపాధ్యాయులు, అధ్యాపకులు గురువారం లయబద్ధమైన సామూహిక పఠనంతో స్వరనీరాజనం చేయించారు. ఆంధ్ర మహాభారత రజన జరిగిన వెయ్యేండ్లు పూర్తయిన సందర్భంగా కంచికామకోటి



జగ్గయ్యపేటలోని లిటిల్ ఏంజిల్స్ హైస్కూలులో స్వర నీరాజనం కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు

జగద్గురు పీఠాదీశులు శంకర విజయేంద్ర సరస్వతి మహాస్వామి వారి సూచనలతో ఉభయ తెలుగు రాష్ట్రాల్లో చేపట్టిన స్వరనీరాజనం జగ్గయ్యపేటలో విజయవంతంగా ముగిసింది. పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర, బాలికల హైస్కూళ్ళు, చేగు విద్యాలయం, విజా్రన్, లిటిలేంజిల్స్, నాగార్జున, చైతన్య, వెంకటేశ్వర, శ్రీగౌతమి, కృష్ణవేణి, సిటీ సెంట్రల్, నారాయణ పాఠశాలలు, జెఆర్‌సి, విశ్వభారతి, అమ్మాణి, వాగ్దేవి కాలేజీలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు వెయ్యిమంది ఆయా కేంద్రాల్లో ఒకే సమయంలో ఈ స్వరనీరాజనంలో పాల్గొన్నారు.

తెలుగు భాషకు తిరిగి పూర్వపు వెలుగు తెచ్చేందుకు, మన వాఙ్మయ విశిష్టతను చాటేందుకు కంచిపీఠం తలబెట్టిన ఈ కార్యక్రమాన్ని జగ్గయ్యపేట ప్రాంతంలో ప్రణాళికాబద్ధంగా నిర్వహించటంలో శ్రీశివానందగురు ఎడ్యుకేషనల్, కల్చరల్ ట్రస్టు ప్రతినిధులు ప్రధాన భూమిక వహించారు. పాల్గొన్న విద్యాసంస్థలకు విద్యార్థులకు కంచిపీఠం నుండి ధృవీకరణలు, జ్ఞాపికలు అందుతాయని నిర్వాహకులు తెలిపారు.

# అంతర్‌రాష్ట్ర దొంగ అరెస్టు - రూ.11.50 లక్షలు విలువ చేసే బంగారు, వెండి ఆభరణాలు స్వాధీనం: ఎస్పీ రిశాంత్‌రెడ్డి

**చిత్తూరు, డిసెంబర్ 22 ప్రభాతవార్త:** మోస్ట్ వాంటెడ్ అంతర్‌రాష్ట్ర దొంగ పోలీసులకు పట్టుబడకుండా తిరుగుతున్న తమిళనాడు రాష్ట్రం కళ్ళకురిచి జిల్లా, తిమ్మలై గ్రామంకు చెందిన కె.మురుగన్ అలియాస్ కరుపు మురుగన్(37)ను గురువారం పలమనేరు డిఎస్పీ ఎన్.సుధాకర్‌రెడ్డి



అంతర్‌రాష్ట్ర దొంగను అరెస్టు చేసి విలేకరులకు వివరాలను వెల్లడిస్తున్న ఎస్పీ రిశాంత్‌రెడ్డి

పర్యవేక్షణలో పలమనేరు రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ బి.అశోక్‌కుమార్ నేతృత్వంలో పోలీసులు పట్టుకొని అరెస్టు చేశారు. ఇతని నుండి పోలీసులు వివిధ ప్రాంతాల్లో దొంగతనం చేసిన 11.50 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకొన్నారు. ఎస్పీ రిశాంత్‌రెడ్డి చిత్తూరు పోలీస్ గెస్ట్‌హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అంతర్‌రాష్ట్ర దొంగ కె.మురుగన్ వివరాలను వెల్లడించారు. ఇటీవల పెద్దపంజాణికి పోలీస్ స్టేషన్ పరిధిలో పొలాలకు సమీపంలో వున్న ఓ ఇంటిలో జరిగిన భారీ దొంగతనం కేసును చేధించడానికి పలమనేరు డిఎస్పీ ఎన్.సుధాకర్‌రెడ్డి పర్యవేక్షణలో పలమనేరు రూరల్ ఇన్స్‌పెక్టర్ బి.ఆశోక్‌కుమూర్ నేతృత్వంలో పివి సుధాకర్‌రెడ్డి, ఐడి పార్టీ సిబ్బందితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ బృందాలు గత రెండు నెలలుగా దేశంలోని పలు రాష్ట్రాలు తిరిగి నేరస్తుల సమాచారం సేకరించడం జరిగిందన్నారు. ఈ క్రమంలో బుధవారం పోలీసులకు కచ్చితమైన సమాచారం అందడంతో పలమనేరు రూరల్ ఇన్స్‌పెక్టర్ బి.అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో ఐడి పార్టీ సిబ్బంది పెద్దపంజాణి మండలం పలమనేరు-మదనపల్లి రోడ్డులోని కుళ్ళంపల్లి క్రాస్ వద్ద మురుగన్‌ను అరెస్టు చేసి అతని నుండి 200 గ్రాముల బంగారు ఆభరణాలు, 2.50 కేజీల వెండిని స్వాధీనం చేసుకొన్నారన్నారు. పోలీసులకు పట్టుబడిన ఆభరణాల విలువ 11.50 లక్షల రూపాయలు వుంటుందన్నారు. మురుగన్ గత రెండు సంవత్సరాలుగా ఆంధ్ర, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల్లో పొలాల వద్ద ఒంటరిగా వున్న ఇళ్ళను లక్ష్యంగా చేసుకొని దొంగతనాలకు పాల్పడి భారీ మొత్తాలను దోచుకొని జల్సాలకు పాల్పడుతూ పోలీసుల కళ్ళుగప్పి తప్పించుకొని తిరుగుతున్నాడన్నారు. మురుగన్ నేరాలకు పాల్పడే సమయంలో తన స్థావరంను ఎక్కడో మారుమూల ప్రదేశంలో ఏర్పాటు చేసుకొని నేరాలకు పాల్పడేవాడన్నారు. ఇతనిపై నాలుగు రాష్ట్రాల్లో సుమారు 40 కేసులు నమోదై వున్నాయన్నారు.

చిత్తూరు జిల్లాలో మురుగన్ రాళ్ళబూదుగురు, బంగారుపాళ్యం, జిడినెల్లూరు, పలమనేరు, కుప్పం పోలీస్ స్టేషన్ల పరిధిలో పలు దొంగతనాలకు పాల్పడటం జరిగిందన్నారు. ఈ కేసులో ఎలాంటి ఆధారాలు లభ్యం కాకపోవడంతో కేసు పరిష్కరించడం క్లిష్టంగా మారిందన్నారు. ఈ పరిస్థితుల్లో గత రెండు నెలలుగా దేశంలోని వివిధ రాష్ట్రాలను తిరిగి నేరస్తుడి సమాచారంను సేకరించి క్లిష్టమైన కేసును చేధించిన పలమనేరు రూరల్ ఇన్స్‌పెక్టర్ బి.అశోక్‌కుమార్, పివి సుధాకర్‌రెడ్డిలతో పాటు ఐడి పార్టీ సిబ్బందిని ఎస్పీ రిశాంత్‌రెడ్డి ప్రత్యేకంగా అభినందించి వారికి క్యాష్ రివార్డులను బహుకరించారు.

# ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీకి బెస్ట్ బ్రాండ్ అవార్డు

## ముంబై ఎకనామిక్స్ టైమ్స్ సమ్మేళనంలో ప్రదానం

**మంగళగిరి, డిసెంబర్ 22, ప్రభాతవార్త :** ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీకి "బెస్ట్ బ్రాండ్ అవార్డు" లభించింది.ప్రముఖ ఆంగ్ల దినపత్రికో "ది ఎకనామిక్స్ టైమ్స్"2021-22 సంవత్సరానికి గాను ఉత్తమ బ్రాండ్ విద్యాసంస్థగా ఏపి ఎస్ఆర్ఎం వర్సిటీని గుర్తించి అవార్డును ప్రకటించింది.ముంబై నగరంలో బుధవారం సాయంత్రం జరిగిన ది ఎకనామిక్స్ టైమ్స్ ఐదో వార్షికోత్సవ వేడుకల్లో ఈ అవార్డును అందజేశారు.ప్రముఖ పారిశ్రామికవేత్త, మారికో గ్రూప్ చైర్మన్ హరిష్ సి మారినాలా చేతుల మీదుగా అవార్డును యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ ప్రేమ్‌కుమార్ అందుకున్నారు.ది ఎకనామిక్స్ టైమ్స్ ఏటా వివిధ రంగాల్లో అత్యున్న ప్రమాణాలను పాటించే సంస్థలను గుర్తించి జాతీయ స్థాయిలో అవార్డులను ప్రధానం చేస్తుంది.ఇందులో భాగంగా 2021-22సంవత్సరానికి గాను ఉత్తమ బ్రాండ్



విద్యాసంస్థగా ఏపి ఎస్ఆర్ఎం ఎంపికచేసింది.సంస్థ స్థాపన,అనుభవం,బ్రాండ్ వాల్యూ,వార్షిక టర్నోవర్,వృద్ధిరేటు వంటి అంశాలను పరిగణనలోనికి తీసుకొని ఏపి ఎస్ఆర్ఎంను అవార్డుకు ఎంపికచేశారు.ఈ సందర్భంగా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య మనోజ్‌కుమార్ అరోరా యూనివర్సిటీ ప్రగతికి దోహదపడ్డ ప్రొఫెసర్లు,ఉద్యోగులకు అభినందనలు తెలిపారు.భవిష్యత్తులో వర్సిటిని మరింత అభివృద్ధి పరిచేందుకు కృషిచేస్తామన్నారు.ముంబైలో జరిగిన అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమానికి యూనివర్సిటీ తరుపున రిజిస్ట్రార్‌తోపాటు యూనివర్సిటీ డీన్ డాక్టర్ భరద్వాజ్,కమ్యూనికేషన్స్ డైరెక్టర్ పంకజ్ బల్వేరియా హాజరయ్యారు.

## చిన్న నేరాలను క్రిమినల్ పరిధి నుంచి తప్పించేందుకు లోక్‌సభలో బిల్లు

**న్యూఢిల్లీ, డిసెంబర్ 22:** చిన్నచిన్న నేరాలను క్రిమినల్ పరిధి నుంచి తప్పించేందుకు వీలుగా కేంద్రం ఓ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టింది. 42 చట్టాల్లోని 183 నిబంధనలను సవరించేందుకు జనవిశ్వాస్ బిల్లు పేరుతో కేంద్ర వాణిజ్యశాఖమంత్రి పీయూష్‌గోయల్ గురువారం దీనిని లోక్‌సభలో ప్రవేశపెట్టారు. సులభతర వాణిజ్యాన్ని పోత్సహించేందుకు దీనిని తీసుకొచ్చినట్లు ఆయన తెలిపారు. కాగా, ఈ బిల్లును 31మంది సభ్యులతో కూడిన జాయింట్ పార్లమెంట్ కమిటీకి పరిశీలన నిమిత్తం పంపించారు. దేశంలో అనేక చట్టాలు ఉన్నాయని, అందులో చిన్నచిన్న నేరాలకు కూడా శిక్షలు పడుతున్నాయని గోయల్ అన్నారు. చిన్న నేరాలకు కూడా ప్రజలు కోర్టులను ఆశ్రయించాల్సి వస్తున్నదన్నారు. ప్రజలను మనం విశ్వసించాలి. చిన్న తప్పులను కూడా నేరాలుగా పరిగణించకూడదన్నారు. చిన్న తప్పులకు జరిమానా చెల్లిస్తే సరిపోతుందన్నారు. క్రిమినల్ పరిధి నుంచి చిన్న నేరాలను తప్పించడం వల్ల న్యాయవ్యవస్థపై కూడా భారం తగ్గుతుందని గోయల్ తెలిపారు. చైనాతో సరిహద్దు వివాదంపై చర్చ జరపాలంటూ ప్రతిపక్షాలు లోక్‌సభలో ఆందోళనకు దిగిన సమయంలో ఈ బిల్లును ప్రవేశపెట్టారు.

# తెలుగుజాతి ఉన్నంత కాలం మాతృభాష ఉంటుంది

## రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షుడు విజయబాబు

**విజయవాడ,డిసెంబరు22,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు భాష విస్తృతికి అనువాదాలు ఎంతో అవసరమని ఏపీ రాష్ట్ర అధికారభాషా సంఘం అధ్యక్షులు పి.విజయబాబు స్పష్టం చుసారు.తెలుగు జాతి ఉన్నంత కాలం భాషకు నాశనం లేదన్నారు. విజయవాడ ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో గురువారం తొలి దివ్వె(తెలుగు మూలాల అధ్యయన సంఘం) ఆధ్వర్యంలో సాహితీ సదస్సు జరిగింది,జ్యోతి ప్రజ్వలనతో ఈ కార్యక్రమాన్ని విజయబాబు ప్రారంభించారు.అనంతరం పిఎల్ఎన్‌రాజు,పిల్లి లక్ష్మీసుజాత దంపతులు సంచాలకత్వంలో ముద్రించిను తెలుగు భాషకు ఆద్యులు- తెనుగోళ్ళు" రచనల సంకలనంను విజయబాబు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుతో పాటు ఇతర భాషలలో కుడా పట్టు సాధించగలిగితే మరిన్ని తెలుగు అనువాదాలు అందుబాటులోకి రాగలవన్నారు.గతంలో పెద్దలు అనేక మంది సంస్కృతం, తెలుగుభాషలలో ప్రావీణ్యం సంపాదించబట్టే రామాయణ, మహాభారతం,భగవద్గీత వంటి అనేక పురాణ గాథలు సంస్కృతం నుంచి అనువాదం



తెలుగు భాషకు ఆద్యులు- తెనుగోళ్లు సంకలనంను ఆవిష్కరిస్తున్న అధికార భాషా సంఘం అధ్యక్షుడు విజయబాబు

చేయగలిగారన్నారు.ప్రస్తుత అవసరాలకు తగ్గట్టు ఆంగ్ల భాషకు కుడా తెలుగుతో పాటు ప్రాధాన్యతను ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.( పస్తుతం ప్రభుత్వం 8వ తరగతి నుంచి ఇంగ్లీషులో సిలబస్ ప్రవేశపెడుతుంటే ఆ విధానాన్ని విమర్శిస్తుండడం బాధాకరమన్నారు.అసలు కార్పోరేట్ విద్యాసంస్థలు రాకతో తెలుగుభాషకు విఘాతం కలిగిందన్నారు.భూమిపై తెలుగుజాతి ఉన్నంత కాలం తెలుగుభాషకు నాశనం లేదన్నారు.ప్రతి తెలుగోడి జవసత్వాల్లో మాతృభాష నాటుకు పోయిందన్నారు.రాష్ట్ర గ్రంథాలయ షరిషత్ చైర్మన మందపాటి శేషగిరిరావు ప్రస్తుత ప్రపంచీకరణ నేపథ్యంలో ఒక్క మాతృభాషకే పరిమితమై ఉండకూడదన్నారు.తెలుగుపై పట్టు కొల్పోకుండా ఆంగ్లం నేర్చుకోవాలన్నారు.దీని వలన ఉపాధి అవకాశాలు మెరుగుపడుతున్నాయన్నారు,ప్రస్తుతం రూ.కోట్లాగి వెచ్చించి తెలుగు పుస్తకాలు భారీ ఎత్తున కొనుగోలు చేస్తూ కవులు,రచయితలు.పబ్లిషర్లును ప్రోత్సహిస్తున్నామన్నారు. తెలుగు భాషకు ఆద్యులు- తెనుగోళ్ళు పుస్తక సంకలనకర్తలను ఆయన అభినందించారు. తెలుగుభాషకు తొట్టతొలుత సంపూర్ణ అక్షరం కల్పించి,వాక్య నిర్మాణం చేసి ఘనత రేనాటిచోళ ఎరికల్ ముత్తురాజు ధనంజయుడన్నారు.

ఆయన అధికారికంగా తెలుగులో తొలిశాసనం వేయించారన్నారు.కడప నగరంలో రేనాటి చోళరాజు కాంస్య విగ్రహం ప్రతిష్టించాలన్నారు.

## కొవిడ్ నిబంధనలు పాటించాలి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నియంత్రణ చర్యలు చేపట్టాలి

**న్యూఢిల్లీ, డిసెంబర్ 22:** ప్రపంచాన్ని మరోసారి కరోనా కలవరపరుస్తోంది. చైనాలో కరోనా వేగంగా వ్యాప్తి చెందడానికి కారణమైన ఒమిక్రాన్ బిఎఫ్ 7 వేరియంట్ కేసులు భారత్‌లోనూ నమోదు కావడంతో ఇండియన్ మెడికల్ అసోసియేషన్(ఐఎంఎ) దేశ ప్రజల్ని అప్రమత్తం చేసింది. కొవిడ్ నియంత్రణ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని సూచించింది. బహిరంగ ప్రదేశాల్లో మాస్క్‌ను తప్పనిసరిగా ఉపయోగించాలని, భౌతిక దూరం పాటించాలని, ఎప్పటికపుడు సబ్బుతో చేతులు కడుక్కోవాలని కోరుతూ ప్రకటన విడుదల చేసింది. శానిటైజర్ ఉపయోగించాలని తెలిపింది. కేంద్ర ఆరోగ్యశాఖమంత్రి మన్‌సుఖ్ మాండవీయ లోక్‌సభలో మాట్లాడ్తూ..భారత్‌లో కొవిడ్ కేసుల పెరుగుదలపై కేంద్రం ఓ కన్నేసి ఉంచిందని చెప్పిన గంటల వ్యవధిలోనే ఐఎంఎ నుంచి ఈ ప్రకటన రావడం గమనార్హం. వీలైనంతమేర ప్రజలు జనసమూహాలకు దూరంగా ఉండాలని, వివాహాలు, రాజకీయ, సామాజిక సమావేశాలను వాయిదా వేసుకోవాలని ఐఎంఎ సూచించింది. అత్యవసరమైతే తప్ప అంతర్జాతీయ ప్రయాణాలు చేయొద్దని కోరింది. జ్వరం, గొంతునొప్పి, జలుబు, విరేచనాలులాంటి సమస్యలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించింది.

# తెలంగాణ యాత్రలో చంద్రబాబు వ్యవహరించిన ధోరణిలో స్పష్టత లేదు

## ప్రభుత్వ సలహాదారు సజ్జల

**విజయవాడ,డిసెంబరు22,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రానికి ప్రత్యేక హోదా కల్పన,విభజన హామీలు అమలు వంటి అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం కచ్చితమైన అజెండాతో పని చేస్తుందని ఏపీ ప్రభుత్వ సలహదారులు సజ్జల రామకృష్ణారెడ్డి స్పష్టం చేసారు.చంద్రబాబు నాయుడు రెండు నాల్కల ధోరణితో వ్యవహరిస్తున్నారని విమర్శించారు. గురువారం సజ్జల మీడియాతో మాట్లాడుతూ తెలంగాణా యాత్రల వెనుక చంద్రబాబు ఉద్దేశం ఒక్కటేనన్నారు.ఎలాగో ఒక విధంగా భారతీయ జనతాపార్టీతో పొత్తు



కుదుర్చుకోవాలనే ఆలోచనతో ఆయన వ్యవహరిస్తున్నారన్నారు.రాష్ట్ర విభజనకు సంబంధించి చం ద్రబాబు ఎందుకిలా మాట్లాడుతున్నారో తెలియదన్నారు.ఆయన ఏ దురుద్దేశంతో,కుట్రతో ఏ ప్రయోగం చేయబోతున్నారో తెలియదన్నారు.చంద్రబాబు మాటలను గమనిస్తే ఆయన తెలంగాణాలో స్లీపర సెల్‌లను పెట్టారని అనిపిస్తోందన్నారు.చంద్రబాబు మాటల్లోనే కాదు,ఆయనపై ఆయనకే క్లారిటీ లేని పరిస్థితులున్నాయన్నారు.బాబు రెండు కళ్ళ సిద్ధాంతాన్ని ప్రజలు నమ్మలేదన్నారు.చంద్రబాబు,ఆయన అనుకూల మీడియా కావాలనే ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు.సంబంధంలేని అంశాలను ముడిపెట్టి అవాస్తవాలను చెబుతున్నారన్నారు.పల్నాడులో తమ పార్టీ బలీయంగా ఉందన్నారు.తమ పార్టీకి ఎవ్వరికి భయపడాల్సిన పనిలేదన్నారు.ప్రజల్లో తమ పార్టీ బలాన్ని చూసి తట్టుకోలేక దాడులు చేస్తున్నారన్నారు.డీఎల్ రవీంద్రరెడ్డి వైకాంగ్రెస్ పార్టీలో ఉన్నట్లు తాము భావించడంలేదన్నారు.

ఆయన ఎప్పుడు క్రియాశీలకంగా వ్యవహరించారని ప్రశ్నించారు.ఆయన మాట్లాడినట మాటలను గమనిస్తే వెనుక ఎవరో ఉండి మాట్లాడించినట్లు తెలుస్తోందన్నారు.తమ పార్టీ ప్రభుత్వం ప్రజల పార్టీ అన్నారు. విద్యారంగంలో తమ ప్రభుత్వం డిజిటల్ విప్లవానికి శ్రీకారం చుట్టిందన్నారు.ఎవ్వరు ఎన్ని కుట్ర రాజకీయాలు చేసినా రాష్ట్రంలో తిరిగి,తిరిగి తమ ప్రభుత్వమే అధికారంలోకి వస్తోందన్నారు.ప్రజలు తమ పార్టీని నమ్ముతున్నారు.మేము ప్రజలకు మంచి చేస్తున్నామన్నారు.వారు తమకు ప్రభుత్వానికి అండగా ఉంటారనే ఆత్మవిశ్వాసంతో ఉన్నామన్నారు.

# ప్రతి క్షణాన్ని ఎంజాయ్ చేస్తా

**మాస్ మహారాజా రవితేజ,కమర్షియల్ మేకర్ త్రినాధరావునక్కిన మాస్ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ధమాకా'.. రవితేజ సరసన టాలీవుడ్ బ్యూటీ శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రాన్ని టీజీ విశ్వప్రసాద్ భారీగా నిర్మిస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ అండ్ అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ పతాకాలపై రూపొందిన ఈచిత్రానికి వివేక్ కూచిభొట సహనిర్మాత.. భారీ అంచనాల మధ్య ఈచిత్రం డిసెంబర్ 23న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. ఈసందర్భంగా హీరో రవితేజతో ఇంటర్వ్యూ విశేషాలు మీకోసం..**



**ధమాకా ప్రమోషన్స్‌లో కొత్తగా కన్పిస్తున్నారు. ఫ్యాన్ మీట్ జరిగింది కదా?**
ఫ్యాన్స్‌తో కలవటం జరుగుతూనే ఉంటుంది.. ఫ్యాన్ మీట్‌ని చాలా ఎంజాయ్ చేశాను. అన్నిచోట్లా పాజిటివ్‌గా ఉంది.. ఆ పాజిటివిటీనే మనల్ని ముందుకు తీసుకెళ్తుంది.

**ఏసినిమా ప్రమోషన్లలోనూ సినిమా గురించి పెద్దగా మాట్లాడరు. హైప్ ఇవ్వరు కదా?**
ఇపుడే కాదండీ.. మొదటి నుంచి నేనింతే.. మనం మాట్లాడకూడదు.. సినిమానే మాట్లాడుతుంది.. సినిమా విడుదలైన తర్వాత ఆటోమేటిక్‌గా సినిమానే మాట్లాడుతుంది కదా..

**ధమాకా ఎలాంటి సినిమా?**
ధమాకా మంచి ఎంటర్‌టైనరన..రాజాది గ్రేట్ తర్వాత అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్ చేయలేదు.. ధమాకా ఫుల్ ఎంటర్‌టైనర్.. జనాలు బాగా ఎంజాయ్ చేస్తారు.

**ఈ మధ్య మీనుంచి సీరియస్ సినిమాలు వచ్చాయి కదా. అటువైపు వెళ్లటానికి కారణం?**
అన్నీ ప్రయత్నించాలి కదా.. ఫలితం మాకు పక్కన పెడితే ప్రయత్నం జరుగుతూనే ఉండాలి

**ధమాకా..సినిమాను రౌడీ అల్లుడుతో పోలుస్తున్నారు?**
మా రచయిత ఈ మాట చెప్పే ఉంటారు. తెలుగులో ఎంటర్‌టైన్‌మెంట్ సినిమాలు మొదలుపెట్టింది చిరంజీవిగారు తర్వాత మేమంతా ఫాలో అయ్యాం.. ధమాకా, రౌడీ అల్లుడు లాంటి ఎంటర్‌టైనర్‌మెంట్ సినిమాలే.అందులో ఎలాంటి సందేహం లేదు.



నాకు ఊహ తెలిసినప్పటి నుండీ ఇలానే ఉన్నాను. నెగిటివిటీ పక్కన పెట్టేసి ఆనందంగా పాజిటివ్‌గా ఉండటమే తెలుసు.. నా స్ట్రగుల్‌ను కూడ ఎంజాయ్ చేశాను.. నా లైఫ్‌లో ఎలాంటి రిగ్రేట్ లేదు.. నేను ఎలాంటి ఒత్తిడి తీసుకోను

**ఈ మధ్య కొత్త రచయితలతో ఎక్కవ పనిచేస్తున్నారు కదా?**
ఈ మధ్య కాదు. ఎప్పటి నుంచో ఉంది.. నాకు కొత్త దర్శకులతో పనిచేయటం ఇష్టం. వాళ్లలో ఒక ఆకలి, తపన ఉంటుంది.. నేను అలా వచ్చినవాడినే కదా..

**మీ ఎనర్జీ భీమ్స్‌కి ఇచ్చినట్టు ఉన్నారు?**
రెచ్చిపోతున్నాడు (నవ్వుతూ).. ధమాకా ఆల్బమ్ ఇరగదీశాడు.. తను చాలా మంచి ట్యూన్ మేకర్.. ధమాకా సౌండ్ అదిరిపోయింది.. అన్నిపాటలూ అద్భుతంగా చేశాడు..

**దర్శకుడు త్రినాధరావు నక్కిన గురించి?**
త్రినాధరావునక్కినతో చాలా సరదా సరదాగా ఉంటుంది. తనతోపనిచేయటం అందరికీ కంఫర్ట్‌బుల్‌గా ఉంటుంది.

**రచయిత ప్రసన్న గురించి?**
ప్రసన్న అద్భుతంగా రాశాడు.. ఈసినిమాలో డైలాగులు చాలా ఎంజాయ్ చేస్తారు. ప్రసన్న, త్రినాధరావు కాంబో చక్కగా కుదిరింది.. వాళ్ల కాంబినేషన్‌లో అన్నీ వర్కవుట్ అయ్యాయి. ఇదీ అలాగే ఉంటుంది.

**శ్రీలీల పెద్దస్టార్ అవుతుందని చెప్పారు కదా?**
కచ్చితంగా పెద్ద స్టార్ అవుతుంది. అందం, ప్రతిభ రెండూ ఉన్నాయి.. మంచి డ్యాన్సర్,వాయిస్, ఎనర్జీ అన్నీ ఉన్నాయి. పైగా తెలుగమ్మాయి. తప్పకుండా పెద్దస్టార్ అవుతుంది..

**కథల ఎంపికలో మీ జడ్జిమెంట్ ఎలా ఉంటుంది?**
కత నచ్చితే ఒకే చేస్తాను. ఇంకాస్త పక్కాగా చేసుకుని రమ్మంటాను.. ముందు కథ నచ్చాలి. కథ నచ్చకుండా కాంబినేషన్ గురించి చేసే ప్రసన్తే లేదు. నేనేకాదు ఎవరూ కథ నచ్చకుండా చేయరు.

**పీపుల్ మీడియా ఫ్యాక్టరీలో మళ్లీ మళ్లీ పనిచేస్తానని చెప్పార?**
పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నిర్మాతలు అద్భుతం.. నాకు చాలా నచ్చారు. వ్యక్తిగతంగా కూడ చాలా ఇష్టం.. చాలా పాజిటివ్‌గా ఉంటారు. అలాంటి వారికి విజయాలు వస్తే చాలా మందికి ఉపాధి కలుగుతుంది.. అలాంటి వారికి హిట్లు రావాలి.. వారితో ఎన్నిసార్లయినా పనిచేస్తాను.

**ఓటిటి మీ ఆలోచనా ధోరణిని మార్చిందా?**
లేదు. ఓటిటి వేరు, థియేటర్‌వేరు. ఓటిటికి నేను ప్రభావితం కాను.

**మీ బ్యానర్‌లో సినిమాలు చేస్తున్నారు కదా.. కథలు వింటారా?**
తప్పకుండా వింటాను. నిర్మాతకు కథ తెలియాలి.. పెట్టుబడి పెడుతున్నాం. గుడ్ బ్యాడ్ అగ్లీ అన్నీ తెలుసుకుంటాం.. మా బ్యానర్‌లో వచ్చేసినిమాలు గురించి త్వరలో చెబుతాం..

**మీ అబ్బాయినిహీరోగా ఎపుడు లాంచ్ చేస్తున్నారు?**
దానికి చాలా టైమ్ ఉంది.. ప్రస్తుతానికి ఆలోచనే లేదు.. చదువుకుంటున్నాడు.

**'వాల్తేరు వీరయ్య' గురించి ?**
పవర్‌ఫుల్ క్యారెక్టర్ చేస్తున్నా. పండక్కి చూసి మీరు చెప్పండి.. చిరంజీవిగారంటే నాకు చాలా ఇష్టం. అన్నయ్యతో సినిమా చేయటం గొప్ప అనుభవం.. కథ, క్యారెక్టర్ అద్భుతంగా కుదిరాయి.. పైగా బాబీ దర్శకుడు.

**పాన్ ఇండియా సినిమాల గురించి?**
కథలో పాన్‌ఇండియా కంటెంట్ ఉండాలి. ప్రస్తుతం పాన్‌ఇండియా ప్రాజెక్టు టైగర్ నాగేశ్వరరావు చేస్తున్నాను. అది చాలా బాగుంటుంది. అన్నివర్గాల ప్రేక్షకులకు నచ్చుతుంది.

**వరుగా సినిమాలు చేస్తున్నారు కదా.. ఈ పేజ్‌ని ఎంజాయ్ చేస్తున్నారా?**
నేను జీవితంలో ప్రతి క్షణాన్నిఎంజాయ్ చేస్తాను. షూటింగ్ అంటే పండగ నాకు. నాకు ఏ రోజు బోర్ కొట్టదు.. బోర్ అనే పదం నా డిక్షనరీలో లేదు.

**మీ ప్లానింగ్స్ ఏంటి?**
నేను పెద్దగా ప్లాన్‌చేసుకోను.. ఫ్యూచర్ గురించి పెద్దగా ఆలోచించను, ప్రజంట్‌ను ఎంజాయ్ చేస్తాను.

# సంక్రాంతి బరిలోకి అజిత్ 'తెగింపు'



కోలీవుడ్, టాలీవుడ్‌లో స్టార్ హీరోగా అజిత్‌కుమార్‌కు ప్రత్యేక గుర్తింపు ఉన్న సంగతి తెలిసిందే.. అజిత్ నటించే సినిమాలు తెలుగులో డబ్ అవుతూ ఉన్నాయనే సంగతి తెలిసిందే.. డబ్బింగ్ సినిమాల ద్వారా తెలుగు వారికి దగ్గరైన అజిత్ తన కొత్త సినిమాతో సందడి చేసేందుకు రెడీ అయ్యారు. సంక్రాంతి బరిలోకి అజిత్‌కుమార్ 'తెగింపు' అంటూ రాబోతున్నారు. తునివు అంటూ తమిళంలో సందడి చేయనున్న అజిత్, రెండు తెలుగు రాష్ట్రాల్లో తెగింపు అనే టైటిల్‌తో రాబోతున్నారు. తలా అంటూ ముద్దుగా పిలుచుకునే అజిత్‌కుమార్ సినిమాలకు కోలీవుడ్‌లో మంచి డిమాండ్ ఉంటుంది.. తెలుగులోనూ అజిత్ సినిమాకు ఫుల్‌క్రేజ్ ఉంటుంది.. ఇపుడు సంక్రాంతి బరిలోకి తెగింపు అంటూ అజిత్ రాబోతున్నాడని తెలియటంతో అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈసినిమాను బోనీ కపూర్ , జీస్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. హెచ్ వినోద్ తెరకెక్కిం చారు.. ఈ సినిమాకు జిబ్రాన్ సంగీతం అందిస్తున్నారు. రాధాకృష్ణ ఎంటర్‌టైన్ మెంట్స్, ఐవీఐ ప్రొడక్షన్ సంయుక్తంగా తెగింపు చిత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో రిలీజ్ చేస్తోంది.. సంక్రాతి బరిలోకి రాబోతున్నట్టు మేకర్స్ పోస్టర్ ద్వారా వెల్లడించారు. ఈచిత్రంలో మంజు వారియర్, జాన్ కొక్కెన్, సముద్రఖని ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు.

# అందరూ ఫ్రెష్ ఫీల్ అవుతారు

**కార్తికేయ2 వంటి బ్లాక్‌బస్టర్ చిత్రం తర్వాత యంగ్‌హీరో నిఖిల్ సిద్ధార్థ నటించిన చిత్రం '18 పేజెస్'.. జీఎ2 పిక్చర్స్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమాకు బన్నీ వాసు నిర్మాత. అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈసినిమాను మెగా నిర్మాత అల్లు అరవింద్ సమర్పిస్తున్నారు. పల్నాటి సూర్యప్రతాప్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రం ఈనెల 23న విడుదల కానుంది. ఈసందర్భంగా హీరో నిఖిల్ మీడియాతో సినిమా విశేషాలు పంచుకున్నారు. ఆయన మాటల్లోనే..**



కార్తికేయ వంటి అడ్వెంచర్ సినిమా తర్వాత చేస్తున్న 18 పేజెస్ సినిమా చాలా ఇంటెన్సివ్ క్రేజీ లవ్‌స్టోరీ చేయటం చాలా హ్యాపీగా ఉంది.. నాకు క్రైమ్ థ్రిల్లర్ సినిమాలు అంటే చాలా ఇష్టం. అయితే నేను మొదటిసారి ఎమోషనల్ ఫిలిం చేశాను. సుకుమార్ గారి రైటింగ్స్ కాబట్టి బాగా ఇన్వాల్వ్ అయ్యి నా క్యారెక్టర్‌నుచాలా బాగా డిజైన్ చేశారు. అలాగే సినిమా కూడచాలా బాగా వచ్చింది.. ఈ సినిమాలో ఉన్న నా క్యారెక్టర్‌లో ఫ్యామిలీ ఎమోషన్స్ బాగా ఉన్నందున పేరెం ట్స్ కూడ కనెక్ట్ అవుతారని అనుకుం టు న్నాను.. ఈ సినిమా చేసేటపుడు మొదట తెలుగు మాత్రమే చేద్దామనుకున్నాం. కానీ పాన్‌ఇండియా సిని మా చేద్దాం అనుకోలేదు.. ఇపుడు ఈ రషెస్ చూసిన తర్వాత హిందీకి వెళ్లాలా? లేదా? అనేది ప్రొడ్యూసర్స్ డిసైడ్ చేస్తారు.. ఈ సినిమా చూసిన తర్వాత ప్రేక్షకులు చాలా హ్యాపీగా ఫీలవుతారు. 18పేజెస్ చిత్రం ప్యూర్ లవ్‌స్టోరీ.. స్టూడెంట్స్‌కు యూత్‌కు బాగా కనెక్ట్ అవుతుంది. బ్రేకప్ అయినా సరే, మళ్లీ కలుసుకునే అవకాశం ఉంటుంది. అలాగే ఎందుకు బ్రేకప్ ఎందుకు అయ్యారు ఎలా అయ్యారు. వారు రీ కనెక్ట్ఎలా అయ్యారు అనే విధంగా చాలా ఎమోషనల్‌గా ఉంటుంది.. ఇది సోషల్ మెసేజ్ కాదు కానీ ఇపుడున్న స్టూడెంట్స్ అందరూ బాగా ఎంజాయ్ చేస్తారు. ఒక్క యూత్ మాత్రమే కాకుండా ఫ్యామిలీ అందరూ కూడ కనెక్ట్ అవుతారు.. సుకుమార్‌గారు మార్క్ లవ్‌స్టోరీ కాబట్టి ఆయన మార్క్‌కు తగ్గట్టే రాసిన లవ్‌స్టోరీ ఉంటుంది. అనుపమతో కార్తికేయ సినిమా చేసే టైమ్‌లో ఆ సినిమాకు చాలా రోడ్ జర్నీ చేశాం.. అపుడే తనతోమంచి బాండింగ్ ఏర్పడింది.. మళ్లీ తనతో రెండో సినిమా చేయటం చాలా హ్యాపీగా ఉంది.ఈసినిమాలో ఎమోషన్స్ బాగా ఉంటాయి.. తనునందిని క్యారెక్టర్ కోసం చాలా కష్టపడింది.. నెక్ట్స్ వచ్చే సినిమాల్లో కూడ కార్తికేయ2 తర్వాత నాకు ఐడియా వచ్చింది.. దాని ప్రకారంగా ఇక ముందు సెలక్షన్ చేసే ప్రతి కథలో నేషనల్ వైడ్‌కు టచ్ ఉండేలా చూసుకుంటూ అన్ని భాషలకు ఉపయెగాపడేలా జాగ్రత్త లు తీసుకుంటాం.. నెక్ట్స్ చేసే సినిమాలు కూలా అలాగే చేస్తాను. ఈసినిమా తర్వాత వచ్చే స్పై తర్వాత వచ్చే రెండు సినిమాలు కూడ అన్ని భాషలకు ఉపయోగపడేలా ఉంటాయి.

# 'టాప్ గేర్' 30న రిలీజ్




విలక్షణ నటనతో తెలుగు ప్రేక్షకుల మనసు దోచుకున్న హీరో ఆది సాయికుమార్. 2011లో ఇండస్ట్రీలో అడుగుపెట్టి వైవిధ్యమైన కథలతో అలరిస్తున్నారాయన.. రోల్ ఎలాంటిదైనా సరే అందులో లీనమవుతూ ప్రేక్షకుల అభిమానాన్ని సంపాదించారాయన.. అంచెలంచెలుగా ఎదుగుతూ, క్లాస్, మాస్ ఆడియెన్స్ మెప్పు పొందుతున్నారు.ఇదిలా ఉండగా 2022 మొత్తం కూడ బాక్సాఫీసు వద్ద ఆది సాయికుమార్‌ట్రెండ్ కన్పించింది. వరుస ఆఫర్లు అందుకుంటూ ప్రేక్షకులను అలరిస్తుననఆనరు. టాలీవుడ్‌లో రాణిస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ప్రస్తుతం తెలుగులో టాప్‌గేర్ చేస్తున్నారాయన.. కె.శశికాంత్ దర్శకత్వంలో కెవి శ్రీధర్‌రెడ్డి నిర్మాణ సారథ్యంలో రూపొందుతున్న ఈసినిమాకు నంబంధించి ఇప్పటి వరకు వదిలిన అన్ని అప్‌డేట్స్ విశేష స్పందన తెచ్చుకోవటంతో సినిమాపై అంచనాలు పెరిగాయి.. డిసెంబర్ 30న ఈసినిమాను గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నారు. తాజాగా ఈసినిమా సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుని యు బైఎ సర్టిఫికెట్ అందుకుంది. గ్లిప్పింగ్ థ్రిల్లర్ మూవీగా ఈ సినిమాను అద్భుతంగా తెరకెక్కించారని సెన్సార్ బోర్డు సభ్యుల అభినందనలు వచ్చాయని మేకర్స్ తెలిపారు. కాగా డిసెంబర్23 ఆది సాయి కుమార్ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు మేకర్స్..




## ఘనంగా సంతోషం ఓటిటి అవార్డులు



ప్రముఖ నిర్మాత, సంతోషం అధినేత సురేష్ కొండేటి.. 21 ఏళ్లుగా సంతోషం సౌత్ ఇండియన్‌ఫిల్మ్‌య అవార్డులను అందిస్తూ వస్తున్నారు. తొలిసారిగా సంతోషం ఓటిటి అవార్డుల ఒకటో ఎడిషన్‌ను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. అలాగే సంతోషం 21వ సౌత్ ఇండియా ఫిల్మ్‌అవార్డుల కర్టెర్ రైజన్‌ను కూడ ఘనంగా నిర్వహించారు. ప్రముఖుల సమక్షంలో సినిమాలు, వెబ్‌సిరీస్‌ల ద్వారా 2021-22 ఏడాదులకు ప్రేక్షకులను అలరించిన నటీనటులు, టెక్నీషియన్లను సంతోషం అవార్డులతో సత్కరించారు.. ఈసందర్భంగా ఈనెల 26న జరగనున్న సంతోషం గ్రాండ్ ఈవెంట్‌కు సంబంధించిన కర్టెన్ రైజర్‌ను ప్రొడ్యూసర్ అల్లు అరవింద్, శ్రీలీల విడుదల చేశారు. ప్రముఖ దర్శకుడు కె.రాఘవేంద్రరావు, ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్, శ్రీలీల, విజయేంద్రప్రసాద్, ప్రముఖ నటుడు సాయికుమార్, అచ్చిరెడ్డి, తుమ్మల రామసత్య నారాయణ, బెక్కెంవేణుగోపాల్, మురళీమోహన్, రాజేంద్రప్రసాద్, ఎస్వీ కృష్ణారెడ్డి తదితరులు మాట్లాడారు.

## 'ఎస్ 5 నో ఎగ్జిట్' ట్రైలర్



తారకరత్న, ప్రిన్స్, సునీల్, ఆలీ, సాయికుమార్ ప్రధానపాత్రల్లో నటిస్తున్న సినిమా ఎస్5 నో ఎగ్జిట్... భరత్ కోమలపాటి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు.. శౌరీ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై అదూరి ప్రతాప్‌రెడ్డి, దేవు శామ్యూల్, షైక్ రెహీమ్, మొల్కిరెడ్డి గాదె, గౌతమ్ కొండెపూడి నిర్మిస్తున్నారు. హారర్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈచిత్రం ఈనెల 30న థియేటర్లలో విడుదల కాబోతోంది ఈచిత్రం ట్రైలర్‌ను విడుదల చేశారు..

## హర్షవర్ధన్‌చే 'కవితా చిత్రమ్' ఆవిష్కరణ



నటుడు, రచయిత బాసంగి సురేష్ రచించిన 'కవితా చిత్రమ్' పుస్తకావిష్కరణ, బాసంగి సురేష్ ప్రధానపాత్రలో నటించిన మట్టి మనిషి చిత్రం ప్రివ్యూను రామానాయుడు స్టూడియోస్‌లో ఘనంగా నిర్వహిం చారు.ముఖ్యఅతిథిగా నటుడు, రచయిత,దర్శకుడు హర్షవర్ధన్, గౌరవ అతిథిగా పద్మశ్రీ పురస్కార గ్రహీత చింతల వెంకటరెడ్డి హాజరయ్యారు.. ఈ కవితా చిత్రమ్ పుస్తకావిష్కరణ , మట్టి మనిషి చిత్రం ప్రివ్యూ లో నటుడు, రచయిత హర్షవర్ధన్ చేతులమీదుగా జరిగింది.. సినీ గీత రచయిత తుంబలి శివాజీ, సినీ దర్శకడు ఎస్ఎస్ పట్నాయక్, కర్రి బాలాజీ, కాళీచరణ్, మధుసూదనరావు, సంగీత దర్శకుడు సాహిణి శ్రీనివాస్, మట్టి మనిషి చిత్రం దర్శకుడు విరాజ్ పద్మ, నటులు నవీన్, హరి నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# నేడే ఐపిఎల్ 2023 మినీ వేలం

## కొచీకి చేరుకున్న ఐపిఎల్ ఫ్రాంచైజీలు

### పార్క్‌హయత్‌లో రెండు ఫ్లోర్లు బుక్‌చేసిన బిసిసిఐ

**కోచి:** ఐపిఎల్ మినీ వేలం కోసం అంతా సిద్ధం అయింది. కేరళలోని కోచి వేదికగా జరిగే ఈ వేలం కోసం బిసిసిఐ భారీ వ్యయంచేస్తోంది. ఇక్కడి బోల్‌గటీ ఐలాండ్‌లోని గ్రాండ్ హయత్ హోటల్‌లో ఐపిఎల్ వేలం జరుగుతుంది. ఇందుకోసం ఈహోటల్‌లోమొత్తం రెండుఫ్లోర్లను పూర్తిగా బిసిసిఐ బుక్‌చేసింది. వేలం ఏడు గంటలపాటు జరుగుతుంది. వేలానికిముందు ఫ్రాంచైజీ యజమానులు అందరూ కూడా ఐపిఎల్‌పాలకమండలిని కలిసి పలు అంశాలపై చర్చించారు. ఎవరెవరు



దూరం అయ్యారు. ఎవరు అందుబాటులోకి వచ్చారన్న అంశంపై ఫ్రాంచైజీలు పూర్తిసమాచారం సేకరించాయి. గురువారంబ్రాడ్‌కాస్ట్ భాగస్వాములు కూడా మాక్ ఆక్షన్ నిర్వహించారు. ఇప్పటికే ఐపిఎల్‌లోని పదిఫ్రాంచైజీలు 163 మంది ఆటగాళ్లను రిటైన్‌చేసుకున్నాయి. మిగిలి ఉన్న 87 స్థానాలకోసం వేలంజరుగుతోంది. వీటిలో 30స్థానాలు విదేశీ ప్లేయర్లకోసం ఉన్నాయి. ప్రస్తుతంఫ్రాంచైజీలవద్ద 206.5 కోట్ల నిధులు ఉండటంతో వేలంలో భారీగానే వ్యయంచేస్తాయని భావిస్తున్నారు. రిటైన్‌చేసుకున్న ఆటగాళ్లకోసం ఫ్రాంచైజీలు ఇప్పటివరకూ రూ.743.5 కోట్లు ఖర్చుచేసాయి. మినీవేలంలో 991 మంది ఆటగాళ్లు రిజిస్ట్రేషన్‌చేసుకోగా వారిలో 405 మందివరకూ క్రోడీకరించినజాబితాలో చేరారు. ఈ సారి ఐపిఎల్ మినీ వేలాన్ని రెండు వేరువేరు సంస్థలు బ్రాడ్ కాస్ట్‌చేస్తున్నాయి. ఐపిఎల్‌వేలం మొత్తం స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్‌లో ప్రసారం జరుగుతుంది. అదేసమయంలో లైవ్‌స్ట్రీమింగ్ హక్కులను జియోసినిమా కొనుగోలుచేసింది. దీనితో వేలం నిర్వహణలో మార్పులు ఉంటాయని అంచనా. ఫ్రాంచైజీ యజమానులు, సిబ్బంది అందరూ ఇప్పటికే కోచి చేరుకున్నారు.



# రెండో టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో బంగ్లా ఆల్‌ఔట్

## ఎనిమిది వికెట్ల నష్టానికి 227 పరుగులు

### జోష్‌మీదున్న భారత్ బౌలర్లు

**ఢాకా:** బంగ్లాజట్టుతో జరుగుతున్న రెండో టెస్టులో తొలిరోజు భారత్ ఆటగాళ్ల చెలరేగిపోయారు. ఉమేష్‌యాదవ్, రవిచంద్రన్ అశ్విన్ తలో నాలుగు వికెట్లు తీసారు. బంగ్లాదేశ్‌ను మొదటి ఇన్నింగ్స్‌లోనే 227 పరుగులకు ఆలౌట్‌చేసారు. తర్వాతబ్యాటింగ్‌ప్రారంభించిన భారత్‌మొదటిరోజు ఆటముగిసేసమయానికి వికెట్‌నష్టం లేకుండా 19 పరుగులుచేసింది. మొదటిరోజు ఆట చివరి ఓవర్‌లో కెఎల్‌రాహుల్ ఎల్బీగా ఔటైనట్లు అంపైర్‌ప్రకటించినప్పటికీ రివ్యూలో నాటౌట్‌గా తేలింది. టీమిండియా ఇప్పటికీ 208 పరుగులు చేయాల్సి ఉంది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న బంగ్లాదేశ్ తొలి గంటపాటు వికెట్ పడకుండా జాగ్రత్తగా ఆడింది. ఓపెనర్లు షంటో 57 బంతుల్లో 24పరుగులుచేసారు. జాకీర్ హసన్ 34 బంతుల్లో 15 తొలివికెట్‌కు 14.5 ఓవర్లలో 39 పరుగులుజోడించారు. ఈ జోడీ సెట్ అవుతున్న దశలో జాకీర్‌ను ఔట్‌చేసిన జయదేవ్ ఉనద్కత్ భారత్‌కు బ్రేక్ ఇచ్చాడు. కాసేపటికే షంటో కూడా అశ్విన్‌బౌలింగ్‌లో ఔట్ కావడంతో బంగ్లాదేశ్ 39 పరుగులకు రెండు వికెట్లు నష్టపోయింది. తర్వాత మోమినుల్ 157 బంతుల్లో 84 పరుగులుచేసాడు. షకీబ్ అల్‌హసన్ 39 బంతుల్లో 16 పరుగులుచేసాడు. భారత బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కొన్నారు. దీనితో లంచ్ విరామసమయానికి బంగ్లాదేశ్ 82/2తో నిలిచింది. లంచ్‌బ్రేక్ తర్వాత ఆటమొదలైన కాసేపటికే షకీబ్‌ను ఉమేష్‌యాదవ్ ఔట్‌చేసాడు. దీనితో 43 పరుగుల మూడో వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. తర్వాత ముష్ఫికర్ రహీమ్26, లిట్టన్‌దాస్ 25తోకలిసిమోమినుల్‌స్కోరును ముందుకు జరిపాడు. ఒక ఎండ్‌లో వికెట్లు పడుతున్నా మోమినుల్ నిలకడగా ఆడటంతో బంగ్లాదేశ్ 200 పరుగులుదాటింది. 84 పరుగులుచేసిన మోమినుల్ సెంచరీచేస్తాడని భావించినా అశ్విన్ క్యారమ్‌బాల్‌తో బోల్తాకొట్టించాడు. అదే ఓవర్‌లో ఖలీద్ అహ్మద్‌కూడా ఔట్‌కావడంతో బంగ్లాదేశ్ 73.5 ఓవర్లలో 227 పరుగులకు ఆలౌట్ అయింది. ఓదశలో ఐదు వికెట్లునష్టానికి 213 పరుగులుచేసిన బంగ్లాదేశ్ ఉమేష్‌యాదవ్, అశ్విన్ దెబ్బకు 14 పరుగులకే చివరి ఐదు వికెట్లు కోల్పోయింది. తొమ్మిది ఓవర్ల వ్యవధిలో ఐదు వికెట్లునష్టపోయి 227 పరుగులకే ఆలౌట్ అయింది. చివరిసెషన్‌లో 8 ఓవర్లు బ్యాటింగ్‌చేసిన భారత్ 19/0తో తొలిరోజు ఆటను ముగించింది. రాహుల్ 30 బంతుల్లో మూడు, గిల్ 20 బంతుల్లో 14 క్రీజ్‌లోనిలిచారు. భారత బౌలర్లలో ఉమేష్‌యాదవ్, చవిచంద్రన్ అశ్విన్ చెరినాలుగు వికెట్లుతీసారు. 12 ఏళ్ల విరామం తర్వాత టెస్ట్‌మ్యాచ్‌లోకి వచ్చి, ఉనద్కత్‌కు రెండు వికెట్లు దక్కాయి. తొలిరోజే బంగ్లాను ఆలౌట్‌చేసిన భారత్ తొలి ఇన్నింగ్స్‌లోభారీ స్కోరుసాధిస్తే ఢాకా టెస్టుపై పట్టుసాధించే అవకాశం ఉంది. తొలిటెస్టులో టీమిండియా 188 పరుగుల తేడాతో గెలిచిన సంగతి తెలిసిందే.

ఆట

# వైట్‌బాల్‌కెప్టెన్సీకి హార్ధిక్ పాండ్యా

## బిసిసిఐ పరిశీలనలో టైటాన్స్ కెప్టెన్

**న్యూఢిల్లీ:** టి20 ప్రపంచకప్‌లో టీమిండియా సెమీస్‌లోనే ఇంటి దారిపట్టడంతో పొట్టిఫార్మాట్‌లో జట్టునుప్రక్షాళన చేయాలని బిసిసిఐ నిర్ణయించింది. యువ ఆటగాళ్లకు అవకాశాలు ఇవ్వడంతోపాటు రోహిత్‌శర్మ స్థానంలో హార్ధిక్ పాండ్యకు టి20 కెప్టెన్సీ పగ్గాలు ఇవ్వాలనే యోచనలో బోర్డు ఉందన్న ప్రచారంజరుగుతోంది. రోహిత్‌శర్మ సైతం ఇందుకు సుముఖంగా ఉన్నాడని వచ్చే ఏడాది ఆరంభంలో శ్రీలంకతో సిరీస్‌కుముందు అధికారికప్రకటన వెలువడుతుందన్న వార్తలొచ్చాయి. రోహిత్‌స్థానంలో వైట్‌బాల్‌కెప్టెన్సీ పగ్గాలను హార్ధిక్‌పాండ్యకే అప్పగించాలని బిసిసిఐభావిస్తోంది. ఇప్పటికే బిసిసిఐ అధికారులు పాండ్యకు ఈసమాచారం కూడా ఇచ్చారట ఆతడు ఓకే అంటే రోహిత్‌స్థానంలో వన్డే, టి20ల్లో టీమిండియా కెప్టెన్‌గా పాండ్య నియామకంజరుగుతుంది. త్వరలోనే కొత్తసెలక్షన్ కమిటీ వస్తుంది. ఆ తర్వాతే బిసిసిఐ ఈ అంశం చర్చిస్తుంది. అయితే హార్ధిక్‌కు కొద్ది రోజులు మాత్రమే గడువు ఇచ్చారు. బిసిసిఐ పెద్దలు మాత్రం వైట్ బాల్‌కెప్టెన్సీ పాండ్యాకే ఇచ్చేందుకు ఆసక్తితో ఉందని కథనం వచ్చింది. రోహిత్‌శర్మకు వయసుమీద పడుతుండటం, భావి కెప్టెన్లుగా రిషబ్ పంత్, జస్‌ప్రీత్‌బుమ్రా, కెఎల్‌రాహుల్‌లను తీర్చిదిద్దాలని బిసిసిఐ గతంలోనే నిర్ణయించింది. 2022 ఐపిఎల్‌సీజన్‌లో కొత్తఫ్రాంచైజీ గుజరాత్ టైటాన్స్‌కు కెప్టెన్‌గా పాండ్య వ్యవహరించి జట్టుకు ట్రోఫీని కూడా తెచ్చాడు. దీనితో టీమిండియా కెప్టెన్సీ రేసులోకి వచ్చాడు.



హార్ధిక్‌కు టి20 పగ్గాలు ఇచ్చి 2023లో జరిగే ప్రపంచకప్‌వరకూ వన్డేల్లో రోహిత్‌కెప్టెన్సీని కొనసాగించాలని, టెస్ట్‌ఛాంపియన్‌షిప్‌ముగిసే వరకూ టెస్టుల్లోనూ ఆతడే జట్టుకు నాయకత్వం వహిస్తాడని ప్రచారంజరిగింది.

కానీ హార్ధిక్‌కు వైట్‌బాల్‌కెప్టెన్సీ ఇస్తే రోహిత్‌ను పొమ్మనలేక పొగబెడుతున్నట్లే భావించాలి. విదేశాల్లోని ఒక్క టెస్టులోనూ రోహిత్ ఆడలేదు. చగాయంతో బంగ్లా టెస్ట్‌సిరీస్‌కు దూరం అయ్యాడు. వీటన్నింటిని చూస్తే 2023లో రోమిత్ అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్‌ప్రకటించినా ఆశ్చర్యపడాల్సిందిలేదు. అదేజరిగితే టెస్టుల్లో రాహుల్, వైట్‌బాల్‌క్రికెట్‌లో పాండ్యాలకు కెప్టెన్సీ లభించవచ్చు.




# అర్జెంటీనా కరెన్సీపై మెస్సీ ఫొటో!

**బ్యూనస్ ఏరీస్:** అర్జెంటీనా సెంట్రల్‌బ్యాంకు చరిత్రలో ఎన్నడూలేని అనూహ్యనిర్ణయం తీసుకుంది. 36 ఏళ్ల తర్వాత తమ దేశానికి ఫుట్‌బాల్‌ప్రపంచకప్ అందించిన స్టార్ ఆటగాడు అర్జెంటీనా కెప్టెన్ లియోనల్‌మెస్సీ ఫోటోను తమ దేశ 1000వ పెసో కరెన్సీ నోట్లపై ముద్రించేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించింది. ఆదేశ ప్రముఖ దినపత్రిక ఎల్‌ఫినాన్సియరో ఒక ప్రత్యేకకథనం వెలువరించింది. ఫిఫా వరల్డ్‌కప్ 2022 విజయానికి గుర్తుగా అర్జెంటీనా సెంట్రల్ బ్యాంకు ఈనిర్ణయం తీసుకుంది. ఫ్రాన్స్‌తో ఫైనల్‌మ్యాచ్‌కు ముందే బ్యాంక్ అధికారులు ఇందుకు సంబంధించిన ప్రక్రియను మొదలుపెట్టినట్లు వివరించింది. అర్జెంటీనా 1978లో తొలిసారి ప్రపంచకప్ గెలిచినపుడు ఆదేశప్రభుత్వం నాటి ఫుట్‌బాల్ ఆటగాళ్లతోకూడిన కొన్ని స్మారక నాణేలను విడుదలచేసింది. తాజాగా సెంట్రల్‌బ్యాంక్ ఆఫ్ అర్జెంటీనా ప్రతిపాదనతో మెస్సీ ఫోటోను కూడా ఆదేశ కరెన్సీపై ముద్రించాలని ప్రపంచవ్యాప్తంగామెస్సీ ఫాన్స్ డిమాండ్‌చేస్తున్నారు. ఒకఅర్జెంటీనా పెసో భారత్ రూపాయి తోపోలిస్తే 47 పైసలతో సమానంగా ఉంటుంది.

# ఉనద్కత్ ఎంపిక వెనుక జైషా హస్తం?

## జట్టు కూర్పుపై ఫైర్ అవుతున్న నెటిజన్లు


**న్యూఢిల్లీ:** టీమిండియా తుదిజట్టు ఎంపికలో బిసిసిఐ కార్యదర్శి జైషా జోక్యం ఎక్కువైందన్న విమర్శలు ఎదురవుతున్నాయి. గుజరాత్ క్రికెటర్లకు ఎక్కువప్రాధాన్యం ఇస్తున్నారని ఆయనపై విమర్శలు గుప్పుమంటున్నాయి. బంగ్లాదేశ్‌తో రెండో టెస్టుకు గత మ్యాచ్ విన్నర్ అయిన కుల్దీప్‌యాదవ్‌ను పక్కనపెట్టడమే ఈ వాదనకు బలంచేకూరుస్తోంది. బంగ్లాతో తొలిటెస్ట్‌లో ఎనిమిది వికెట్లతో భారత విజయంలోకీలకపాత్రగా ఉన్న కుల్దీప్‌యాదవ్‌ను కాదని 12 ఏళ్ల తర్వాత టెస్ట్ టీమ్‌లోకి ఎంపికైన జయదేవ్ ఉనద్కత్‌ను టీమ్‌లోకి తీసుకోవడంతో ఈఅనుమానాలు మరింతపెరిగాయి. ఉనద్కత్‌కోసం కుల్దీప్‌యాదవ్‌తోపాటు పేస్ ఆల్‌రౌండర్ శార్దూల్‌ఠాకూర్‌ను పక్కనపెట్టినట్లు తెలుస్తోంది.



పిచ్ కండిషన్లపరంగానే ఎక్స్‌ట్రా పేసర్‌కోసం కుల్దీప్‌యాదవ్‌పై వేటువేసినట్లు కెప్టెన్ కెఎల్‌రాహుల్ చెప్పాడు. అయినా ఉనద్కత్‌కు ఛాన్స్ ఇవ్వడం వెనుక బిసిసిఐ కార్యదర్శి జైషా హస్తం ఉందన్న గుసగుసలు వచ్చాయి బిసిసిఐలోకి జైషా ఎంట్రీ ఇచ్చినప్పటినుంచి గుజరాతీ ఆటగాళ్లకు అధిక ప్రాధాన్యం లభిస్తోందన్నది కాదనలేని సత్యం. రోహిత్‌శర్మకు బ్యాకప్‌గా అభిమన్యు ఈశ్వరన్ ఎంపికచేయడం, అక్షర్‌పటేల్‌నుప్రతిమ్యాచ్ ఆడించడానికి వారు గుజరాతీలు కావడమే ప్రధానమని చెవులు కొరుక్కుంటున్నారు. ఉనద్కత్‌కోసం మ్యాచ్ విన్నర్ అయిన కుల్దీప్ యాదవ్‌ణు పక్కనపెట్టడంపై మాజీక్రికెటర్లు అభ్యంతరం వ్యక్తంచేస్తున్నారు. ఉనద్కత్‌ను ఆడించాలనిభావిస్తే అక్షర్‌పటేల్‌పై వేటువేయాలని, తొలిటెస్ట్‌లో అక్షర్‌రాణించలేదని కానీ అక్షర్‌పటేల్ గుజరాతీకావడంతో ఆతడిని కొనసాగించారని విమర్శలు వచ్చాయి. కుల్దీప్‌యాదవ్‌ను బెంచ్‌కేపరిమితంచేసిందని నెటిజన్లు ఫైర్ అవుతున్నారు. తెలుగు వ్యాఖ్యాత సి వెంకటేశ్ సైతం తన ట్వీట్‌లో ఇదే సందేహం వ్యక్తంచేసారు.

# రిలయన్స్ చేతికి మెట్రో ఇండియా

**న్యూఢిల్లీ, డిసెంబరు 22:** దేశీయ రిటైల్ రంగ వ్యాపారంలో మరింత బలోపేతం అయ్యే దిశగా ముఖేష్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ ఇండస్ట్రీస్ మరో ముందడుగు వేసింది. జర్మనీ సంస్థ మెట్రో ఏజీ భారత్‌లో మెట్రో క్యాష్ అండ్ క్యారీ ఇండియా నిర్వహిస్తున్నట్లు టోకు వ్యాపారాన్ని ఆర్‌ఐఎల్ చేజిక్కించుకుంది. ఈ కొనుగోలు విలువ రూ.2,850 కోట్లు. పూర్తిగా నగదు రూపంలో చెల్లించాల్సి ఉంటుంది. ఈ మేరకు ఆరు సంస్థల మధ్య నిశ్చయాత్మక ఒప్పందం కుదిరింది. మెట్రో ఇండియా 2003లో భారత మార్కెట్లోకి ప్రవేశించింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 21 నగరాల్లో 31 హోల్‌సేల్ పంపిణీ కేంద్రాలున్నాయి. 3,500 మంది ఉద్యోగులు ఉన్నారు. హోటళ్లు, రెస్టారెంట్లు, చిన్న రిటైలర్లు వంటి బిజినెస్ కస్టమర్లతో ఈ సంస్థ వ్యాపారం నిర్వహిస్తోంది. క్యాష్-అండ్-




క్యారీ వ్యాపార నమూనాతో భారత్‌లో కార్యకలాపాలు ప్రారంభించిన తొలి కంపెనీ ఇదే. దాదాపు 3 మిలియన్ల కస్టమర్లకు సేవలందించింది. దీంట్లో ఒక మిలియన్ కస్టమర్లు తరచూ మెట్రోతో కొనుగోళ్లు చేస్తున్నారు. 2022 సెప్టెంబరుతో ముగిసిన యేడాది వ్యవధిలో ఈ కంపెనీ రూ.7,700 కోట్లు విలువ చేసే విక్రయాలు జరిపింది. భారత్‌లోకి ప్రవేశించిన తర్వాత మెట్రోకు ఇదే మెరుగైన రికార్డు. చిరు వ్యాపారులు, సంస్థల సహకారంతో వినియోగదారులకు చేరువవ్వాలనే తమ వ్యాపార నమూనాలో భాగంగానే మెట్రో ఇండియాను కొనుగోలు చేసినట్లు రిలయన్స్ రిటైల్ వెంచర్స్ డైరెక్టర్ ఇశా అంబానీ తెలిపారు.

# ద్రవ్యోల్బణాన్ని గమనిస్తున్నాం: నిర్మలా సీతారామన్


**న్యూఢిల్లీ, డిసెంబరు 22:** అధిక స్థాయిలో ఉన్న ద్రవ్యోల్బణాన్ని ప్రభుత్వం గమనిస్తూనే ఉందని, ధరల భారత పెరగకుండా చూస్తామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ భరోసా ఇచ్చారు. కరోనా మహమ్మారి రాకతో ఆర్థిక వ్యవస్థ మాంద్యంలోకి జారిపోకుండా, పైకి తీసుకొచ్చేందుకు ప్రభుత్వం అనుసరించిన లక్షిత విధానాలు తోడ్పడినట్లు చెప్పారు. రాజ్యసభలో మధ్యంతర నిధుల బిల్లుపై చర్చ సందర్భంగా మంత్రి



మాట్లాడుతూ, టోకు ద్రవ్యోల్బణం 21 నెలల కనిష్ట స్థాయికి తగ్గినట్లు చెప్పారు. ఈ బిల్లు ఆమోదంతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి ప్రభుత్వం అదనంగా రూ.3.25 లక్షల కోట్లను వ్యయం చేసేందుకు అవకాశం ఉంటుంది. బిల్లును లోక్‌సభ కూడా ఆమోదించడంవిశేషం. పన్నుల వసూళ్లు బలంగా ఉన్నాయని వివరిస్తూ, ప్రభుత్వం ఖర్చు చేసే రూ.3.25 లక్షల కోట్ల అదనపు వ్యయాలకు తగిన వనరులున్నాయని, ద్రవ్యలోటు లక్ష్యాన్ని మించదని ఆర్థిక మంత్రి పేర్కొన్నారు. 2022-23 సంవత్సరానికి జిడిపిలో ద్రవ్యలోటు లక్ష్యాన్ని కేంద్రం 6.4శాతంగా పేర్కొనడం విశేషం. ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహఖ పథకలు, ఇతర అనుకూల విధానాలతో ప్రైవేట్ మూలధన నిధుల వ్యయాలు పుంజుకుంటున్నాయని మంత్రి సీతారామన్ చెప్పారు. బ్యాంకుల స్థూల ఎన్‌పిఎలు 2022 మార్చి నాటికి, ఆరేళ్ల కనిష్టస్థాయి అయిన 5.9శాతానికి తగ్గినట్లు సభకు తెలిపారు. మధ్యంతర నిధుల డిమాండ్లు అన్నవి ఆహార భద్రత, ఎరువుల సబ్సిడీల కోసం, దేశ ఆర్థికవ్యవస్థకు మద్దతు నిచ్చేందుకేనని వివరించారు.

# నష్టాలను వీడని స్టాక్ మార్కెట్లు

**ముంబై, డిసెంబరు 22:** దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడోరోజూ నష్టాల్లోనే ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల సంకేతాల మధ్య గురువారం ఉదయం సానుకూలంగా ట్రేడింగ్ ప్రారంభించిన సూచీలు కాసేపటికే నష్టాల్లోకి జారుకుని ఇంట్రాడే కనిష్టాల్ని నమోదు చేశాయి. దిగువ స్థాయిల్లో కొనుగోళ్ల మద్దతో సూచీలు కొంత పైకి ఎగిసినప్పటికీ, నష్టాల నుంచి మాత్రం కోలుకోలేకపోయాయి. చైనాలో కొవిడ్ భయాలు మార్కెట్లను వెంటాడుతున్నాయి. చివరికి సెన్సెక్స్ 241.02 పాయింట్లు క్షీణించి 60,826.22 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 71.75 పాయింట్లు నష్టపోయి 18,127.35 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.75 వద్ద నిలిచింది. సన్‌ఫార్మా, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఏసియన్ పెయింట్స్, ఇన్ఫోసిస్, కోటక్‌మహీంద్రాబ్యాంకు, భారతీ ఎయిర్‌టెల్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. బజాజ్ ఫిన్ సర్వ్, ఇండస్‌ఇండ్‌బ్యాంకు, టాటా మోటార్స్, టాటా స్టీల్, ఎల్‌అండ్‌టి, యాక్సిస్ బ్యాంకు, ఎన్‌టిపిసి, టెక్ మహీంద్రా, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.



# 5 వారాలు పిచ్చోడిలా పనిచేశా: మస్క్

**శాన్‌ఫ్రాన్సిస్కో, డిసెంబరు 22:** ట్విట్టర్ ఆర్థిక పరిస్థితిని మెరుగుపర్చేందుకు తాను తీసుకుంటున్న చర్యలు ఫలితాలిస్తున్నాయని ఎలాన్ మస్క్ అన్నారు. వచ్చే యేడాది నాటికి కంపెనీ ఆర్థికంగా గాడినపడుతుందని ధీమా వ్యక్తంచేశారు. వ్యయ నియంత్రణ కోసం తాను చేపట్టిన చర్యల వల్లే ఇది సాధ్యమైందన్నారు. బుధవారం ట్విటర్ యూజర్లతో జరిపిన చిట్‌చాట్‌లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఉద్యోగుల తొలగింపు సహా ఇతర కఠిన నిర్ణయాలను మస్క్ ఈ సందర్భంగా సమర్థించుకున్నారు. ఈ చర్యలే తీసుకోక



పోయి ఉంటే యేటా ట్విట్టర్ మూడు బిలియన్ డాలర్ల నష్టాన్ని చవిచూడాల్సి వచ్చేదన్నారు. అందుకే గత ఐదు వారాలుగా ఖర్చులు తగ్గించడంపైనే పిచ్చోడిలా గడిపానని పేర్కొన్నారు. ట్విటర్ పరిస్థితి గత తప్పి నేలకూలుతున్న విమానం వలే ఉండేదని వ్యాఖ్యానించారు. వ్యయాలను నియంత్రించడం, సబ్‌స్క్రైబర్ల ఆదాయాన్ని పెంచుకోవాలనే వ్యూహంతోనే ముందుకెళ్లినట్లు వివరించారు. ప్రకటనదారులు ట్విట్టర్‌పై ఖర్చుచేయడానికి వెనకాడుతున్న విషయం తనకు స్పష్టంగా అర్థమైందని మస్క్ అన్నారు. అయితే వారి ఆందోళనలకు కంటెంట్ పరమైన మార్పులు చేయడం కాదని తెలిపారు. కేవలం కంపెనీ ఆర్థిక పరిస్థితి ఏమైపోతోందననే వారు ఆందోళన చెందినట్లు పేర్కొన్నారు. నెలకు ఎనిమిది డాలర్లతో తీసుకొచ్చిన ట్విట్టర్ బ్లూ సబ్‌స్క్రిప్షన్ కచ్చితంగా ఫలితాన్నిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. లేదంటే బిల్లుల్ని చెల్లించడం కష్టమైపోయేదన్నారు. హార్ట్‌వేర్ కోసమే ట్విటర్ యేటా 1.5 బిలియన్ డాలర్లు ఖర్చు చేస్తోందన్నారు. అక్టోబరులో ట్విట్టర్‌ను తన చేతుల్లోకి తీసుకున్న ఎలాన్ మస్క్, అనేక మార్పులకు శ్రీకారం చుట్టారు. ముందుగా వ్యయ నియంత్రణలో భాగంగా భారీ ఎత్తున ఉద్యోగుల్ని తొలగించారు. ట్విట్టర్ బ్లూ సేవలకు ఛార్జీ వసూలు చేయడం ప్రారంభించారు.

# నెట్‌ఫ్లిక్స్‌పై మైక్రోసాఫ్ట్ నజర్!

**ముంబై, డిసెంబరు 22:** మైక్రోసాఫ్ట్ 2023లో తన దూకుడును కొనసాగించనున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ప్రపంచ టెక్ దిగ్గజం నెట్‌ఫ్లిక్స్‌ను కొనుగోలు చేయవచ్చని తెలిసింది. గతంలోనూ మైక్రోసాఫ్ట్ అనేక కంపెనీలను కొనుగోలు చేసిన విషయం విదితమే. నెట్‌ఫ్లిక్స్ కొనుగోలు చేయడం వ్యూహాత్మకంగా మైక్రోసాఫ్ట్‌కు కలిసి రానుంది. పైగా దీని వల్ల నియంత్రణ అడ్డంకులు రావని తెలుస్తోంది. యాక్టివిజన్ బ్లిజార్డ్‌ను 69 బిలియన్ డాలర్ల విక్రయం విషయంలో మాదిరిగా అడ్డంకులు ఉండవు. దీనికి తోడు మైక్రోసాఫ్ట్ ప్రెసిడెంట్ బ్రాడ్ స్మిత్ నెట్‌ఫ్లిక్స్ బోర్డులో సీటు కలిగి ఉండడంతో రెండు కంపెనీలు ఇప్పటికే సన్నిహితంగా ఉన్నాయి. అడ్వర్టైజింగ్ సపోర్ట్ సబ్‌స్క్రిప్షన్ సర్వీస్ కోసం టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్‌తో నెట్‌ఫ్లిక్స్ ఒక కొత్త ఒప్పందాన్ని కుదుర్చుకుంది. మైక్రోసాఫ్ట్ బహుళ పరికరాల్లో విడియో-గేమ్ స్ట్రీమింగ్ సేవను అందించాలరకుంటోంది. అయితే నెట్‌ఫ్లిక్స్ ఇప్పటికే తన గేమింగ్ సర్వీస్ ద్వారా దీన్ని నిర్వహిస్తోంది. మైక్రోసాఫ్ట్ గేమ్ పాస్ నెట్‌ఫ్లిక్స్ ఆఫ్ గేమింగ్‌ని పోలీ ఉంటుంది. అయితే నెట్‌ఫ్లిక్స్ ఇప్పటికే 20 మొబైల్ గేమ్‌లను విడుదల చేసింది. ఒకవేళ నెట్‌ఫ్లిక్స్ కొనుగోలు డీల్ పూర్తయితే నెట్‌ఫ్లిక్స్ ఎడబ్ల్యూఎస్‌తో క్లౌడ్ అనుబంధాన్ని కలిగి ఉంటుం ది. నెట్‌ఫ్లిక్స్ కంటే 13 రెట్లు మార్కెట్ విలువను కలిగి ఉన్న మైక్రోసాఫ్ట్ దానిని సులువుగా కొనుగోలు చేయగలదు. 2024లో నెట్‌ఫ్లిక్స్ కోసం అంచనా వేసిన 8 బిలియన్‌ల నిర్వహణ లాభంపై పన్ను తర్వాత, పెట్టుబడిపై మైక్రోసాఫ్ట్ 8శాతం రాబడిని పొందనుందని తెలుస్తోంది. ఈ డీల్ కంపెనీకి నిజంగా చాలా కీలకంగా మారనుంది.

# వాణిజ్యం

## ఐపిఒకు బిగ్‌బాస్కెట్!

**ముంబై, డిసెంబరు 22:** కొన్నేళ్ల కిందట స్టార్టప్ కంపెనీలు తమ ప్రస్థానాన్ని ప్రారంభించిన అనేక కంపెనీలు ఇప్పుడు పబ్లిక్ ఇష్యూ ద్వారా ఈక్విటీ మార్కెట్లలోకి వస్తున్నాయి. ఈ క్రమంలోనే టాటా గ్రూప్ ఆధీనంలోని బిగ్ బాస్కెట్ కూడా ఐపిఒ మార్గంలో స్టాక్ మార్కెట్లోకి వస్తునట్లు తెలిసింది. తాజా నివేదికల ప్రకారం టాటా గ్రూప్ ఈ ఐపిఒను 2025లో మార్కెట్లోకి తీసుకొస్తుందని తెలుస్తోంది. టాటా గ్రూప్ ఆన్‌లైన్ కిరాణా వ్యాపారం అయిన బిగ్ బాస్కెట్ స్టార్టప్ రానున్న మూడేళ్లలో దేశీయ మార్కెట్లో లిస్ట్ కానుందని తెలుస్తోంది. దీనికి ముందే కంపెనీ ప్రైవేట్ ఇన్వెస్టర్ల నుంచి ఫండింగ్ పొందుతోంది. ఐపిఒ వచ్చే వరకు ఇదే ప్రక్రియ కొనసాగుతుందని తెలుస్తోంది. ఆన్‌లైన్ రిటైలర్




ఇటీవల ఫండింగ్ రౌండ్లో నిధులను సేకరించింది. దీంతో కంపెనీ మార్కెట్ విలువ 3.2 బిలియన్ డాలర్లకు చేరుకుంది. బెంగళూరు కేంద్రంగా వ్యాపారాన్ని నిర్వహిస్తున్న బిగ్ బాస్కెట్ రానున్న 24-36 నెలల్లో ఐపిఒను తీసుకొచ్చే అవకాశం ఉన్నట్లు చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ విబుల్ పరేఖ్ వెల్లడించారు. అలాగే పబ్లిక్ షేర్ ఇష్యూకు ముందు ప్రత్యేకంగా నిధులు సేకరిస్తామని అన్నారు. దేశవ్యాప్తంగా తన సేవలను విస్తంచాలని ప్లాన్ చేస్తున్న బిగ్ బాస్కెట్ 200 మిలియన్ డాలర్ల విలువైన కంపెనీగా ఉంది. సేకరించిన నిధులను సమానంగా విభజించి పెట్టుబడి పెట్టడం జరుగుతుందని తెలుస్తోంది కంపెనీ బిబి నౌ పేరిట ఫాస్ట్ డెలివరీ సేవను అందించడానికి ప్లాన్ చేస్తోంది. ఇందులో భాగంగా వస్తువులను కేవలం 30 నిమిషాల్లో కస్టమర్లకు డెలివరీ చేయాలని ప్లాన్ చేస్తోంది. దీని కోసం మార్చి 2023 నాటికి 200-300 స్టోర్లలో అవుట్‌లెట్‌లను కలిగి ఉండాలని యోచిస్తోంది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 55 నగరాల్లో ఉన్న సేవలను 75 నగరాలకు విస్తరించాలని కంపెనీ యోచిస్తోంది. కంపెనీ దాదాపు 450 పట్టణాల్లో ఉంది. గతవారం టాటా ప్లే తన ఐపిఒ గురించి సమాచారాన్ని విడుదల చేసింది. త్వరలోనే సెబీకి పత్రాలను సమర్పించే అవకాశం ఉందని తెలుస్తోంది. అయితే టాటా ప్లే ఐపిఒపై కంపెనీ పూర్తి వివరాలు వెల్లడించాల్సి ఉంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14